www.manamnews.com
/manamnews

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
సోమవారం
25-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 236
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

భాద్రపద మాసం, సోమవారం, తిథి : దశమి ఉ.07.56 వరకు, నక్షత్రం: ఉత్తరాషాడ, ఉ:11.55 వరకు, వర్జ్యం: సా.03.32-05.00 వరకు, దుర్ముహూర్తం: మ.12.31-01.19 వరకు, రాహుకాలం: ఉ.07.38-09.08 వరకు


## ప్రపంచ వాణిజ్యానికి అది ఆధారంగా నిలుస్తుంది



ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరప్ కారిడార్ ప్రపంచ వాణిజ్యానికి కీలకం

'వోకల్ ఫర్ లోకల్' స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ భారత్‌లో ఉత్పత్తులనే కొనుగోలు చేయాలి

దేశవ్యాప్తంగా 'శ్రమదాన్'.. స్వచ్ఛత కోసం మోదీ పిలుపు

హైదరాబాద్ బాలికను ప్రశంసించిన ప్రధాని

మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ ప్రసంగం

11

# దేశవ్యాప్తంగా 9 వందే భారత్ రైళ్లు పట్టాలెక్కాయి



పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యంత విశ్వసనీయ నేస్తం భారతీయ రైల్వే

మన రైళ్లలో ఒకరోజులో ప్రయాణించేవారి సంఖ్య ఎన్నో దేశాల జనాభాకంటే ఎక్కువ

ఏ రాష్ట్రాన్నీ విస్మరించకుండా అందరితో కలిసి అందరి అభివృద్ధికి పాటుపడాలనేదే మా విధానం: ప్రధాని




ప్రజల ఆకాంక్షలే ఎజెండా.. ఆ దిశగా మౌలిక సదుపాయాలు అభివృద్ధి పరుస్తున్నాం

వందేభారత్ రైళ్ల ప్రారంభ కార్యక్రమంలో ప్రధాని

ఒకేసారి 9 సెమీ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్‌లకు పచ్చజెండా

మోదీ ప్రధాని అయ్యాకే రైల్వేశాఖ నూతన శకం

ఐటీ ఉద్యోగులకు ఈ రైలు చాలా సౌకర్యవంతం

వచ్చే నెల 1న మహబూబ్ నగర్, 3న నిజామాబాద్ జిల్లాల్లో ప్రధాని పర్యటన

తెలంగాణలో కొత్త రైల్వే ప్రోజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు చేస్తారు: మంత్రి కిషన్‌రెడ్డి

**న్యూఢిల్లీ/అమరావతి/హైదరాబాద్, సెప్టెంబర్ 24(మనం న్యూస్) :** దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను భారీస్థాయిలో అభివృద్ధి చేస్తున్నట్లు ప్రధాని నరేంద్రమోదీ చెప్పారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా 11 రాష్ట్రాల మధ్య వేర్వేరు ఆధ్యాత్మిక, పర్యాటక ప్రదేశాలను కలిపే తొమ్మిది వందేభారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆదివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జెండాఊపి ప్రారంభించి, ప్రసంగించారు. రైల్వేల ఆధునికీకరణపై మునుపటి ప్రభుత్వాలు తగినంత దృష్టి సారించలేదని, తాము చేపట్టిన చర్యల ద్వారా దేశంలో అన్ని ప్రాంతాలనూ వందేభారత్లు అనుసంధానం చేసేరోజు ఎంతో దూరంలో లేదని మోదీ చెప్పారు. ఇవి అమిత ప్రజాదరణ పొందుతున్నాయని, ఇప్పటికే 25 రైళ్లలో 1.11 కోట్ల మంది ప్రయాణించారని తెలిపారు. 'పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యంత విశ్వసనీయ ..మిగతా 11లో

### కొత్త వందేభారత్ రైళ్ల రూట్లు ఇవే:

- ఉదయపూర్ - జైపూర్
- తిరునెల్వేలి-మధురై - చెన్నై
- హైదరాబాద్ - బెంగళూరు
- విజయవాడ - చెన్నై (రేణిగుంట మీదుగా)
- పాట్నా - హౌరా
- కాసరగోడ్ - తిరువనంతపురం
- రూర్కెలా - భువనేశ్వర్ - పూరి
- రాంచీ - హౌరా
- జామ్‌నగర్-అహ్మదాబాద్



## సరిహద్దులో కంచె..

మయన్మార్ సరిహద్దు వెంబడి భద్రతపై దృష్టి

అక్రమ వలసలు అధికంగా ఉన్న చోట్ల మాత్రం కంచె వేసుకునే వెసులుబాటు

భారత్-మయన్మార్ సరిహద్దు రక్షణ కోసం.. కొత్తగా 70కి.మీ మేర కంచె నిర్మాణానికి ప్రణాళిక

మణిపూర్ సీఎం బీరేన్ సింగ్

11



## బీజేపీకి సర్‌ప్రైజ్!

అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌కే మొగ్గు..

తెలంగాణలో విజయావకాశాలు

కర్ణాటక ఎన్నికల్లో ముఖ్యమైన గుణపాఠాన్ని నేర్చుకున్నాం

ఆ రాష్ట్రాల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం: రాహుల్ గాంధీ

2



## గుజరాత్‌లో కూలిన వంతెన

సురేంద్రనగర్ జిల్లాలో ఘోరం

వాహనాలతో పాటు ప్రయాణికులు నదిలో

10 మంది గల్లంతు..

ఇందులో నలుగురిని సురక్షితంగా రక్షించగా.. మిగిలిన ఆరుగురి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి

11

### మంచిమాట

మెదడుకు శిక్షణ ఇస్తే చాలదు, హృదయాన్ని సున్నితం చేయాలి, ఆత్మకు క్రమశిక్షణ ఇవ్వాలి, అప్పుడే అది సమగ్ర విద్య అవుతుంది.

శుభోదయం

## మెడికల్ హబ్‌గా హైదరాబాద్



ఇప్పటికే ఫార్మా హబ్, వ్యాక్సిన్ హబ్, ఐటీ హబ్ మారిన నగరం

పెరుగుతున్న మెడికల్ టూరిజం

అరిట్ దవాఖాన ప్రారంభోత్సవంలో వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు

2



## కడియంతో నేను ఇంకా కలిసిపోలేదు..

రాజయ్య కీలక వ్యాఖ్యలు

కాలం నిర్ణయిస్తే బరిలో ఉంటా

ఎమ్మెల్యే రాజయ్య

**స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 24 (మనం న్యూస్):** కాలం నిర్ణయిస్తే బరిలో ఉంటానని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. మార్పులు చేర్పులు జరుగుతాయని ముఖ్యమంత్రి కేసీఆర్ ..మిగతా 2లో



## కదం తొక్కిన నారీ శక్తి

అమరవీరుల స్థూపం నుంచి బీజేపీ ర్యాలీ

మహిళా బిల్లుకు ఆమోదంపై మోదీకి ధన్యవాదాలు తెలుపుతూ ర్యాలీ

పెద్దసంఖ్యలో పాల్గొన్న మహిళలు

మోడీ పాలనలో దేశంలో అన్ని రంగాల్లో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు: మంత్రి కిషన్‌రెడ్డి

వివరాలు.. 2లో

## నేడు వర్సిటీలతో గవర్నర్ సమావేశం

'చాన్స్‌లర్ కనెక్ట్స్ అల్యూమినీ' కార్యక్రమంలో విద్యార్థుల సమస్యలపై చర్చ



**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (మనం న్యూస్):** 'చాన్స్‌లర్ కనెక్ట్స్ అల్యూమినీ' కార్యక్రమంలో భాగంగా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ నేడు రాష్ట్ర విశ్వవిద్యాలయాల అధికారులు, ప్రముఖ విద్యావేత్తలతో సమావేశమవుతారు. రాజ్‌భవన్ కమ్యూనిటీ హాల్లో ఉదయం 9.30 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమంలో విద్యార్థుల సమస్యలపై గవర్నర్ వర్సిటీ అధికారులతో చర్చించనున్నారు. సుదీర్ఘ కాలంగా పెద్ద సంఖ్యలో బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉండడంతో చాలా వర్సిటీల్లో పలు రకాల కోర్సులు మూతబడడం, ఫీజులను అడ్డగోలుగా పెంచడం, తరగతుల నిర్వహణ జరగకపోవడం, కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమై ..మిగతా 2లో



## ప్రగతికి గొంతు కలుపుతా

మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి మరో ప్రత్యామ్నాయం లేదు

కళాకారులను గుర్తించిన ఏకైక సీఎం కేసీఆరే: ఏపూరి

ఎమ్మెల్సీ మధుసూదనాచారి సమక్షంలో బీఆర్ఎస్‌లోకి

**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (మనం న్యూస్):** తెలంగాణకు సీఎం కేసీఆర్ తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని గాయకుడు ఏపూరి సోమన్న అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడి ..మిగతా 2లో



## ఢిల్లీలోనే తేల్చుకుందాం

టికెట్ల కేటాయింపుపై కాంగ్రెస్ బీసీ నేతల సమావేశం నిర్ణయం

2

## బీజేపీకి సర్‌ప్రైజ్!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 : త్వరలో జరగబోయే పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, రాజస్థాన్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల కోసం ప్రతిపక్షాలు కలిసి కట్టుగా పనిచేస్తున్నాయని, ఈ ఫలితాలు బీజేపీని ఆశ్చర్యానికి గురిచేయనున్నాయని వ్యాఖ్యానించారు. అదేవిధంగా కర్ణాటకలో తాము నేర్చుకున్న పలు ముఖ్య విషయాలు దృష్టిలో ఉంచుకొని రాబోయే ఎన్నికలకు సన్నద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలో కాంగ్రెస్ అధికారాన్ని కైవసం విషయం తెలిసిందే. ఈ మేరకు ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆదివారం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ గెలిచే అవకాశాలున్నట్లు తెలిపారు. మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్‌లో ఖచ్చితంగా విజయం సాధిస్తామని పేర్కొన్నారు. రాజస్థాన్లో విజయానికి దగ్గరల్లో ఉన్నామని.. అక్కడ కూడా గెలుస్తామని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ విషయం బీజేపీకి కూడా తెలుసని.. కానీ బయటకు చెప్పడం లేదని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఏ రాష్ట్రంలోనూ గెలవకపోవడం అనే ప్రశ్నే లేదని తేల్చి చెప్పారు.

కర్ణాటక ఎన్నికల్లో తాము ముఖ్యమైన గుణపాఠాన్ని నేర్చుకున్నామని రాహుల్ గాంధీ తెలిపారు. బీజేపీ.. ఎన్నికల్లో ప్రతిపక్షాల వాదనను ప్రజలకు చేరకుండా దృష్టి మరల్చే కార్యక్రమాలు చేస్తుందని ఆరోపించారు. అందుకే కర్ణాటకలో బీజేపీ అంచనాలను దాటి పోరాడి గెలిచామని పేర్కొన్నారు.

బీజేపీ ఎంపీ రమేష్ బిధూరి ఇటీవల బీఎస్పీ ఎంపీ డానిష్ అలీపై మతపరమైన దూషణలను ప్రస్తావిస్తూ..రమేష్ బిధూరి, నిషికాంత్ దూబే వాంటి నేతలు విద్వేషాలను రెచ్చగొట్టి కుల గణన అంశాన్ని పక్కదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. కులగణన దేశ ప్రజలకు అవసరమైన ప్రాథమిక విషయమని, దీనిని బీజేపీ కోరుకోవడం లేదని విమర్శించారు. కాగా ఈ ఏడాది చివర్లో మధ్యప్రదేశ్, చత్తీస్గఢ్, రాజస్థాన్, తెలంగాణతోపాటు మిజోరం రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్నాయి.

## ఢిల్లీలోనే తేల్చుకుందాం

**34 అసెంబ్లీ స్థానాలు కేటాయించాల్సిందేనని డిమాండ్**

**నేడు లేదా రేపు 'చలో ఢిల్లీ'నిర్వహించే యోచన**

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (మనం న్యూస్): బలహీన వర్గాల నేతలకు తగినన్ని టికెట్లు కేటాయించాల్సిందేనని, ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు 34 స్థానాలు ఇవ్వాలని రాష్ట్ర కాంగ్రెస్ బీసీ నేతల సమావేశం డిమాండ్ చేసింది. ఈ విషయంలో ఎందాకైనా కొట్లాడాలని, ఢిల్లీ వెళ్లి సోనియాగాంఎదీ, రాహుల్, మల్లికార్జున ఖర్గే సమక్షంలోనే తేల్చుకోవాలని నిర్ణయించింది. ఇటీవల జరిగిన మహిళా రిజర్వేషన్ల బిల్లుపై చర్చ సందర్భంగా కూడా రాహుల్ ఓబీసీల పక్షాన మాట్లాడారని, తెలంగాణ కాంగ్రెస్లో మాత్రం సర్వేల పేరుతో బీసీలకు అన్యాయం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఈ సమావేశం అభిప్రాయపడింది. ఏఐసీసీ ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి అధ్యక్షతన ఆదివారం గాంఎదీభవన్లో బీసీ నేతల సమావేశం జరిగింది. ఈ భేటీలో సీనియర్ నాయకులు వి.హనుమంతరావు, పొన్నాల లక్ష్మయ్య, మధుయాష్కీగౌడ్, సురేశ్ షెట్కార్, మహేశ్‌కుమార్‌గౌడ్, పొన్నం ప్రభాకర్, చెరుకు సుధాకర్, గాలి అనిల్కుమార్, సంగిశెట్టి జగదీశ్వర్‌రావు, మెట్టు సాయికుమార్, ముత్తినేని వీరయ్యా వర్మలతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ నేతలకు టికెట్ల కేటాయింపే ఎజెండాగా చర్చించారు.

**సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలివీ..**

పార్టీ అధిష్టానాన్ని కలిసేందుకు సోమ లేదా మంగళవారాల్లో ఢిల్లీ వెళ్లాలి. అక్కడ సోనియా, రాహుల్, ఖర్గేను కలిసి తమ డిమాండ్లను వారి ముందుంచాలి. అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు కచ్చితంగా 34 సీట్లు కేటాయించాలని కోరుతూ అందరి సంతకాలతో అధిష్టానానికి లేఖ రాయాలి. పీసీసీ అధ్యక్షుడు, సీఎల్పీ నేతకు కూడా ఈ లేఖను అందజేయాలి. టికెట్ల కేటాయింపులో అన్ని కులాలకు ప్రాధాన్యమివ్వాలి. అభ్యర్థుల ప్రకటన కోసం విడుదల చేసే తొలిజాబితాలో బీసీ నేతల పేర్లు రాకుండా కుట్ర జరుగుతోంది. తొలి జాబితాలోనే బీసీ నేతల పేర్లను కూడా ప్రకటించాలి. బీసీలకు ఇచ్చే స్థానాలను ముందుగా గుర్తించి అక్కడ బీసీ నేతల పేర్లతోనే సర్వేలు జరపాలి. బీసీ నేతల్లో ఎవరికి టికెట్ వచ్చినా అందరం కలిసి గెలిపించుకోవాలి. పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల్లో బీసీల వాటాను అమలు చేయాలి.

**పెరిక, పద్మశాలీలకు అన్యాయం**

బీసీ కులాల్లో పెద్ద సంఖ్యలో జనాభా ఉండే పద్మశాలీలతో పాటు పెరిక వర్గానికి చెందిన నాయకులకు పార్టీలో అన్యాయం జరుగుతోందని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. పద్మశాలీల పక్షాన మునుగోడు నుంచి పున్నా కైలాశ్ నేత, ముషీరాబాద్ నుంచి సంగిశెట్టి జగదీశ్వర్‌రావు, బాల్కొండ నుంచి ఈరవత్రి అనిల్ లాంటి నాయకులు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో వారికి అవకాశం ఇవ్వాలనే చర్చ జరిగింది.

నల్లగొండ, ఖమ్మం, మహబూబాబాద్, పెద్దపల్లి లాంటి లోక్‌సభ స్థానాల్లో రెండు స్థానాలను బీసీలకిచ్చే పరిస్థితి లేదని అంటున్నారని, సికింద్రాబాద్, భువనగిరి, నిజామాబాద్ లాంటి లోక్సభ స్థానాల పరిధిలో అవసరమైతే మూడు సీట్లు బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నుంచి కామారెడ్డి ఎమ్మెల్యేగా పెరిక కులానికి చెందిన ఎమ్మెల్యే ఉన్నాడని, ఆయన సీటును కూడా కేసీఆర్ గుంజుకున్న నేపథ్యంలో తమ కులానికి కాంగ్రెస్లో అయినా న్యాయం చేయాలని వికలాంగ విభాగం చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ కోరారు.

## మెడికల్ హబ్‌గా హైదరాబాద్

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (మనం న్యూస్): హైదరాబాద్ మెడికల్ హబ్ మారనున్నదని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు చెప్పారు. ఇప్పటికే హైదరాబాద్ ఫార్మా హబ్, వ్యాక్సిన్ హబ్, ఐటీ హబ్ కొనసాగుతున్నదని, అతి త్వరలోనే మెడికల్ హబ్ మారుతుందని తెలిపారు. హైదరాబాద్లోని బయోడైవర్సిటీ సమీపంలో నెలకొల్పిన అరీట్ మల్టీ స్పెషాలిటీ దవాఖానను ఆదివారం చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఇప్పటికే నగరానికి రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి ప్రజలు వైద్య సేవల కోసం వస్తున్నారని చెప్పారు. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ దవాఖానల్లో సేవలందించేలా రాష్ట్ర సర్కారు చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. రాష్ట్రానికి దేశ, విదేశాల నుంచి రోగులు వస్తుండటంతో మెడికల్ టూరిజం పెరుగుతున్నదని వెల్లడించారు. తద్వారా ఎంతో మందికి ఉపాధి లభిస్తున్నదని తెలిపారు. అరీట్ దవాఖాన యాజమాన్యం రోగులకు మెరుగైన వైద్య సేవలందించడంతోపాటు పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో వైద్య సేవలందించేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో దవాఖాన చైర్మన్ డాక్టర్ విజయేంద్రరెడ్డి తీగల, మేనేజింగ్ డైరెక్టర్ గుత్తా, డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ వేముల తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 7న అసెంబ్లీ ఎన్నికలు!



### తాత్కాలిక షెడ్యూల్

నవంబర్ 12న షెడ్యూల్ ప్రకటన, నామినేషన్ల స్వీకరణ షురూ

డిసెంబర్ 11న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి

తాత్కాలిక షెడ్యూల్ రూపొందించిన సీఈఓ కార్యాలయం

దీని ఆధారంగా శాసనసభ ఎన్నికలకు విస్తృత ఏర్పాట్లు.. అటుఇటుగా ఇవే తేదీలతో వాస్తవ షెడ్యూల్ ఉండే అవకాశం

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (మనం న్యూస్): 'అసెంబ్లీ ఎన్నికలు డిసెంబర్ 7న జరుగుతాయి. దీనికి సంబంధించి నవంబర్ 12న ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించి 19వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన తర్వాత నవంబర్ 22న తుది అభ్యర్థుల జాబితా(ఫారం-7ఏ) ప్రకటిస్తారు. డిసెంబర్ 11న ఓట్లు లెక్కించి ఫలితాల ప్రకటిస్తారు'.. రాష్ట్ర శాసనసభ ఎన్నికల కసరత్తులో భాగంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి(సీఈఓ) కార్యాలయం రూపొందించుకున్న ఓ తాత్కాలిక ఎన్నికల షెడ్యూల్ మాత్రమే ఇది. దీనిని అనుసరించే ఎన్నికల నిర్వహణలో భాగంగా వివిధ కార్యక్రమాలకు గడువు కూడా నిర్దేశించారు. దీనికి సంబంధించిన ఫ్లెక్సీని ముద్రించి కార్యాలయ ప్రాంగణంలో ప్రదర్శనకు ఉంచారు. రాష్ట్ర శాసనసభకు 2018లో జరిగిన సాధారణ ఎన్నికల షెడ్యూల్ సైతం ఇదే కావడం గమనార్హం. అయితే కొన్నిరోజులు అటుఇటుగా ఇదే షెడ్యూల్తో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. వాస్తవానికి తెలంగాణతోసహా ఛత్తీస్గఢ్, మధ్యప్రదేశ్, రాజస్తాన్, మిజోరం రాష్ట్రాల శాసనసభ ఎన్నికల నిర్వహణకు అక్టోబర్ తొలివారం లేదా ఆ తర్వాత ఎప్పుడైనా కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశముంది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సంసిద్ధతను పరిశీలించడానికి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) రాజీవ్కుమార్ నేతృత్వంలో ఎలక్షన్ కమిషనర్లు అనూప్చంద్ర పాండే, అరుణ్ గోయల్తో కూడిన కేంద్ర ఎన్నికలసంఘం ఫుల్ బెంచ్ అక్టోబర్ 3 నుంచి 5వ తేదీ వరకు రాష్ట్రంలో పర్యటిస్తుంది. ఆ తర్వాత వాస్తవ ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తారు.

**ఇదీ ఎన్నికల సంఘం వర్క్ కేలండర్**

నిర్దిష్ట తేదీలు/గడువులతో వచ్చే అక్టోబర్ టు డిసెంబర్ వరకు రోజువారీగా చేయాల్సిన కార్యాక్రమాలతో ఎన్నికల సంఘం ఓ కేలండర్ రూపొందించింది.

**అక్టోబబర్‌లోగా ఈ పనులు పూర్తవ్వాలి**

ఇప్పటికే ఈవీఎంలు, వీవీప్యాట్లకు ప్రథమస్థాయి తనిఖీలు పూర్తయ్యాయి. ఎన్నికల సామగ్రి సమీకరణ, బ్యాలెట్ పత్రాల ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్ ఎంపిక, స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ కేంద్రాల పరిశీలన/నిర్ధారణ, దర్యాప్తు సంస్థల నోడల్ అధికారులు/సహాయ వ్యయ పరిశీలకులు/ వ్యయ పర్యవేక్షణ బృందాలు/ రిటర్నింగ్ అధికారులు/సెక్టార్ అధికారులకు వేర్వేరుగా శిక్షణ, జిల్లాలకు నిధుల కేటాయింపు, అభ్యర్థుల ఎన్నికల వ్యయానికి సంబంధించిన ధరల ఖరారు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్/స్టాటిక్ సర్వేలియన్స్ టీమ్స్/వీడియో సర్వేలియన్స్ టీమ్ల ఏర్పాటు తదితర పనులన్నీ వచ్చే అక్టోబర్నెలలోగా పూర్తి చేయాలని సీఈఓ కార్యాలయం నిర్దేశించుకుంది.

**నవంబర్‌లో..**

నవంబర్లో వివిధ స్థాయిల్లోని పోలీసు అధికారులకు శిక్షణ, పోలింగ్ సిబ్బందికి నియామక ఆదేశాల జారీ, సోషల్ మీడియాపై పర్యవేక్షణ, ఈవీఎంల తొలి ర్యాండమైజేషన్, వ్యయ పరిశీలకులకు శిక్షణ, పోలింగ్ కేంద్రాల ప్రకటన, వికలాంగులు/80 ఏళ్లకు పైబడిన వయో వృద్ధులైన ఓటర్లకు ఇంటి నుంచే ఓటు హక్కు కల్పించడానికి ఫారం 12డీ దరఖాస్తుల స్వీకరణ, సీ-విజిల్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఫిర్యాదుల స్వీకరణ, పెయిడ్ వార్తలపై సమీక్ష, ఎన్నికల్లో వినియోగించేందుకు సమీకృత ఓటర్ల జాబితా ప్రకటన, పోలింగ్/కౌంటింగ్ ఏజెంట్ల నియామకం, బ్యాలెట్ పత్రాల ముద్రణ, సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ, ఈవీఎంలకు రెండో ర్యాండమైజేషన్ నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ల పంపిణీ/స్వీకరణ తదితరాలన్నీ పూర్తి చేయాలి.

**డిసెంబర్‌లో..**

డిసెంబర్ నెలలో పోలింగ్ సిబ్బందికి తుదిశిక్షణ, పోలింగ్ కేంద్రాలకు రవాణా సదుపాయ కల్పన, పోలింగ్కు 48 గంటల ముందు మద్యం అమ్మకాలపై నిషేధం, పోలింగ్, కౌంటింగ్కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయాలి.

## కదం తొక్కిన నారీ శక్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (మనం న్యూస్): మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ నారీ శక్తి వందన్ అధినియమ్ బిల్లు ఆమోదానికి కృషి చేసిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్ర బీజేపీ నేతలు ర్యాలీ నిర్వహించారు. బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం గన్‌పార్క్‌లోని అమరవీరుల స్తూపం నుంచి నాంపల్లిలోని రాష్ట్ర పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ జరిపారు. మొదటగా అమరవీరులకు నివాళులర్పించి, పెద్ద సంఖ్యలో మహిళలతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు సందర్భంగా మహిళలు కదం తొక్కారు. ఈ ర్యాలీలో బీజేపీ పార్లమెంటరీబోర్డు సభ్యుడు డా.కె.లక్ష్మణ్, పార్టీ నేతలు దుగ్యాల ప్రదీప్‌కుమార్, చింతల రామచంద్రారెడ్డి, సినీనటి జయసుధ, ఆకుల విజయ, బండా కార్తీకరెడ్డి, రాణీరుద్రమ ఇతర నాయకులు, కార్యకర్తలు వెంట నడిచారు. ఈ సందర్భంగా ఎటు చూసినా కాషాయ జెండా పట్టుకుని జయహో మోదీ అంటూ నినాదాలు చేశారు. 75 యేళ్ళుగా మహిళా రిజర్వేషన్ పై నేతలు ఆలోచించే స్థాయిలోనే ఉండిపోయారని, మోడీ ప్రధాని అయ్యాక మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోధం పొందిందన్నారు బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి. దేశంలో మహిళలకు 75 యేళ్ళుగా మోసపోతూనే ఉన్నారని, కొత్త పార్లమెంట్ భవన్‌లో మహిళా బిల్లు ఆమోదం పొందినందుకు సంతోషంగా ఉందన్నారు కిషన్ రెడ్డి. మోడీ పాలనలో దేశంలో అన్ని రంగాల్లో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని, 60 ఏళ్ల కాంగ్రెస్ పాలన మహిళలను వెనకబాటుకు గురి చేసిందని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశంలో 11 వేల కోట్ల టాయిలెట్లు నిర్మించిన ఘనత మోడీది ఆయన కొనియాడారు.

తెలంగాణ నుంచి గెలిచిన కాంగ్రెస్ ఎంపీలు తెలంగాణ మహిళకు క్షమాపణలు చెప్పాలి మహిళా బిల్లుకు ఓటు వేయకుండా పార్లమెంట్ నుంచి కాంగ్రెస్ ఎంపీలు పారిపోయింద్రు.. తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా నరేంద్ర మోడీ పాలనను మరోసారి భలపర్చండి.. పదేళ్ల పాలనలో ఒక్క అవినీతి కుంభకోణం లేకుండా పాలించిన ఘనత మోడీది.. పేద కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి మోడీ.. నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి చెందుతోంది.. తెలంగాణ మహిళలంతా మోడీకి అండగా నిలవాలి.. 1న ప్రధాని మోడీ రాష్ట్రానికి రాబోతున్నారు.. మహిళలంతా పెద్ద ఎత్తున తరలి రావాలి మోడీకి ధన్యవాదాలు తెలిపేందుకు బేగంపేట్ ఎయిర్ పోర్ట్ కు మహిళలు కదిలి రావాలి' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

**కేసీఆర్ క్షమాపణలు చెప్పాలి**

ఢిల్లీలోని నూతన పార్లమెంట్ భవనంలో మొట్టమొదటి బిల్లు మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించడం చరిత్రాత్మక సందర్భమని కిషన్రెడ్డి అన్నారు. అరవై ఏళ్ల కాంగ్రెస్ పాలనలో పార్లమెంటులో అనేకమార్లు చర్చ జరిగినప్పటికీ మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుకు నోచుకోలేదన్నారు. సుమారు 50శాతం మంది మహిళలున్న తెలంగాణలో.. తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన కేసీఆర్.. తన మంత్రివర్గంలో మహిళలకు స్థానం కల్పించలేదు. పార్లమెంటులో మహిళా బిల్లును వ్యతిరేకించిన ఏకైక పార్టీ మజ్లిస్. కేసీఆర్ గురువు అసదుద్దీన్ ఓవైసీ. పార్లమెంటులో మహిళా బిల్లును వ్యతిరేకించిన ఎంఐఎంతో అంటకాగుతున్న కేసీఆర్.. ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు.



## బిఆర్ఎస్, కాంగ్రెస్‌లే లోపాయుకారి

**కేసీఆర్ కుటుంబపాలనకు స్వస్తి చెప్పేందుకు తెలంగాణ ప్రజలు సిద్దంగా ఉన్నారు**

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 : బీఆర్ఎస్, బీజేపీల మధ్య ఏదో అవగాహన ఉందనే కుట్రపూరిత ప్రచారం కాంగ్రెస్ పార్టీ చేస్తోందన్నారు తెలంగాణ బీజేపీ ఇంచార్జ్ ప్రకాశ్ జావదేకర్. ఆదివారం ఆయన ఢిల్లీలో ఎన్టీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. వాస్తవానికి, బిజేపిపై ప్రజల్లో తప్పుడు అభిప్రాయం కలిగేలా, బిఆర్ఎస్, కాంగ్రెస్‌లే లోపాయుకారిగా కలిసి పనిచేస్తున్నాయన్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిని అరెస్ట్ చేసింది కేసీఆర్ ప్రభుత్వం. అంతకు ముందు బండి సంజయ్‌ను కూడా నిర్బందించింది. కేసులు పెడుతోందన్నారు. ఇది నాటకం ఎలా అవుతుంది. అలా అనడం పూర్తిగా అబద్ధమన్నారు. అంతేకాకుండా.. 'కేసీఆర్ కుటుంబపాలనకు స్వస్తి చెప్పేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారు. రాష్ట్ర ప్రజలు మా వైపే ఉన్నారు. మీరే చూస్తారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు కాంగ్రెస్ వైపుకు వెళ్ళిందనేది నిజం కాదు. క్షేత్రస్థాయిలో బిజేపి బలంగా ఉంది. ఎన్నికలకు బీజేపీ శ్రేణులన్నీ సమాయత్తం అవుతున్నాయు. ఓ వారంలో మొదటి విడత అభ్యర్థుల జాబితాను ప్రకటించబోతున్నాం. అక్టోబర్ 1 నుంచి తెలంగాణలో బిజేపి వరుసగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించబోతోంది. ప్రధాని మోడితో సహా, అమిత్ షా, జేపీ నడ్డా లాంటి సీనియర్ నేతలంతా తెలంగాణలో విస్తృతంగా ప్రచారం చేయబోతున్నారు. పేదరికం నుంచి వచ్చిన ప్రధాని మోడి పేదప్రజల కోసం ఎంతో చేస్తున్నారు. పేద ప్రజలు, వెనుకబడిన వర్గాల ప్రజలు ప్రధాని మోడీని తమ వాడిగా భావిస్తున్నారు. ప్రతి పేద కుటుంబానికి లభించే ఉచిత బియ్యం మోడి ప్రభుత్వం ఇచ్చినవే. రానున్న 60 రోజుల్లో తెలంగాణలో ఏం జరగబోతోందో మీరే చూస్తారు. రాజకీయాలలో 60 రోజులంటే చాలా ఎక్కువ. మాదగ్గర అనేక అస్త్రాలున్నాయు. వ్యూహాలు ఉన్నాయి. మీరే చూస్తారు. వచ్చే రెండునెలలు హైదరాబాద్ లోనే ఉంటాను. 26 వేల పోలింగ్ కేంద్రాల్లో (బూత్‌లు) బీజేపీ కార్యకర్తలు నిరంతరం పనిచేస్తున్నారు. అని ప్రకాశ్ జావదేకర్ అన్నారు.

## ప్రగతికి గొంతు కలుపుతా

(మొదటిపేజీ తరువాయి)

పాలైందని చెప్పారు. ఆదివారం తెలంగాణ భవన్లో ఆయన బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ మధుసూదనాచారి సోమన్నకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం కోసం పాట పాడానని, తెలంగాణ భవన్‌కు రావడం, బీఆర్ఎస్లో చేరడం సొంత ఇంటికి వచ్చినట్టు ఉన్నదని అన్నారు. గత దశాబ్దకాలంలో చూసిన పార్టీలు ఏవీ కేసీఆర్‌కు ప్రత్యామ్నాయం కావని స్పష్టం చేశారు. ప్రజలకు కావాల్సినవన్నీ సీఎం కేసీఆర్ చేస్తున్నప్పుడు ఎక్కడో ఉండుడు ఎందుకని ఇక్కడికి వచ్చానని చెప్పారు. పాలమూరు వలసలకు, నల్లగొండ ఫ్లోరైడ్ సమస్యకు, కాళేశ్వరం ద్వారా సాగునీటికి కేసీఆర్ పరిష్కారం చూపారని తెలిపారు. కళాకారులను ఎవరూ గుర్తించలేదని, కానీ సీఎం కేసీఆర్ వారందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని కొనియాడారు. కళాకారులను చట్టసభల్లో కూర్చోబెట్టిన ఘనత ఆయదేనని అన్నారు. తన పాట తెలంగాణ సమగ్ర ప్రగతికి తోడైతదని, తెలంగాణ నిర్మాణంలో భాగస్వామి అయితదని తేల్చిచెప్పారు. తాను ఈ స్థాయికి రావడానికి 25 ఏండ్లు పట్టిందని, ఎన్నో నిర్బంధాలు, కష్టాలు చూసి ఈ స్థాయికి వచ్చానన్న సంగతి తనను విమర్శించేవాళ్లు గుర్తించుకోవాలని చురక అంటించారు.

బీఆర్ఎస్‌తోనే గౌరవం.. ఎమ్మెల్సీ మధుసూదనాచారి మాట్లాడుతూ రాష్ట్రంలో కళాకారులు, ఉద్యమకారులను గౌరవించుకున్న తీరు ఆదర్శమని తెలిపారు. గతంలో కళాకారులు, కవులు అనేక రకాలుగా అణిచివేతకు గురయ్యారని, మీకు పరిపాలన వచ్చా? పాటలు వచ్చా? అంటూ రకరకాలుగా అవమానించారని గుర్తు చేసుకున్నారు. బీఆర్ఎస్లో చేరడం ద్వారా ఏపూరి సోమన్న గౌరవం పెరుగుతుందని వెల్లడించారు. ఎక్కడ తన అవసరం ఉన్నదని భావిస్తాడో అక్కడ సోమన్న ఉంటారని అన్నారు. సమాజహితాన్ని కాంక్షించి సోమన్న మంచి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ప్రభుత్వ విప్ బాల్క సుమన్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి అందరం ఏకం అవుదామని పిలుపునిచ్చారు. భవిష్యత్తు తరాలకు మంచి తెలంగాణను అందిద్దామని, ప్రగతి ప్రస్థానంలో భాగస్వాములం అవుదామని అన్నారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ చరిత్రలో కళాకారుడికి జాయినింగ్ సభ జరగలేదని, గాయకుడిగా సోమన్న చేరిక నూతన సంప్రదాయానికి నాంది పలికిందని వెల్లడించారు. ఈ అరుదైన ఘనత సోమన్నకు దక్కిందని అన్నారు. 'సోమన్న రామన్నను కలిసిండు.. సంచలనం అయింది. రాజ న్న రాజ్యం కాదు రైతన్న రాజ్యం కావాలని సోమన్న వచ్చాడు. సోమన్నపై కొందరు ఏదో జరిగిపోయినట్టు మాట్లాడుతున్నారు. కళాకారుడు సాయిచంద్ మరణించిన సందర్భంలో బీఆర్ఎస్ స్పందించిన తీరును తనను ఆలోచింపచేసిందని సోమన్న నాతో చెప్పారు' అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, టీబీజీకేఎస్ నేత కెంగర్ల మల్లయ్య, కళాకారుడు మిట్టపల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వర్సిటీలతో గవర్నర్ సమావేశం

(మొదటిపేజీ తరువాయి)

5 నెలలు గడుస్తున్నా ఇంకా కొన్ని వర్సిటీల్లో గత విద్యా సంవత్సరం చివరి సెమిస్టర్ పరీక్షలు జరగకపోవడం, రాజకీయాలతో వర్సిటీల పాలన వ్యవహారాలు పూర్తిగా గాడి తప్పడం వంటి అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది.

## ఉపాధికి బాట.. శిక్షణతో బాసట!

**ఎన్ఐఆర్డీ గ్రామీణ సాంకేతిక పార్కు**

**ఏటా 10 వేల మందికి ఊతం**

హైదరాబాద్: దేశంలోని అత్యుత్తమ ఉపాధి శిక్షణ సంస్థ ఇది.. గ్రామీణులకు వరం.. హైదరాబాద్ రాజేంద్రనగర్లో జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ (ఎన్ఐఆర్డీ) పరిధిలోని గ్రామీణ సాంకేతిక పార్కు (ఆర్టీపీ)ని ఇటీవల సందర్శించిన గవర్నర్ తమిళిసై చేసిన వ్యాఖ్యలివి. 3 దశాబ్దాల క్రితం ఏర్పాటైన ఆర్టీపీ 65 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇక్కడ ఏటా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 10 వేల మంది పలు అంశాలపై శిక్షణ పొందుతున్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన ఉపాధిని పొందేందుకు వీలుగా 3 నుంచి 15 రోజుల స్వల్ప కాలవ్యవధిలో ఇక్కడ ఉచిత శిక్షణ ఇస్తారు. వసతి, భోజన సౌకర్యాలు కూడా కల్పిస్తారు. ఇక్కడ వివిధ స్టాళ్లను కూడా నిర్వహిస్తున్నారు. ఆసక్తి ఉన్న ఎవరైనా శిక్షణ పొందవచ్చు. ఇక్కడ శిక్షణ పొందిన ఎంతోమంది గ్రామీణ ప్రజలు పారిశ్రామికవేత్తలుగా కూడా మారారు.

## కడియంతో నేను ఇంకా కలిసిపోలేదు..

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. మనిషి ఆశాజీవి కదా! మార్పులు చేర్పులు జరిగితే బీఫామ్ తనకే వస్తుందని అన్నారు. ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మరోసారి ఎమ్మెల్యే టికెట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఆయన జనగామ జిల్లాలో మీడియాతో మాట్లాడుతూ.. కడియంతో నేను ఇంకా కలిసిపోలేదని, కార్యకర్తలు అపోహ పడవద్దన్నారు. కేటీఆర్‌నీ కలిశాను కేటీఆర్‌తో మాట్లాడానని, కేటీఆర్ దగ్గర కొందరు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఉంటే అందరం కలిసి ఫోటో మాత్రమే దిగారన్నారు. కడియంకి నాకు మధ్య ఎలాంటి చర్చలు జరగలేదని, కార్యకర్తలు ఎలాంటి అపోహ పడొద్దన్నారు తాటికొండ రాజయ్య. అధిష్టానం నిర్ణయాన్ని అందరం శిరసా వహించాల్సి ఉంటుందని, 2018లో ఎలా అయితే స్టేషన్ఘన్పూర్ కార్యకర్తలను కలిపే కార్యక్రమం జరిగిందో అలాంటి కార్యక్రమం ఉంటుందన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంలో కార్యకర్తలు ఆదోళనలు చెందొద్దని సీఎం కేసీఆర్ 115 టికెట్లు కేటాయించడం జరిగిందని, నివేదికలు, సర్వే రిపోర్టులు తెచ్చుకొని చేర్పులు మార్పులు ఉంటాయని చెప్పడం జరిగిందన్నారు. అంతేకాకుండా.. 'కేటాయించిన స్థాలలో ఎక్కడ కూడా బి ఫామ్‌లు ఇవ్వలేదు కొన్ని నియోజకవర్గాలలో డిస్టబెన్స్ జరుగున్నాయి చాలాబాగా పనిచేస్తున్నవ్, టికెట్ నీకే అని హామీ కేటీఆర్ ఇవ్వడం జరిగింది టికెట్లు ప్రకటించే సమయంలో కేటిఆర్ లేకపోవడంతో రెండు రోజుల క్రితం వెళ్లి కలిశాను.. ఎమ్మెల్సీగాని, ఎంపి గానీ అవకాశం ఉంది, అప్పటివరకు స్టేట్ కార్పోరేషన్ నామినేషన్ పదవి తీసుకొని అని చెప్పడం జరిగింది.. అదే సమయంలో అక్కడ ఉన్న ఎమ్మెల్సీలు కలిసి ఫోటోలు దిగడం జరిగింది.. ఆ ఫోటోకు ఊహా గానాలు చేయడంతో,మీడియాలో వచ్చిన కథనాలకు రకారకాలుగా కార్యకర్తల్లో ఆందోళన నెలకొంది గత పదిహేను రోజుల క్రితం వరంగల్ ల్లో మాదిగల ఇంటలెక్చర్స్ ఫోరంలో వరంగల్ లో మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి పాల్గొన్నప్పుడు రాజయ్య కాంగ్రెస్ పార్టీలోకి వెల్తున్నారని కథనాలు రాయడం జరిగింది.. గత 2014 లో ఎంపి అభ్యర్థిగా కడియం,ఎమ్మెల్యేగా నేను అధిస్టానం నిర్ణయం ప్రకారం కలిసి పని చేయటం జరిగింది.. అధిస్టానానికి నిర్ణయానికి కట్టుబడి ఉందాం జనవరి 17 వరకు ఎమ్మెల్యే గా ఉంటా,ప్రోటోకాల్ ప్రకారం ప్రభుత్వ కార్యక్రమాలల్లో పాల్గొనాలి కార్యకర్తలు నిలకడగా ఉండండి. కేటీఆర్ తో నాకు సంభాషన జరిగింది,దాన్ని వక్రీకరించడాన్ని ప్రెస్ ముఖంగా ఖండిస్తున్న బిఫాం తప్పకుండా నాకే వస్తది ఒక వేల టికెట్ రాకపోతే బరిలో నిలిచేది కాలమే నిర్ణయిస్తుంది..' అని తాటికొండ రాజయ్య వ్యాఖ్యానించారు.

## అవార్డులు బాధ్యతను మరింత పెంచుతాయి

- ఉత్తమ సర్జన్ అవార్డు గ్రహీత డా. ఎ. భాస్కర్



సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 24, మనం న్యూస్: తమ విధి నిర్వహణలో బాధితులకు సరైన సేవలందిస్తున్న వారికి అందించే బహుమానాలు, అవార్డులు వారిపై విధిపరంగా బాధ్యతలను మరింతగా పెంచుతాయని సిద్దిపేట వైద్యులు డా. ఎ. భాస్కర్ పేర్కొన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హైదరాబాద్ జూబ్లిహిల్స్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ వైద్యుల అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం శనివారం రాత్రి నిర్వహించారు. సిద్దిపేట పట్టణానికి చెందిన లోహిత్ సాయి ఆసుపత్రి వైద్యులు డా. ఎ. భాస్కర్ ఉత్తమ సర్జన్ అవార్డును ప్రముఖ సినీ నటుడు సుమన్, ఐఎంఏ అధ్యక్షులు వేణుగోపాల చారి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన వైద్యులు డా. ఎ. భాస్కర్ మాట్లాడుతూ అవార్డులు తమపై మరింత బాధ్యతను పెంచుతాయన్నారు. సిద్దిపేట జిల్లా ప్రజలకు అతి తక్కువ ఖర్చులో మెరుగైన వైద్య సేవలను తమ ఆసుపత్రిలో అందిస్తున్నామన్నారు. అత్యంత అధునాతన పద్ధతిలో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదు, శేఖర్, ఎంఎస్ సీనియర్‌జనరల్ సర్జన్ డా. జయంతి, డా. మంజుల అనగాని, సీనియర్ గైనకాలజిస్ట్ నాగేందర్, ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెంట్, డా. వెంకటి, డింహెచ్ఓ సికింంద్రాబాద్, ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం

- బీజేవైయం జిల్లా కార్యదర్శి పగడాల నరేందర్



దుబ్బాక, సెప్టెంబర్ 24, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడుతుందని బీజేవైయం జిల్లా కార్యదర్శి పగడాల నరేందర్ అన్నారు. గ్రూప్ – 1 పరీక్షను హై కోర్టు రద్దు చేయడం ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే అంటూ ఆయన విమర్శించారు. ఆదివారం రోజున ఆయన విలేకరతో మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే గ్రూప్ – 1 పరీక్ష రద్దు చేయడం జరిగిందన్నారు. పరీక్ష సమయంలో బయోమెట్రిక్ విధానం పాటించకపోవడం, ఓఎంఆర్ షీట్‌లో అనేక తప్పిదాలు జరిగాయని, గతంలో ఇలా జరిగిన సమయంలో బీజేవైయం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేసి అక్కడున్న టిఎస్‌పిఎస్‌సి కమ4ఇటీని ప్రక్షాళన చేసి ఛైర్మన్ జనార్ధన్‌రెడ్డిని తొలగించాలని సభ్యులను మార్చాలని విన్నవించినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఒక్క గ్రూప్ – 1 నోటిఫికేషన్ కూడా సమర్ధవంతంగా నిర్వహించకపోవడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమన్నారు. ఎన్నో ఆశలతో పరీక్షలు రాసిన అభ్యర్థుల జీవితాలు నేడు నీరుగారుతున్నాయన్నారు. టిఎస్‌పిఎస్‌సి చేసిన నిర్వాకం వల్ల అగమ్యగోచరంగా అభ్యర్థుల భవితవ్యం తయారైందన్నారు. ఇప్పటికైనా టిఎస్‌పిఎస్‌సి బోర్డును ప్రక్షాళన చేసి పరీక్షలు సమర్ధవంతంగా నిర్వహించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైయం జిల్లా కార్యదర్శి పగడాల నరేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సేవాభావంతో మెలగాలి

- సింహగర్జన యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



మిరుదొడ్డి, సెప్టెంబర్ 24, మనం న్యూస్: ప్రతి ఒక్కరు సేవాభావంతో మెలగాలని సింహగర్జన యూత్ అధ్యక్షులు లింగాల సదానందరెడ్డి అన్నారు. ఆదివారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని సింహగర్జన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు గత 17 సంవత్సరాలుగా సింహగర్జన యూత్ ఆధ్వర్యంలో వినాయకున్ని నెలకొల్పి సేవా కార్యక్రమాలతోపాటు భజన కార్యక్రమాలు, పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్నదానానికి సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదేస్ఫూర్తితో యువత ముందుకు సాగి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు.

## మజీద్ కమిటీ అధ్యక్షుల సమక్షంలో ముస్లిం సోదరుల ప్రత్యేక సమావేశం



దుబ్బాక, సెప్టెంబర్ 24, మనం న్యూస్: జామా మజీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ఖలీల్ అధ్యక్షతన దుబ్బాక గ్రామ ముస్లిం సోదరుల సమావేశం జామా మజీద్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో జామా మజీద్ కమిటీ నూతన పాలకవర్గాన్ని నియమించారు. జామా మజీద్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా మహమ్మద్ రంజాన్ మియా, మహ్మద్ జాకీర్ హుస్సేన్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ షాదుల్, మొహమ్మద్ అహ్మద్ ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ మునీర్, సహాయ కార్యదర్శిగా మహమ్మద్ హాజీబాబా, కోశాదికారిగా మహమ్మద్ హుస్సేన్ (బాబు), సలహాదారులుగా మహమ్మద్ మైనుద్దీన్, మహమ్మద్ హామీద్, సభ్యులుగా హమమ్మద్ హకీమ్ బాబా, మహమ్మద్ షారూఖ్, హమమ్మద్ బాబా, మహమ్మద్ రజాక్, మహమ్మద్ అమీనుద్దీన్, మహమ్మద్ షబ్బీర్, మహమ్మద్ షాదుల్, మహమ్మద్ సజీల్‌లను మసీద్ కమిటీ అధ్యక్షులు ఖలీల్ నియమించినట్లు తెలిపారు.

# గీతా కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత

- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి





మెదక్/పాపన్నపేట, సెప్టెంబర్ 24, మనం న్యూస్: గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని రాజిపేట శివారులో హరితహారంలో భాగంగా ప్రొబేషనరీ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ముందుగా గ్రామంలోని రేణుకా మాత ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఈతవనం పెంచేందుకు కేటాయించిన స్థలంలో ఈత మొక్కలు నాటారు. ఈస ందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులవృతుత్లపై ఆధారపడి జీవించే వారిని గత పాలకులు విస్మరించారని ఆరోపించారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ కులవృత్తులపై ఆ. దారపడి జీవించే వారి ఆర్ధిక పరిస్థితులు మెరుగుపరచాలనే ఉద్దేశంతో వివిధ పథకాలు ప్రవేశపెట్టినట్లు వివరించారు. హరితహారంలో భాగంగా భావితరాలను దృష్టిలో ఉంచుకొని వివిధ రకాల ఫలాలను అందించే మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. రాజపేట గ్రామ శివారులో సుమారు మూడు ఎకరాల్లో రెండు వేల మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 800 మొక్కలు నాటుతున్నామని, మరో 1200 మొక్కలు త్వరలో నాటనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ ఛైర్మన్ లావణ్యారెడ్డి, రాజుపేట సర్పంచ్ సరిత సాయి గౌడ్, ఎంపిటిసిలు స్వప్నన దుర్గారావు, జ్యోతి సిద్దారెడ్డి, సర్పంచ్ యామిరెడ్డి, నాయకులు బిక్షపతిరెడ్డి, పాండురంగారావు, బాబా గౌడ్, నారా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధించేవరకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ మద్ధతు

- ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఉడుముల భాస్కర్‌రెడ్డి





చేర్యాల, సెప్టెంబర్ 24, మనం న్యూస్: చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన ఉద్యమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ముందుంటుందని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఉడుముల భాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం 14వ రోజుకు చేరుకున్న దీక్షలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు పాల్గొన్నారు. జేఏసి నిర్వహిస్తున్న ఈ పోరాటానికి ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరుపున రూ. 10 వేలు అందించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ కీలక పాత్ర పోషించిందన్నారు. నేడు చేర్యాల ప్రాంత ప్రజల ఆకాంక్ష చిరకాల కోరిక అయిన చేర్యాలను రెవెన్యూ డివిజన్ సాధించేంతవరకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి బద్దిపడగ నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు అయిత కృష్ణమూర్తి, పెద్ది రాజయ్య, బుక్క రాజు, లింగ నర్సింలు, పాల లక్ష్మీనారాయణ, సముద్రాల లింగం, ఆకుల లక్ష్మణ్, కలకుంట్ల శ్రీధర్, పర్వాటకం చంద్రారెడ్డి, చంద్రపవన్ మున్నా, భాస్కర్, సైకం రవిందర్‌రెడ్డి, మంచాల అంజయ్య, పొన్నం నాగరాజు, జైన ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసి ఛైర్మన్ రామల్ల పరమేశ్వర్, జేఏస నియోజకవర్గ నాయకులు అందె అశోక్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు భూమిగారి మనోహర్, కొమురవెల్లి దేవస్థాన డైరెక్టర్ కందుకూరి సిద్ధిలింగంతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్



తొగుట, సెప్టెంబర్, 24, మనం న్యూస్: అంగన్‌వాడి ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా వ ర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ డిమాండ్ చేశారు. తొగుట మండలంలో అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న సమ్మె 14వ రోజుకు చేరుకోగా సమ్మెకు యుఈఈయు సభ్యులు మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు రూ. 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. చట్టం ప్రకారం 15 రోజులు ముందు సమ్మె నోటీసు ఇచ్చి సమ్మెకు వెళ్తున్న అంగన్‌వాడి ఉద్యోలను వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధులు నిరంకుశంగా అంగన్‌వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టి అంగన్‌వాడిల సమ్మెను నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధమైన సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మెకు వెళ్తున్న ఉద్యోగులపై ప్రభుత్వం కక్షసా. దింపు చర్యలు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ గజ్వేల్ డివిజన్ ఉపాధ్యక్షుల ఉభూపతి రాజు, తొగుట సెక్షన్ నాయకులు ఎణివాస్, సాదయ్య, రాజు, బాబు, పాషా, శ్రీకాంత్, సాగర్, మహేష్, మల్లేష్, అంగన్‌వాడి ఉద్యోగులు అనిత, మాధవి, వసంత, వీణ, .జ్యోతి, శ్యామల, స్వప్న, కనకలక్ష్మి, కవిత, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# కంపు కొడుతున్న దౌల్తాబాద్

- గజ్వేల్ రహదారంతా మాంసం వ్యర్థాలతో మురికి కంపు
- విన్నవించినా పట్టించుకోని అధికారులు
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ప్రజాప్రతినిధులు
- చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు





దౌల్తాబాద్, సెప్టెంబర్ 24, మనం న్యూస్: దౌల్తాబాద్ మండల కేంద్రంలోని రోడ్డుపై మాంసం వ్యర్థాలను ఇష్టం వచ్చినట్లుగా పడవేయడంతో అటుగా వెళ్లే ప్రయాణికులు వాటి ద్వారా వెలువడే దుర్గంధంతో తీవ్ర అవస్థలకు గువుతున్నారు. రోడ్డుపై వేసిన మాంసాన్ని తినడానికి వచ్చే కుక్కలు అటుగా వెళ్లే ప్రయాణీకులకు అడ్డు రావడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అయినప్పటికీ అధికారులు మాత్రం సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోడంలో పూర్తిగా విఫమలమయ్యారనే చెప్పుకోవచ్చు. అయితే దౌల్తాబాద్ మండల కేంద్రంలోని వివిధ మాంసం దుకాణాల ద్వారా వెలువడు చికెన్, మటన్ షాపుల వ్యర్థాలను వ్యాపారస్తులు తమ ఇష్టానుసారంగా దౌల్తాబాద్ – గజ్వేల్, దౌల్తాబాద్–రామాయంపేట రహదారిపై ఇష్టానుసారంగా రోడ్డు పక్కనే పడవేయడంతో అటు వైపుగా వెళ్తున్న ప్రయాణీకులు ప్రయాణం సాగించాలంటే ముక్కు మూసుకొని ముందుకు సాగాల్సి వస్తుందని ప్రజలు, ప్రయాణికులు వాపోతున్నారు. ఈ విషయమై దుకాణ యజమానులను ప్రజలు ఎన్నిసార్లు హెచ్చరించినా వారి తీరులో ఎలాంటి మార్పు రావడం లేదు. పైపెచ్చు అదే రీతిలో మాంసం వ్యర్థాలను అదే ప్రదేశంలో మరింతగా వేయడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మాంసం వ్యర్థాలను రోడ్డుకు ఇరు వైపులా రోడ్డుకు ఆనుకొని వేయడంతో గ్రామస్తులు, అటుగా వెళ్లే ప్రయాణీకుల వాహనాలకు కుక్కలతోపాటు ఇతరజంతువులు అడ్డుగా రావడంతో పలుమార్లు పలువురు వాహనదారులు వాహనంపై నుండి కింద పడి తీవ్రగాయాలైన సంఘటనలూ ఎన్నో ఉన్నాయి. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన దీనిపై సంబంధిత అధికారులు స్పందించి ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈ సమస్యను తీవ్రంగా పరిగణించి వెంటనే శేరిపల్లి బందారం రోడ్డు మార్గంలో మాంసం వ్యర్థాలు వేయకుండా దుర్గంధం వెదజల్లకుండా తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. వివిధ రకాల వ్యాపారం చేసే యజమానులు ప్లాస్టిక్ కవర్లు, సంచులు, వివిధ రకాల చెత్తాచెదారాన్ని రోడ్డు పక్కనే పారేయడంతో అక్కడే ఉన్న పందులు వాటిని చించుకుంటూ దుర్వాసన వెదజల్లుతున్నాయి. దీంతో రోడ్డుగుండా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుంది. మండల కేంద్రంలో ఎక్కడ చూసినా వందల సంఖ్యలో కుక్కలు రోడ్లపై తిరుగుతుంటే ప్రజలు వాటిని చూసి బెంబేలెత్తి భయపడుతూ చిన్న పలలు, విద్యార్థులు రోడ్లపై నడపవడానికి చాలా ఇబ్బందికరంగా మారిందని వారు వాపోతున్నారు. అయితే ఈ విషయమై అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.





## చందాపూర్ వినాయక మండపంలో అన్నదానం



తొగుట, సెప్టెంబర్, 24, మనం న్యూస్: తొగుట మండలం చందాపూర్ గ్రామ వినాయక మండపంలో ఆదివారం అన్నదానం నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చందాపూర్‌లోని త్రిశూల్ యూత్ యువకులు గ్రామ సర్పంచ్ బొడ్డు పద్మ నర్సింలు యాదవ్ విగ్రహదాతతోపాటు ఆదివారం చందాపూర్ సర్పంచ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. గ్రామంలోని ప్రలజందరూ ఆరోగ్యంగా ఉండాలని, సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ వినాయకున్ని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు శ్రీకాంత్, బొడ్డు నరేందర్, నారిశెట్టి మహేందర్, ఏనుముల శ్రీనివాస్, డీలర్ బొడ్డు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో అమృతవాటికకు మట్టి సేకరణ



కొండపాక, సెప్టెంబర్ 24, మనం న్యూస్: దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన వారిని గౌరవించుకునేందుకు భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఢిల్లీలో నిర్మిస్తున్న అమృతవాటిక కోసం వారి పిలుపు మేరకు మేరీ మట్టీ మేరా దేశ్ కార్యక్రమం చేపట్టినట్లు ఉమ్మడి కొండపాక మండల అధ్యక్షులు మన్నె శశిధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కుకునూరుపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి కలశంలో పవిత్ర మట్టిని, బియ్యాన్ని సేకరించి ఆ కలశానికి కుకునూరుపల్లి మండల కేంద్రంలోని రామాయలయం దేవాలయంలో దుద్దెడ గ్రామంలో శంభుదేవుని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేకరించిన పవిత్ర మట్టిని, బియ్యాన్ని ఢిల్లీకి పంపిస్తామన్నారు. ఈ మట్టితో ఢిల్లీలోని జాతీయ యుద్ధస్మారక స్థూపం పక్కనే అమృత వాటిక పేరుతో ప్రత్యేక స్థూపాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ ప్రతీకగా ఈ అమృత వాటిక నిలుస్తుందన్నారు. అమర వీరులకు గౌరవ సూచికంగా దేశంలోనివివిధ గ్రామాల్లో ప్రత్యేక శాసనాలు కేంద్రం రాబోయే రోజుల్లో ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భజరంగ్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



కొండపాక, సెప్టెంబర్, 24, మనం న్యూస్: బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని గణేష్ మండపం వద్ద ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ విగ్రహ మంటపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిష్టించిన గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమేష్ పంతులు, గోనె శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడికి కుంకుమార్చన



పాపన్నపేట, సెప్టెంబర్, 24, మనం న్యూస్: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోరి కుర్తివాడ గ్రామంలోని ఫ్రెండ్స్ గణేష్ మండపంలో కుంకుమార్చన పూజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సార గోపాల్ మమత దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వినాయకుడి సన్నిధిలో మహిళలు కుంకుమార్చనపూజతోపాటు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి మంగళహారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు బసవలింగప్ప స్వామి, హరీష్ స్వామి వేదమంత్రాలతో మండప పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని తలపించాయి. మహిళలంతా స్వామి వారి సన్నిధిలోకి ఒకరికొకరు పసుపు కుంకుమలు వాయినంగా ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతా గౌడ్, ఫ్రెండ్స్ గణేష్ మండలి సభ్యులు దినేష్ గౌడ్, పుట్టి రాజు, వేణు, సతీష్, ఆంజనేయులు, శ్రీధర్, ప్రశాంత్, చాకలి సంతోష్, మహేష్ గౌడ్, మన్నె సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే పేదల అభివృద్ధి

- గడప గడపకు ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నేత డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ



ధర్మసాగర్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజల అభివద్ధి జరుగుతుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి( వైద్య విభాగం) డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ అన్నారు. ఆదివారం ధర్మసాగర్ మండలంలోని పలు గ్రామాల్లో గడప గడపకు ప్రచారంలో భాగంగా రైతు, చిరు వ్యాపార, పేద ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలయ్యే సోనియాగాంధీ ప్రకటించిన సంక్షేమ 6 గ్యారెంటీలను పథకాలైన 1. మహాలక్ష్మి మహిళలకు ప్రతి నెల రూ.2,500, రూ.500 కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. 2. రైతు భరోసా ... ప్రతి ఏటా రైతులు, కౌలు రైతులకు రూ.15,000, వ్యవసాయ కూలీలకు రూ.12,000, వరి పంటకు రూ.500 బోనస్. 3 గహ జ్యోతి .... ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్. 4. ఇందిరమ్మ ఇండ్లు .... ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, రూ.5 లక్షలు, ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం. 5. యువ వికాసం ........ విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్. 6. చేయూత ....... రూ.4,000 నెలవారీ పింఛను, రూ. 10 లక్షల రాజీవ్ ఆరోగ్య భీమా లాంటి పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఆయన విమర్శించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని పసిగట్టిన, బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్యకు ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి రాజీ కుదిరిచ్చిందని ఆయన ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భేతి జయపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేత అమరేందర్ రెడ్డి, ధర్మసాగర్ మండల మాజీ అధ్యక్షులు తూటి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన సర్పంచ్

- సర్పంచ్ కమలాకర్ రెడ్డి



నర్మెట్ట, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : మండల కేంద్రానికి చెందిన మూడుకే కొమురయ్య 75 సంవత్సరాలు గుండెపోటుతో మరణించారు, కాగా గ్రామానికి చెందిన రజియా బేగం 42 సంవత్సరాలు అనారోగ్యంతో మతి చెందారు, ఇదే గ్రామానికి చెందిన గోపగోని అనసూర్య అనారోగ్యంతో బాధపడుతూ మతి చెందిన విషయం తెలుసుకున్న సర్పంచ్ ఏ కమలాకర్ రెడ్డి మతుల కుటుంబాలను పరామర్శించి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ కొమురయ్య కుటుంబానికి 5000 రూపాయలు రజియా బేగం కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ నా యొక్క సహకారాలు అందజేస్తూ పేద కుటుంబంలో ఎవరు మరణించినా కూడా నా వంతుగా ఆర్థిక సాయం అందజేయడంతో పాటు ఉచితంగా వైకుంఠ రథం ను పంపించడం జరుగుతుంది అన్నారు. ఆయన వెంట ఎంపీటీసీ కళ్యాణం మురళి, వార్డు సభ్యులు కుమార్, అంజయ్య, మహేందర్, బాలకష్ణ, గ్రామస్తులు నక్కల తిరుపతి, సత్తయ్య, రామకష్ణ, పులి ఉపేందర్, అంజయ్య, అలీముద్దీన్, ఎండి రజాక్, గోపగోని శ్రీధర్, గోపగోని యాదగిరి, ఉపసర్పంచ్ గోపగోని శ్రీనివాస్, గోపగోని రవి తదితరులు ఉన్నారు

## పరిశుభ్రతే ప్రధాన లక్ష్యం

- అడిషనల్ డిఆర్‌డిఓ నూరుద్దీన్



నర్మెట, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : స్వచ్ఛతాహి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం మహిళా సంఘాల ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం మట్టి సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ డిఆర్‌డిఓ నూరుద్దీన్ మాట్లాడుతూ పచ్చదనం, పరిశుభ్రతే ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మాదాటి రవి, ఎంపీఓ అరవింద చౌదరి, సీసీలు కవిత యాదగిరి, కుమార్, కనకరాజు, వార్డు సభ్యులు బాలకష్ణ, మహేందర్ కుమార్, ధనలక్ష్మి, విఓఅధ్యక్షురాలు ఏ గీతారెడ్డి కార్యదర్శి నర్మెట పంచాయతీ కార్యదర్శి ఆగ పేట కార్యదర్శి గిరి విఓఏలు రజిత కల్పన మహిళలు పాల్గొన్నారు.

## వెల్దండలో బేజాడి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



నర్మెట్ట, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : మండలంలోని వెల్దండ గ్రామంలో ఆధ్వర్యంలో ప్రతిష్టించిన మట్టి గణపతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనగామ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించడంలో భాగంగా మట్టి గణపతిని ప్రతిష్టించడం అభినందనీయమని ఆయన తెలిపారు అదే విధంగా ప్రజలందరికీ ఆ విగ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని అన్నారు. యూత్ సభ్యులు మాట్లాడుతూ ఈ మెన్నతమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బీరప్పకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి విగ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ధారావత్ రాజు నాయక్, జిల్లా కార్యదర్శి అనిల్, అఫ్జల్, యూత్ అధ్యక్షుడు అవినాష్, ఉపాధ్యక్షుడు ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి నవీన్, కార్యదర్శి రాజు, కోశాధికారి గణేష్, సలహాదారులు గణేష్, మోహన్, బాషా, చిరంజీవి, కిరణ్, ముకేష్, శ్రీకాంత్, వినయ్, స్వామి, రాకేష్, రాజు, పవన్, గోపాల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆదివాసీల స్వయంపాలన కోసం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచాలి

- ఆదివాసి సీనియర్ రాష్ట్ర నాయకులు పూనెం సాయి దొర



వెంకటాపురం నుగూరు, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : శ్రీకాకుళం నుండి ఆదిలాబాద్ వరకు విస్తరించి ఉన్న ఆదివాసుల భూభాగమంతా కలిపి ఆదివాసులకు ప్రత్యేక స్వయం పాలన ఏర్పాటు చేయాలని ఆదివాసి సీనియర్ రాష్ట్ర నాయకులు పూనెం సాయి దొర డిమాండ్ చేశారు. ఆదివారం నాడు వెంకటాపురం విశ్రాంతి భవనం ఆవరణంలో ఆదివాసి నాయకులు కనితి వెంకటకష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాయి దొర పాల్గొని మాట్లాడుతూ శ్రీకాకుళం నుండి అదిలాబాదు వరకు విస్తరించి ఉన్న ఆదివాసి గుడేలను అంతా కలిపి ఆదివాసులకు భారత రాజ్యాంగంలో ఐదో షెడ్యూల్ ప్రకారంగా ఆదివాసులకు ప్రత్యేకంగా స్వయం పరిపాలన ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలో ఆదివాసీలకు స్వయం పాలన ఏర్పాటు చేస్తామని రాజకీయ పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచాలని రాజకీయ పార్టీలను ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అవుతే వెంటనే ఆదివాసులకు ప్రత్యేకంగా స్వయం పరిపాలన ఏర్పాటు చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివాసులకు గతంలో హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఆదివాసుల పై ఈ తెలంగాణ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతోందని ఆయన ఆరోపించారు. ఆదివాసీలను ముక్కలు చెక్కలుగా విభజించి పాలిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరా తీసుకొని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నారని, ఏజెన్సీ ప్రాంతాల నుండి రాజకీయ పార్టీలను బహిష్కరించాలని ఆదివాసులకు పిలుపునిచ్చారు. ఆదివాసులకు ప్రత్యేక స్వయం పరిపాలన ఏర్పాటుకు ఆదివాసులు అంతా ఐక్యంగా ఉద్యమించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రవి, సూర్యం, పార్ధు, మోహన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథున్ని దర్శించుకుని పూజలు నిర్వహించిన నాయిని





హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 54 వ డివిజన్‌లో శ్రీ గణేష్ యువమిత్ర మండలి, హనుమాన్ నగర్-2 వారు ఏర్పాటు చేసిన గణపతి మండపమును హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మీరు ఏ పని మొదలు పెట్టిన ఎలాంటి విఘతాలు కలగకుండా చూడాలని, మీరు ప్రతి కార్యం ఈ వినాయకుడి ఆశిస్సులతో విజయం చేకూరాలని, మీరు కోరుకున్న కోరికలన్నీ నెరవేర్చాలని, అందరు సుఖశాంతులతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కే. ప్రదీప్, జిల్లా ఏఐయుఈడబ్ల్యూసి అధ్యక్షురాలు గుంటి స్వప్న, ఒబిసి డిపార్టుమెంటు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ వైస్ చైర్మన్ నల్ల సత్యనారాయణ, శ్రీ గణేష్ యువమిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు 1 క్వింటాల్ బియ్యం పంపిణీ





చెన్నారావుపేట, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన రామోజు సక్కుబాయి, పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన ఎండి ఆమోద ఇటీవలే మతి చెందారు. మతుల కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకుడు, గ్రామ క్లస్టర్ ఇంచార్జి కంది కష్ణ చైతన్య రెడ్డి ఆదివారం మతుల కుటుంబాలను పరామర్శించి తన వంతుగా చెరో కుటుంబానికి 50 కేజీల బియ్యం చొప్పున 1 క్వింటాలు బియ్యం అందజేశారు. ఈ పరమార్శలో జెడ్పి కో-ఆప్షన్ సభ్యులు ఎండి రఫీ, ఖాదర్‌పేట ఎంపీటీసీ దారావతు శ్రీను, కుసుమ, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యకుడు కందగట్ల సాంబయ్య, నాయకులు నరేందర్, ఎండి భాష, ఎండి అంకుస్, వల్ల భరత్ పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో కుటుంబ సభ్యులకు అస్వస్థత





వాజేడు, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : ములుగు జిల్లా వాజేడు మండలంలో మొరుమూరు గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షంలో పలుచోట్ల పిడుగులు పడ్డాయి. కాగా మురుమూరు కాలనీ గ్రామ పరిధిలో చాటి మంగమ్మ 60 సంవత్సరాలు, తాటి రవీందర్ 35సం, తాటి స్వరూప 25, తాటి ఝూన్సీ 3 సంవత్సరాలు, అను కుటుంబ సభ్యులు పొలంలో పనిచేయు చుండగా సమీపంలో పిడుగు పడటంతో ఆ విద్యుత్ ఘాతానికి నలుగురు కుటుంబ సభ్యులు అస్వస్థతకు గురై పొలంలోనే పడిపోయారు. గ్రామస్తులు గమనించి వారిని ఆటోలో ఇంటికి చేర్చి వైద్యం కొరకు ఏటూరునాగారం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శిగా రాజు



రేగొండ, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శిగా నారాయణపురం గ్రామానికి చెందిన బోల్లారపు రాజును ఏకగ్రీవంగా నియమించినట్లు మండల అధ్యక్షులు వారణాసి అజయ్ తెలిపారు. ఆదివారం రేగొండ మండల కేంద్రంలో ఎస్సీ సెల్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించినట్లు అజయ్ తెలిపారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన ఆర్డిఓ



వాజేడు, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : భద్రాచలం నియోజకవర్గం పరిధిలోగల వాజేడు మండలంలో ఎన్నికల పోలింగ్ బూతులను భద్రాచలం ఆర్డీఓ మంగీలాల్ ఆదివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్వో శ్రీనివాసరావుకు ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్ పరిధిలో తీసుకోవలసిన జాగ్రత్తలను చేకూర్చవలసిన పరిసరాల గురించి వివరించారు. మండల కేంద్రంలో రెవెన్యూ కార్యాలయం నందు బూత్ లెవల్ ఆఫీసర్స్‌తో రివ్యూ నిర్వహించి కొత్త ఓటర్ల నమోదు, తొలగించవలసిన అభ్యర్థుల ప్రక్రియ వేగంగా జరగాలన్నారు. అనంతరం మండల పరిధిలో చీకుపల్లి గ్రామంలో గల భొగత జలపాతాన్ని సందర్శించి బొగత అందాలను చూసి ముగ్దులైనారు. ఈయన వెంట తహసిల్దార్ శ్రీనివాసరావు, డిప్యూటీ తహసిల్దార్ బిఆర్ చంద్ర వర్మ, ఆర్ఐ రాజు తదితరులు వెంబడించారు

## టిఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి



నర్మెట్ట, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : టిఆర్ఎస్ తోనే గ్రామాలు అభివద్ధి చెందాయని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోని ఆదర్శంగా నిలిచారని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పిటిసి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బొమ్మకూర్ గ్రామంలో ఆదివారం నియోజకవర్గ అభివద్ధి నిధులు 10 లక్షలతో సీసీ రోడ్డును సర్పంచ్ శంకర్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంకెన ఆగి రెడ్డి సీనియర్ నాయకులు రాహుల్, నరేందర్, మోతిలాల్, సుధాకర్, సురేష్, మధు, వెంకట్, వెంకటేశం, రాజారాం, పెంటయ్య, సందీప్, సచిన్, మల్లేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ సేవలో యువత ముందుండాలి

- సర్పంచ్ తప్పేట రమేష్



చెన్నారావుపేట, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : దేశ సేవలో యువత ముందుండాలనీ లింగాపురం సర్పంచ్ తప్పేట రమేష్ అన్నారు లింగాపురం గ్రామానికి చెందిన యువకుడు కడిదెల రాజు ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ ఉద్యోగానికి ఎంపిక కాగా గ్రామ సర్పంచ్ తప్పేట రమేష్ ఆధ్వర్యంలో కడిదెల రాజును ఘణంగా సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచ్ తప్పేట రమేష్ మాట్లాడుతూ యువకులు దేశ సేవలో ముందు వరుసలో ఉండి సేవలు అందించాలని దేశ రక్షణలో యువకులే కీలకమని గ్రామంలోనీ యువకులు మరిన్ని ఉద్యోగాలు సాధించి ఆదర్శంగా నిలవాలని అన్నారు ఈ కార్యక్రమంలో యువకుని తల్లితండ్రులు కడిదెల పద్మ, కట్టయ్య, శ్రీను, గొట్టే ఐలయ్య, పల్లాటి రమేష్, రాజబోయిన కుమార్, నిమ్మనబోయిన రాజు, మూగల రాజుకుమార్, ముదిగొండ బాబు, చేలగోల రాజు, మచ్చిక శ్రీను, ఒరంగంటి రత్నాకర్, రెడ్డబోయిన ప్రమోద్, నమ్మనబోయిన యాకయ్య, రవి, సందీప్, కడిదెల కుమార్, రేణు కుంట్ల వెంకటేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఐ చర్చిలో వృద్ధులకు సన్మానం



చెన్నారావుపేట, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : మండల కేంద్రంలో గల సిఎస్ఐ చర్చిలో ఆదివారం వద్ధులను పాస్టర్ ఫాస్ట్రేట్ సెక్రటరీ గోపు శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ బండారి బిక్షపతి వద్ధులను సన్మానించారు. అనంతరం సెదరు పాస్టర్ మాట్లాడుతూ మన ఇంట్లో ఉంటున్న వద్ధులను గౌరవించాలన్నారు. యోగక్షేమాలు చూడాలన్నారు. వద్ధుల పట్ల మనం ఏ విధంగా అయితే నడుచుకుంటామో అది చూసి మన పిల్లలు నేర్చుకునే అవకాశం ఉందన్నారు. ఉంటున్న వద్ధులు భారమని అనుకోకూడదని అన్నారు. మనం కూడా ఒక రోజున వద్ధులుగా ఉండవలసిన వారమని భక్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వప్న కన్నం భాస్కర్, రమేష్, హనూక్, రంజిత్,రవి, శోభన్, అనిల్, మర్రి నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

# వందే భారత్ రైలుకు స్వాగతం పలికిన ఎంపి

కర్నూలు, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ దేశంలో ఈరోజు 9 వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు ప్రారంభించగా అందులో ఒకటి కర్నూలుకు చేరుకున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు (కాచిగూడ- యశ్వంత్ పూర్)కు కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ ఘన స్వాగతం పలికారు.ఆదివారం కర్నూలు సిటీకి చేరుకున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు (కాచిగూడ- యశ్వంత్ పూర్) కు ఘన స్వాగతం పలికిన కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ కర్నూలు శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నగర మేయర్ బివై. రామయ్య, బిజెపి పార్టీ నాయకులు తదితరులు.పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ మన భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు ఈరోజు భారతదేశంలో ఢిల్లీ నుండి వర్చువల్ విధానం ద్వారా 9 రైళ్ళను ప్రారంభించడం జరిగిందని అందులో రెండు రైళ్ల మన ఆంధ్రప్రదేశ్ కు ఇవ్వడం చాలా సంతోషం అన్నారు వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు (కాచిగూడ- యశ్వంత్ పూర్) కర్నూలు మీదుగా వెళ్లడం వల్ల చాలా సంతోషమని వ్యక్తము చేశారు, గత 75 సంవత్సరాలుగా భారతదేశంలో జరిగిన తప్పులను సవరిస్తున్నందుకు భారత ప్రధానికి ధన్యవాదాలు అన్నారు, వందే భారత్ రైలు కర్నూలు మీద నడిచేలా అవకాశం కల్పించిన భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారికి, ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి కర్నూల్ నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ మన కర్నూలు సిటీ రైల్వే స్టేషన్ అభివద్ధి చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. మన గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి వల్ల ఈరోజు మన రాష్ట్రం గుండా రెండు వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు ప్రారంభమైనయని, అదేవిధంగా సికింద్రాబాద్ నుండి కర్నూలు మీదుగా వైజాగ్ వెళ్లేలా ఒక వందే భారత్ ఎక్స్ ప్రెస్ నడిచేలా ఎంపీ కృషి చేయాలన్నారు. కర్నూలు నుండి నంద్యా లకు ఒక రైల్వే ట్రాక్ ఏర్పాటు చేస్తే చాలా బాగుంటుందన్నారు. కావున ఈ సౌకర్యాన్ని కలిగించేలా మన ఎంపీ కృషి చేయాలని సభా ముఖంగా కోరారు. కర్నూలు శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ మన గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కషి వల్ల ఈరోజు మన కర్నూల్ సిటీ నుండి వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు నడవడం చాలా సంతోషమని ఈ సౌకర్యం కల్పించిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి మన గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కర్నూల్ ప్రజల తరపున కతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు, కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బి. వై. రామయ్య మాట్లాడుతూ కర్నూలుకు ఈ రైలు రావడం చాలా మంచి కార్యక్రమం అన్నారు. ఈ రైలు ఉద్యోగస్తులకు చాలా అనుకూలంగా ఉంటుంది అని అన్నారు. ప్రధానమంత్రి మరియు రాష్ట్రముఖ్యమంత్రి కృషి వలన కర్నూలు రైల్వే స్టేషన్ ను విమానాశ్రయం లాగా ఏర్పాటు చేశారని, డబల్ లైను ఎలక్ట్రిఫికేషన్ జరుగుతున్నదని, దూపాడు- నంద్యాల మరియు మంత్రాలయం- శ్రీశైలం లకు కూడా కొత్తగా రైలు వచ్చే విధంగా కృషి చేయాలని ఆ విధంగా రైల్వే అధికారులు రిపోర్టులు పంపాలని కోరారు.భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి (స్పోక్స్ పర్సన్) డాక్టర్ వినూషా రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ కృషి వల్ల ఈరోజు మన కర్నూల్ సిటీ రైల్వే స్టేషన్ ఎంతో ఆధునికరించబడిందని వారి కృషి వల్లనే మన రాష్ట్రం గుండా రెండు వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు ప్రారంభమైనందుకు నరేంద్ర మోడీకి కర్నూల్ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.సీనియర్ డి ఈ ఈ తేజ మాట్లాడుతూ ఈ రైలులో స్లైడింగ్ డోర్లు, ఎమర్జెన్సీ లైట్లు, జి.పి.ఎస్ సిస్టం, మొబైల్ ఛార్జింగ్, ప్యాంట్రీ కారు, ఎమర్జెన్సీ ద్వారాలు, ఫైర్ డిటెక్షన్ ఎక్విప్మెంట్, ఎమర్జెన్సీ అలారం, డ్రైవరు - గార్డు సంభాషించుకోవడానికి సదుపాయము మరియు సంబంధిత రికార్డింగ్ , సుఖంగా కూర్చోవడానికి సీట్లు, సీట్లు పూర్తిగా తిరుగు సదుపాయం కలిగినవి మొదలగు ఏర్పాట్లతో సుఖవంతమైన ప్రయాణానికి కావలసిన అన్ని సదుపాయాలు పొందుపరిచి ఉన్న రైలు పూర్తి ఎయిర్ కండిషన్ సదుపాయము పొందుపరిచి ఉన్నది తెలిపారు.అనంతరం కర్నూలు చేరుకున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలుకు నగర ప్రముఖులు ప్రజా ప్రతినిధులు ప్రజలు పచ్చ జెండా ఊపి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో కర్నూల్ నగరపాలక కార్పొరేటర్లు, రైల్వే స్టేషన్ మేనేజర్, రైల్వే శాఖ సిబ్బంది, ఎన్సిసి విద్యార్థులు, వివిధ పాఠశాల విద్యార్థులు , ప్రజాసంఘాలు తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మహానంది, సెప్టెంబర్ 24, మనంన్యూస్ : ప్రమాద వశాత్తు రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మతి చెందిన సంఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. ఎస్సై నాగేంద్ర ప్రసాద్ తెలిపిన వివరాల మేరకు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారి ఆర్య భవన్ హెటల్ సమీపంలో ఆంజనేయ పురం గ్రామానికి చెందిన యాలగాని వెంకటరమణ (47) అనే వ్యక్తి మతి చెందినట్లు తెలిపారు. సొంతపనుల నిమిత్తం వచ్చి తిరిగి వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొని నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో మతుడు అక్కడికక్కడే మతి చెందినట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి విచారణ చేపట్టామన్నారు.

## ప్రాథమిక విద్య నిర్వీర్యం



ఆదోని, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఎస్టీయూ జిల్లా కార్యదర్శి నాగేంద్ర విమర్శించారు. ఆదివారం ఎస్టియు డివిజన్ స్థాయి సమావేశం స్థానిక ఎస్టియు భవన్లో ఎస్టియు సీనియర్ నాయకులు కాశీ విశ్వనాథ్ శాస్త్రి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాగేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో సబ్జెక్టు టీచర్స్ విధానంతో ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేస్తున్నారని ఆగ్రహించారు. ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్లు సంఖ్యను తగ్గించే దురుద్దేశంతో ప్రభుత్వం విధానానికి ఒడిగట్టడం దారుణం అన్నారు. మూడు, నాలుగు,ఐదు తరగతులను ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలలకు తరలించడంతో భవిష్యత్తులో ప్రాథమిక స్థాయి బడులు ఉండే పరిస్థితి కనిపించడం లేదని ఆరోపించారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కౌన్సిలర్లు శ్రీనివాసులు, నాగప్రసాద్, బసవరాజు, హనుమన్న, శ్రీనివాసులు, జ్యోతి మూర్తి, తిమ్మప్ప, నారాయణ పాల్గొన్నారు.

## ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి: బీఎస్పీ



జూపాడు బంగ్లా, సెప్టెంబర్ 24, (మనం న్యూస్) : నోట్ల రాజ్యాన్ని కూలుద్దాం ఓట్ల రాజ్యాన్ని సాధిద్దామని బీఎస్పీపార్టీ నంద్యాల అధ్యక్షుడు మహేంద్ర జిల్లా ఇన్చార్జి లాజరు నియోజకవర్గ ఇన్చార్జీలు ఎల్ స్వాములు నాగన్నలు పిలుపునిచ్చారు.మండలాల్లో ప్రతి ఆదివారం బైకు ర్యాలీలు నిర్వహించాలని బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని జూపాడుబంగ్లా మండలంలోని తాటిపాడు జూపాడు బంగ్లా తంగడంచ మండ్లెం తర్తూరు గ్రామాలలో మండల అధ్యక్షుడు రాజు అధ్యక్షతన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా జరగాల్సిన ఎన్నికలు అందుకు విరుద్ధంగా అగ్రకుల మనువాద పార్టీల నాయకులు అక్రమంగా సంపాదించిన నోట్లతో పేద ప్రజల ఓట్లను కొనుగోలు చేసి అధికారుల్లోనికి వచ్చి అదే రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందపరచిన ఆదేశిక సూత్రాలకు వ్యతిరేకంగా పరిపాలిస్తూ సామాజికంగా ఆర్థికంగా బహుజనులను మరింత వెనుకబాటుకు గురిచేస్తున్నారు ఈ అగ్రకుల నాయకులు. బాబాసాహెబ్ పేర్కొన్న దేవాలయం లాంటి చట్టసభల్లో వీళ్ల దయాళ్లాగా తిష్ట వేసి తమ తమ కులాలకు మాత్రమే లబ్ధి పొందే విధంగా పాలన కొనసాగిస్తున్నారు.బహుజన సమాజాన్ని అణిచివేస్తూ అభివద్ధికి ఆమడ దూరంలో ఉండేటట్లు చేస్తున్నారు .ఇలాంటి అగ్రకుల మనువాద పార్టీలకు బుద్ధి చెప్పాలంటే నోట్ల రాజ్యాన్ని కూల్చి ఓట్ల రాజ్యాన్ని సాధించాలంటే ఏనుగు గుర్తుకు ఓటు వేసి బీఎస్పీ పార్టీనీ గెలిపించాలని పిలుపునిచ్చారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామిని (చిన్న తిరుపతి) దర్శించుకున్న ఎమ్మెల్యే



పత్తికొండ, సెప్టెంబర్ 24, మనం న్యూస్: ఏ లూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ద్వారక తిరుమల మండలంలోని ద్వారక తిరుమల వెంకటేశ్వర స్వామి (చిన్న తిరుపతి)లో ఆదివారం పత్తికొండ శాసన సభ్యురాలు కంగాటి శ్రీదేవమ్మ స్వామివారిని దర్శించు కున్నారు దర్శనం అనంతరం ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు ఆలయ వేద పండితులు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించి ఆశీర్వచనం అందజేశారు.



## చక్కగా చదువులు రావాలంటే వినాయకుడిని భక్తి ప్రపత్తులతో పూజించాలి

- మాతశక్తి నగర కన్వీనర్ శ్రీమతి భార్గవి



కర్నూలు, సెప్టెంబర్ 24, (మనం న్యూస్) : ఎప్పుడూ ఆదిపూజలందుకునే గణేషుడు వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు చేయడం శాస్త్రవిధి ఐతే చదువుకునే పిల్లలు మరీ ముఖ్యంగా ఆ గణేషుని పూజించడం అత్యావశ్యకం ఎందుకంటే వినాయకుని రూపంలో అత్యంత దైవిక, ఆధ్యాత్మిక, సామాజిక అంశాలు మిళితమై ఉన్నాయి...చిన్న కళ్ళు స్పూర్తి దృష్టికి, పెద్ద చెవులు సూక్ష్మ గ్రాహ్యానికి, బానపొట్ట అన్ని విషయాలను సంగ్రహించి డానికి, తొండం విశేష కార్యాలు చేయడానికి ఇలా ఎన్నో రకాల విశేషాలతో కూడిన గణేశ విగ్రహాన్ని పూజించడంతో విశేషంగా ఆ శ్రీ గణేశుడి కపవల్ల విద్యాబుద్ధులు వస్తాయని విశ్వ హిందూ పరిషత్ కర్నూలు నగరంలో మాతశక్తి విభాగం ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామి ప్రఖండలోని శ్రీ సద్గురు త్యాగరాజ సీతారామాలయం,శరీన్ నగర్లో విజ్ఞాన వికాస్ బాలసంస్కార కేంద్రం బాలబాలికలతో '' గరిక '' పూజ(దూర్వాయుగ్మ పూజ) అనంతరంమాతశక్తి నగర కన్వీనర్ శ్రీ మతి భార్గవి తెలియజేశారు. తరువాత నైవేద్యం చేసిన కుడుములు ప్రసాదంగా విద్యార్థులకు పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో 60 మంది బాలసంస్కార కేంద్రం పిల్లలు,భక్తులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయండి

- 30 గృహాలకు ఒక తెదేపా గృహ సారథి నియామకం



హోళగుంద, సెప్టెంబర్ 24,మనం న్యూస్ : రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపునకు కషి చేయాలని ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు హోళగుంద మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నాయకులు మరియు కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఇన్చార్జి కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి 30 గహాలకు ఒక గహ సారధిని నియమిస్తున్నామని అన్నారు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను గహసారథులు ప్రజలకు తెలపాలని గత తెలుగుదేశం ప్రభుత్వం చేసినా అభివద్ధిని మరియు ఇటీవల అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేని ఫెస్టోని ప్రజలకు వివరించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు రఘు ప్రసాద్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్ ఐ టీడీపీ మండల అధ్యక్షుడు నాగేంద్ర కార్యదర్శి హనుమంతు సి.బి.ఎన్ ఆర్మీ మోహన్ మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనిషి సంపూర్ణ ఆరోగ్యానికి సరైన సాధనం కరాటే సాధన

- దేశానికి ఉపయోగపడే క్రమశిక్షణ గల పౌరులుగా ఎదగాలంటే క్రీడల్లో సాధన అవసరం
- ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ.



కర్నూలు, సెప్టెంబర్ 24, (మనం న్యూస్) : మనిషి సంపూర్ణ ఆరోగ్యానికి కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ ని మించిన సాధనం మరొకటి లేదని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూలు నగరంలో కరాటే శిక్షకుడు రాఘవేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కరాటే బెల్టు గ్రేడింగ్ మరియు ప్రశంసా పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరాటే బెల్టు గ్రేడింగ్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బెల్టుల ప్రధాన ప్రధానోత్సవంతోపాటు ప్రశంసా పత్రాలను డాక్టర్ శంకర శర్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్లో సాధన చేయడం వల్ల క్రమశిక్షణ, ఏకాగ్రత, అంకితభావం పెరిగి దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదుగుతారని చెప్పారు. కరాటే సాధన వల్ల మనిషికి ఆత్మస్థైర్యంతో పాటు ఏకాగ్రత అంకితభావం అలవాటు పడతాయని చెప్పారు. కరాటే సాధన చేయడం వల్ల సుదీర్ఘంగా శ్వాస తీసుకోవడంతో పాటు యోగ, ప్రాణాయామం, శారీరక శ్రమ, మెడిటేషన్ లాంటి పలు రకాల ఆరోగ్యానికి ఉపయోగపడే అలవాట్లు అలబడతాయని చెప్పారు. ప్రస్తుతం ఉన్న సమాజంలో ప్రతి ఒక్కరూ సెల్ ఫోన్లు, డిజిటల్ మీడియా వంటి వాటికి మితిమీరి అలవాటు పడిపోయారని, దీని వల్ల చిన్న వయసులోనే శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ముఖ్యంగా చిన్న వయసులోనే ఉబకాయం వంటి సమస్యలు రావడం వల్ల బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు వస్తున్నాయని వివరించారు. వీటి స్థానంలో విద్యార్థులు ఖాళీ సమయాల్లో క్రీడల్లో సాధన చేయడం వల్ల శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడి చదువులోను రాణించే అవకాశం మెండుగా ఉంటుందని చెప్పారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించడం వల్ల విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయని, తల్లిదండ్రులు వీటిని గుర్తించి తమ పిల్లలను చదువుతోపాటు క్రీడల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వివరించారుమ్ విద్యార్థులు పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు వంటి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. మంచినీరు, పోషక విలువ ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు రాకుండా జాగ్రత్త పడాలని ఆయన కోరారు .కర్నూల్ నగరంలో క్రీడలను ప్రోత్సహించేందుకు తన వంతు సహకారం నిరంతరం అందిస్తానని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో ఎంతో కొంత భాగాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యార్థులు నిరంతరం క్రీడల్లో సాధన చేయడం వల్ల చెడు అలవాట్లకు దూరంగా ఉండటంతో పాటు ఆరోగ్యకరమైన జీవనా న్ని సాగించవచ్చని ఇది వారి ఉజ్వల భవిష్యత్తుకు బాసటగా నిలుస్తుందని చెప్పారు. విద్యార్థులు చదువులో ఉన్న ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు మంచి సాధనంగా ఉపయోగపడతాయని, క్రీడల్లో పాల్గొనడం వల్ల గెలుపు ఓటములను సమానంగా చూసి జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కొనే ఆత్మస్థైర్యం అలవాటు పడుతుందని ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ వివరించారుమ్ ఈ కార్యక్రమంలో కరాటే శిక్షకుడు రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై అక్రమ కేసులు ఎత్తివేసి విడుదల చేయాలి

- తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ పీపీ గంజాయి నాగముణి



నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్ 24, (మనం న్యూస్): నారా చంద్రబాబు నాయుడు పై లేనిపోని ఆరోపణలు చేస్తూ రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్నారని ఆర్థిక నేరగాడు జగన్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు కర్నూలు జిల్లా మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గంజాయి నాగముణి ఆరోపించారు. నందికొట్కూరు పొట్టి శ్రీ రాములు విగ్రహం ఎదుట ఆదివారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులకు నిరసనగా సామూహిక నిరాహార దీక్షలు 12వ రోజు నియోజకవర్గ తెదేపా వడ్డెర నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. నందికొట్కూరు ఇంచార్జ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయసూర్య, ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గంజాయి నాగముణి, నంద్యాల పార్లమెంటు తెదేపా ఇంచార్జ్ మండ్ర శివానందరెడ్డి సోదరుడు సురేంద్ర నాథ్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గంజాయి నాగముణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకొని తెలుగుదేశం పార్టీ నేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని అక్రమ కేసులు పెట్టి రిమాండ్కు తరలించడం కరెక్ట్ కాదన్నారు. అధికారం అడ్డం పెట్టుకొని పోలీసులను వారి స్వార్థానికి వాడుకుంటున్నారని ఆరోపించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులను ముఖ్యమంత్రి జగన్ కాలవస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని రాష్ట్ర ప్రజలే భూస్థాపితం చేస్తారని వివరించారు. ప్రజలు ఎవరు జగన్మోహన్ రెడ్డి పాలనకు సానుకూలంగా లేరని ఇప్పటికే చంద్రబాబును అక్రమ అరెస్టుతో రాష్ట్ర ప్రజలందరూ తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో జూపాడుబంగ్లా మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్, పట్టణ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, మిడ్తూరు మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, మరియు నియోజకవర్గ వడ్డెర నాయకులు రవీంద్రబాబు, శ్రీను, శంకర్, ఎల్లా పుల్లయ్య, వెంకటయ్య, జమ్మలయ్యా, ఈరన్న, మద్దిలేటి, ఉదయ్, సురేష్, వెంకటశివుడు, లక్ష్మన్న, పట్టణ నాయకులు ఐ టిడిపి ముర్తుజావలి, మోహన్, రాజు, రాజన్న, రగడ, వహీద్, రామ్మోహన్ రెడ్డి, నాగేంద్ర, నంద్యాల పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షులు మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## అత్రితనయ గౌడ్ పుట్టినరోజు అంటే మాకు పండుగ రోజే

- అత్రితనయ గౌడ్ యూత్



కౌతాళం సెప్టెంబర్ 24, (మనం న్యూస్ ) : కౌతాళం మండల పరిధిలోని బదినేహాల గ్రామంలో వైసిపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అత్రితనయ గౌడ్ జన్మదిన వేడుకలు గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆవరణంలో అందరి సమక్షంలో ఘనంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకోవడం జరిగింది. అత్రి గౌడ ఇలాంటి పుట్టినరోజులు ఆయన మరెన్నో జరుపుకోవాలని, అలాగే ఆయురారోగ్య సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ల ఉండాలని మరియు భవిష్యత్తులో మంచి మంచి పదవులు పొందాలని అందరి తరపున మరొక సారి జన్మదిన శుభాకాంక్షలు అని వారు తెలియజేశారు. అనంతరం ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో ఉండే వారికి భోజనాలు ఏర్పాటు చేసి వడ్డించడం జరిగింది. అదేవిధంగా వారు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో పుట్టిన నాయకుడు మా ఆత్రేతనయ గౌడ్ అని నిరంతరం ప్రజల గురించి ఆలోచించే నాయకుడు మా అత్రి తనయ గౌడ్ అని వారు తెలిపారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ధైర్యం చెప్పే మా నాయకుడు అత్రి తనయ గౌడ్ అని తెలిపారు నిజంగా చెప్పాలంటే ఆయన పుట్టిన రోజు మాకు ఒక పండగ రోజు అనీ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పరహాల్ ఏకంబరం రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, కుంటనహాల్ సిద్ధ రామన్న గౌడ్,మహేష్ స్వామి,షారుద్దీన్, గని, రొడూరు పాండురంగారెడ్డి, అత్రి గౌడ్ యూత్ పాల్గొన్నారు.

# ఆ ముగ్గురుతోనే.. ముసలం.. ?

- బదనాం అవుతున్న ఆమాత్యుడు
- బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో జోరుగా చర్చ
- మంత్రి ఆప్తులు సైతం ఆవేదన
- రాబోయే ఎన్నికల్లో గెలుపోటములపై ప్రభావం పడేనా....?
- ఏ నలుగురు ఒక్కచోట కలిసిన అదే గుసగుసలు



సూర్యాపేట, సెప్టెంబర్ 24. మనం ప్రతినిధి: సూర్యాపేట నియోజకవర్గంలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి గెలుపు ఓటములపై జోరుగా చర్చ కొనసాగుతుంది. సూర్యాపేట జిల్లా కేంద్రంగా ఏర్పాటు అయిననాటినుండి తనదైన శైలీలో అభివృద్ధి పనులలో పరుగులు పెట్టిస్తు. జిల్లా కేంద్రంలో రూపురేఖలను మార్చారంటు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కొందరు చెబుతుంటే. క్షేత్రస్థాయిలో మాత్రం దానికి భిన్నంగా వాధనలను ఆ పార్టీ సామాన్య కార్యకర్తలు తెరమీదకు తెస్తున్నారు. దీనికి అనేక కారణాలు ఉన్నాయంటు చర్చలు జోరందుకున్నాయి. ముఖ్యంగా మంత్రికి ఆ ముగ్గురితో. ముసలం ఏర్పడుతుందని, వాదనలు జోరుగా సెగ్మెంట్‌లో వినపడుతుంది. అభివృద్ధి మంత్రంతో పాటు గులాబి పార్టీ సంక్షేమ పథకాలు మంత్రి జగదీష్‌రెడ్డికి హ్యాట్రిక్ విజయం అందిస్తాయని కొందరి వాదన అయితే. ఈ ముగ్గురి తీరుతో గత 9 సంవత్సరాల నుండి ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోంటున్న సామాన్య కార్యకర్తలు, కిందిస్థాయి ప్రజాప్రతినిధులు మాత్రం మంత్రి విజయంపై ప్రభావం చూపుతాయనే సంకేతం ముందుకు తీసుకువస్తున్నారు. ముఖ్యంగా 2014జూలై మాసంలో శాసన సభ్యుడుగా గెలిచి మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఆ నాటి నుండి ఈ అనుచర గణంలో కొంతమంది వ్యవహారశైలీతో మాత్రం మంత్రికి చెడ్డ పేరు తీసుకొస్తున్నారనే ఆవేదన ఆ పార్టీ నాయకుల నుండే తరుచు వినబడుతు వస్తుంది. మంత్రి సన్నిహితంగా ఉండే సదరు కాంట్రాక్టర్ కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను కట్టబెట్టారనే అపవాదులేక పోలేదు. దీంతో పాటు అభివృద్ధి పనుల పేర గుత్తేదారుని వద్ద నుండి కమిషన్ల రూపంలో కోట్లు దండుకున్నారని, ప్రతిపక్ష పార్టీలు విమర్శనాస్త్రాలు గుప్పిస్తున్నాయి. అభివృద్ధి పనులు చేపట్టే ఆయా ప్రాంతాలలో స్థానిక ప్రజాప్రతినిధులను లెక్క చేయకపోవడం ఒక ఎత్తైతే, కనీసం తమ ప్రాంత పరిధిలో జరుగుతున్న పనుల నాణ్యతకు సంబంధించి మాట్లాడుదామన్న పట్టించుకోని దుస్థితి దాపురించిందని, స్థానిక ప్రజాప్రతినిధులు బహిరంగంగానే అసహనంవ్యక్తం చేస్తున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే సదరు గుత్తేదారుడు మంత్రికి అత్యంత సన్నిహితుడని దీంతో నోరుమెదపలేని పరిస్థితి నెలకొన్నట్లు కొందరు కింది స్థాయి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా గుత్తే దారుడు పనుల విషయంలో జిల్లా స్థాయి అధికారుల నుండి మొదలుకొని కిందిస్థాయి సిబ్బంది వరకు పట్టించుకోడనే అపవాదు లేకపోలేదు. దీంతో చేసేదేమిలేక అధికారులు సైతం ప్రజా ప్రతినిధులతో కలిసి గమ్మున ఉండిపోవాల్సివ స్తుందని వాపోతున్నారు. ఇక వ్యక్తిగత అనుచరుల విష యానికి వస్తే మాత్రం. ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా మారిందని కారుపార్టీ సామాన్య కార్యకర్తలే స్వయంగా చెబుతున్నారు. వారికి నచ్చిన వ్యక్తులు వస్తే అన్ని పనులు జరుగుతున్నాయని, గులాబి పార్టీకి చెందిన సామాన్య కార్యకర్తలకు మాత్రం ఎంట్రీ ఉండదనే ఆరోపణలు ఉన్నాయి. దీంతోపాటుగా ఇటివల బిఆర్ఎస్ పార్టీలో దిక్కార స్వరం వినిపించిన ఓ నాయకుడు భూకబ్జాల ఆరోపణలో మంత్రి వ్యక్తిగత అనుచరుడిని సైతం ప్రభావితం చేశారని కబ్జాకు గురైన ఓ బాధితుడు బహిరంగంగానే ఇటివల బిజేపికి చెందిన ప్రతిపక్షనాయకునితో కలిసి మిడీయా సమావేశంలో తనకు జరిగిన అన్యాయాన్ని వెళ్లబుచ్చుతూ మంత్రి వ్యక్తిగత సిబ్బందిపై కూడా ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. బాలెంలలో తనకున్న భూమిని అధికార పార్టీకి చెందిన కొందరు కబ్జా చేశారని, ఆభూమిని తనకుకాకుండా చేయడంలో వీరి పాత్ర ఉందని చెప్పడం గమనార్హం. మంత్రిని అడ్డంపెట్టుకుని జిల్లా అధికారులను సైతం ఇబ్బందులకు గురి చేస్తున్నాడనే విమర్శ లేకపోలేదు. ఇదిలా ఉండగా సామాన్య కార్యకర్తలు సైతం ఈయన గురించి మంత్రికి సైతం పలుమార్లు చెప్పిన ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో ఆయా నియోజకవర్గాలలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు సైతం ప్రజల్లో వినిపిస్తున్న ఈయన వ్యవహారశైలీని ఆమాత్యునికి దృష్టికి తీసుకోచ్చిన సందర్భాలు ఉండటం గమనార్హం. వీటన్నింటిని గమనిస్తు వస్తున్నారు. గత 9 సంవత్సరాల నుండి నిస్వార్థంగా పని చేస్తున్న కొంతమంది నాయకులు కార్యకర్తలు తమ మనసులో మధనపడుతు వస్తున్నారు. అది కాస్త వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభావం చూపే అవకాశాలు లేకపోలేదని, బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇక పట్టణాభివృద్ధి అంటు ఓ అధికారిని ప్రత్యేకంగా తీసుకొచ్చిన మంత్రి. అభివృద్ధి ఏమోకాని స్థానిక ప్రజాప్రతినిధులకు మాత్రం అధికారి చుక్కలు చూపిస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీ నాయకులే చెవులు కొరుక్కుంటున్నారు. కనీసం ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులమైన తమ ప్రాంతాలలో చేపట్టే అభివృద్ధిపనులలో తామిచ్చే సలహాలను కూడా పరిగణలోకి తీసుకోకపోగా, చిన్నచూపు చూస్తున్నారనే కొందరు స్థానిక ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇదేమని సదరు అధికారిని ప్రశ్నిస్తే మంత్రికి తమ గురించి ఎక్కడ చెడుగా చెబుతారనే ఆలోచనతో ఇన్నిరోజులు నెట్టుకుంటు వస్తున్నామని, ఒకరిద్దరు మాత్రం కొన్ని సందర్భాలలో మంత్రి దృష్టికి తీసుకొచ్చిన ఫలితం శూన్యం కావడంతో గమ్మునుండిపోయారు. ఈ విషయమై ప్రతిపక్ష పార్టీలు ప్రతి సందర్భంలోను మంత్రికి బినామీఅంటు ఎద్దేవా చేయడం చూశాం. సంవత్సరాల తరబడి ఇంత జరుగుతున్న ఆమాత్యునికి ఎందుకు తెలియదని ప్రశ్నలు తలెత్తున్నాయి. కొందరు గులాబి నేతలతో పాటు ప్రతిపక్ష నాయకులు అంతా మంత్రి కనుసన్నల్లోనే జరుగుతుందని దుమ్మెత్తిపోస్తున్నాయి. రాబోయే ఎన్నికల్లో మంత్రి జగదీష్‌రెడ్డి. ఇప్పటికైనా అభివృద్ధి ఒక్కటే నినాదంకాదని ప్రజల మనోభావాలు, అలాగే సామాన్య నాయకులు, కార్యకర్తలు ఇచ్చే సూచనలను మంత్రి పరిగణలోకి తీసుకొని, వాస్తవాలను గుర్తించాలని కోరుతున్నారు. ఎందుకంటే కిందిస్థాయిలో ప్రజలను మెప్పించి ఓట్లను వేయించగల సామర్థ్యం కార్యకర్తలకే ఉందని. కాంట్రాక్టర్‌లు, అధికారులు, వ్యక్తిగత అనుచరులు ఏమాత్రం కాదనే విషయాన్ని మంత్రి మర్చిపోకూడదని పలువురు అభిమానులు, ఉద్యమ ప్రస్థానం నాయకులు చెప్పుకోస్తున్నారు.

## ఇండియన్ స్వచ్ఛత కార్యక్రమంలో భాగస్వాములు కావాలి

- మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 24, మనం న్యూస్: ఇండియన్ స్వచ్ఛత లీగ్ -2.0 భాగంగా మున్సిపల్ పరిధిలోని 26వార్డులో ఎన్ఎస్పీ కాలువ నందు స్వచ్ఛ ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. స్వచ్ఛత లీగ్ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ప్రతిఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం ఎన్ఎస్పీ కాలువలో పేరుకుపోయిన వ్యర్థ పదార్థాలను, చెత్తను, పిచ్చిమొక్కలను తొలగించి జెసీబీ సహాయంతో కాలువను పూడికను తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, మేనేజర్ యాకూబ్‌పాషా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, మెప్మా సిబ్బంది, ఆరిపీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలి

- సీపీఎం మండల కార్యదర్శి పోషనబోయిన హుస్సేన్



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 24, మనం న్యూస్: మండల పరిదిలోని అమరవరం గ్రామంలోని సబ్‌స్టేషన్ దగ్గర ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24గంటల నాణ్యమైన విద్యుత్‌ని అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం సాగర్ ఎడమ కాలవ క్రింద ఉన్న పంటలకు సాగర్ నీరు రాక బోర్ల బావుల క్రింద కొద్దో గొప్పో సాగు చేసుకున్న రైతులు విద్యుత్ సక్రమంగా రాక విద్యుత్ ఎప్పుడు వస్తుందో తెలియక రైతులు ఇబ్బంది పడుతున్నారని, విద్యుత్ లో వోల్టేజ్ వలన మోటర్లు కాలిపోతున్నాయన్నారు. ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్ అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తంగెళ్ళ వెంకటచంద్ర, నూకల లక్ష్మీనర్సింహ, రైతు సంఘం నాయకులు నర్సింహచారి, కృష్ణారావు, శ్రీనివాస్‌రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల పరిశ్రభతలో పాల్గొన్న చైర్ పర్సన్



తిరుమలగిరి, సెప్టెంబర్ 24. మనం న్యూస్: ఇండియన్ స్వ చ్ఛత, లీగో స్వచ్ఛత, ఈ సేవాలలో భాగంగా పట్టణంలోని 5, 6 వార్డులలో మున్సిపల్ చైర్ పర్సన్ పోతు రాజు రజిని ఆదివారం పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. అక్టోబర్ 1న స్వచ్ఛత ఆదివారంగా పరిగణించి అన్ని వార్డులను శుభ్రం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ దండు శ్రీను, కౌన్సిలర్ శ్రీలత, సిబ్బంది పరుషురామ్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాలు నిర్వహించండి

- ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వర్‌రావు



గరిడేపల్లి, సెప్టెంబర్ 24, మనంన్యూస్: కుల వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేసి ప్రజలో చైతన్యం తీసురావాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వర్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా కుల వ్యవస్థ పట్టిపీడిస్తుందని, దీనితో ప్రజల మధ్య సామాజిక అసమానతలు పెరిగి మనుషుల మధ్య వ్యత్యాసాలు పెరుగుతున్నాయని, దీనిని రద్దు చేయడానికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కులం సాంఘిక, సామాజిక, ప్రజాస్వామిక సూత్రాలకు పూర్తిగా వ్యతిరేకమైనదని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత మైనార్టీ, ఆదివాసి గిరిజనులకు తిండి, బట్ట, ఇల్లు, విద్యా, వైద్యం, తదితర సౌకర్యాలు కలిగి ఆత్మగౌరవంతో బ్రతకగలిగే జీవితాలను నెలకొల్పుటకు ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. బీజీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత షెడ్యూల్డ్ కులాల ప్రజలపై దాడులు, హింస, ప్రజల మధ్య విద్వేషాలు మరింత పెరుగుతున్నాయని, ప్రజలు ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్‌కుమార్, డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు నవీన్, రవి, మేకల నాగేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, నాగయ్య, శ్రీను, కనకయ్య, రాజు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాధుని ఉత్సవాలు

- జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో మహఅన్నదానం





హుజూర్‌నగర్, సెప్టెంబర్ 24, మనం న్యూస్: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాల్లో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ అద్దంకి సైదేశ్వర్‌రావు, లింగగిరి పీఏసీఎస్ చైర్మన్ కట్టా గోపాల్‌రావులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జానికి రాములు, వార్డు సభ్యులు వసంత, మల్లమ్మ, నాగమణి, వెంకటమ్మ, మణి, భక్తులు గణేష్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో. గణపతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణ ప్రముఖులు చే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్, కౌన్సిలర్స్ యరగాని గుర్వయ్య, ఓరుగంటి నాగేశ్వర్‌రావు, డా. రావికుమార్, డా. జిలేంద్రుడు, డా. వంకటేశ్వర్‌రావు, ఖాసింఖాన్, నాయకులు శగ్యం శ్రీను, కృష్ణ, సులువ చంద్రశేఖర్,కమిటీ సభ్యులు పినపరాల్ల వంశీ, పారా సాయి, కుక్కడపు సాయికుమార్, పల్లి శివశంకర్, దగ్గుపాటి రమేష్, జయంత్, కిరణ్‌సాయి, శివగణేష్, నాగార్జున్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

- సంకినేని



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 24. మనం న్యూస్: మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను కల్పిస్తు నిర్ణయం తీసుకున్నారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని 18వ వార్డులో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మహిళా బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టడం చారిత్రత్మక నిర్ణయమని, వారి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని గ్యాస్ ధరను రూ. 200లకు తగ్గించారని, ఉజ్వల గ్యాస్‌ను రూ. 400లకు తగ్గించారని పేర్కోన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ మద్యంపై ఆధాయం పెంచుకుంటు తెలంగాణ ఆడబిడ్డల పసుపుతాడులను తెంచే విధంగా పాలన సాగిస్తున్నారని, ప్రభుత్వ పథకాల కోసం సర్కార్ భూములను విక్రయిస్తు, లక్షలాది కోట్లను అప్పు చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ఆచరణసాధ్యం కానీ హామీలను ప్రవేశపెట్టి మోసం చేసేందుకు చూస్తుందని విమర్శించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు రెండు పార్టీలు ఎప్పటికైన ఒక్కటేనని అన్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే అందరికి ఉచిత విద్యుత్, వైద్యం అందిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ ఆ పార్టీ వార్డు అధ్యక్షుడు వాంకుడోతు శ్రీను నాయక్, పట్టణ నాయకులు సాంబశివరావు, రవి, నాగమణి, మనెమ్మ, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

## బాల్ భవన్ నూతన భవనానికి శంకుస్థాపన



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 24. మనం న్యూస్: జిల్లా కేంద్రంలోని పాత వ్యవసాయ మార్కెట్, మంత్రి క్యాంపు కార్యాలయం సమీపంలో ఆదివారం నూతన బాల్ భవన్ నూతన భవన నిర్మాణానికి మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, డీఈఓ ఆశోక్‌లు కలిసి శంకుస్థాపన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. పేట బాల్ భవన్ తెలంగాణలోనే పేరు ప్రఖ్యాతలను సంపాదించాలని, చిన్నారులకు సంస్కృతి సాంప్రధాయలు, సాంస్కృతిక లలిత కళలపై శిక్షణ ఏకగ్రతను కల్పిస్తుందని, చదువులో చురుకుగా ఉంటారని పేర్కోన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రూ. 50 లక్షల వ్యయంతో ఈ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్ భవన్ సూపరిండెంట్ బండి రాధకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, విజయభాను కళాసమితి అధ్యక్షుడు గిలకత్తుల పుల్లయ్య, జ్ఞాన సరస్వతి సంగీత ట్రూప్ అధ్యక్షుడు బుర్రి వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పాలనలో పేట అభివృద్ధిలో ముందంజ



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 24. మనం న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పాలనలో సూర్యాపేట అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందని జిల్లా గ్రంథాలయా సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్‌లు అన్నారు. ఆదివారం 45వ వార్డులో ఏర్పాటు చేసిన పలు గణనాథుల మండపాల వద్ద నిర్వహించిన అన్నధాన కార్యక్రమంలో ఆ వార్డు కౌన్సిలర్ గండూరి పావనితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. 9 రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి, పోలీసుల సూచనలు పాటిస్తు నిమజ్జన వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది గుడిపుడి వెంకటేశ్వర్రావు, రవీందర్‌రెడ్డి, గూడూరి నిర్మల, సూర్యాప్రకాశ్, మధు, రమేష్, బిక్షం, సందీప్, సతీష్ తదితరులు పాల్గొన్నారు. తిరుమలగిరిః పట్టణంలోని 2వ వార్డులో పాతబస్తీ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్‌కూమార్, వినాయక కమిటీ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరిష్‌రావు పర్యటనను విజయవంతం చేయాలి



తుంగతుర్తి, సెప్టెంబర్ 24. మనం న్యూస్: మండల కేంద్రంలో ఈ నెల 29న జరిగే రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్‌రావు పర్యటనను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుజ్జ యుగేంధర్‌రావు కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే గాదరి కిషోర్ నివాసంలో ఆ పార్టీ ముఖ్యనాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మండల కేంద్రంలో వంద పడకల ఆసుపత్రితో పాటు రోడ్డు విస్తరణ పనులు కల్వర్టుల నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనను వైద్యాధికార శాఖ మంత్రి హరిష్‌రావు, విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిలు పాల్గోంటారని తెలిపారు. నాలుగువేలకు పైగా జన సమీకరణ చేపట్టాలని బిఆర్ఎస్ నాయకులకు దిశనిర్ధేశం చేశారు. అమలు కాని హామీలిచ్చిన, ప్రజలను మోసగించడం కోసం కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలంటు మభ్యపెడుతున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు సైదులు, శ్రీశైలం యాదవ్, రాములు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రమేష్‌గౌడ్, ముత్యాల వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గోన్నారు.

## నివాసాలలోనే చెత్తను వేరు చేసి సిబ్బందికి అందజేయాలి

- చైర్ పర్సన్



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 24. మనం న్యూస్: మున్సిపాలిటీ పరిధిలో నివాసముంటున్న ప్రజలు తమ ఇంటి నుండి వెలువడే తడి, పోడి, హానికరచెత్తలను వేరు చేసి మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. ఆదివారం స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో భాగంగా స్వచ్ఛ హిసేవ స్పెషల్ వార్డులెవల్ పట్టణ ప్రగతి సమావేశాన్ని పట్టణంలోని 34వ వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. పారిశుధ్య నిర్వాహణలో పేట మున్సిపాలిటీకి మంచి గుర్తింపు ఉందని, ఇంకా మెరుగు చేసుకోవాల్సి ఉందని, దీనికి ప్రజలు తమ సహకారాన్ని అందజేయాలన్నారు. అనంతరం వార్డులో స్వచ్ఛ హిసేవలో భాగంగా పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రామాంజుల రెడ్డి, కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్, వార్డు అధికారి ప్రసాద్, టిఎం సిస్వేత, ఉమారాణి, ఆర్‌పి రోజ ఉపేందర్, నయిమ్, ఉస్మాన్ పుష్ప, కళమ్మ తదితరులు పాల్గోన్నారు.

## తాడికల్ వద్ద రోడ్డు ప్రమాదం

- ఆర్టీసీ బస్సు లారీ ఢీకొని పలువురికి తీవ్ర గాయాలు




శంకరపట్నం, సెప్టెంబర్ 24, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం సంభవించింది. ఆదివారం ఉదయం ఆర్టీసి బస్సు, లారీ ఢీకొన్న ఘటనలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు వరంగల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు 46 మంది ప్రయాణికులతో నిజామాబాద్‌కు వెళ్తుంది. ఈ క్రమంలో బస్సు తాడికల్ శివారులోకి రాగానే కరీంనగర్ వైపు నుంచి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ తో పాటు నలుగురికి తీవ్ర గాయాలు కాగా, మరో 16 మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. వారందరినీ 108 వాహనంలో చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కేశవపట్నం ఎస్.ఐ పాకాల లక్ష్మారెడ్డి హుటాహుటిన ఘటనా స్థలానికి పోలీస్ సిబ్బందితో చేరుకుని, ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

## సంస్కృతి, సంప్రదాయాల ప్రతీక వినాయకచవితి

- ఆధ్యాత్మిక వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలి
- జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్



మంచిర్యాలప్రతినిధి, సెప్టెంబర్ 24, (మనం న్యూస్): సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక వినాయక చవితి పండుగనీ, ఆధ్యాత్మిక వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్ పేర్కొన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రం లోని భగత్ సింగ్ నగర్ లో ఏర్పాటు చేసిన వినాయకుని అదనపు కలెక్టర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. వేదపండితుల ఆధ్వర్యంలో సరస్వతీ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అంజనీ పుత్ర ఛైర్మెన్ గుర్రాల శ్రీధర్ నేతృత్వంలోచేస్తున్న సేవల తో చెరగని ముద్ర వేసుకున్నారనీ, శ్రీధర్ సదా అభినందనీయుడని పేర్కొన్నారు. స్వయం కృషితో ఎదిగిన శ్రీధర్ జీవితం యువత కు స్ఫూర్తి ప్రదాత అన్నారు. పేదలకు అన్నదానం, ఆర్థిక సహాయం అందిస్తూ మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అంజనీ పుత్ర ఎండీ పిల్లి రవి, డైరెక్టర్ లు, భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- పీసీసీ సభ్యులు నూకల రమేష్



మందమర్రి, సెప్టెంబర్ 24, (మనం న్యూస్)చెన్నూరు నియోజకవర్గంలో కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని చెన్నూర్ నియోజకవర్గ అభ్యర్థి పీసీసీ సభ్యులు నూకల రమేష్ పేర్కొన్నారు. ఆదివారంచెన్నూర్ నియోజకవర్గం మందమర్రి మండలం గుడిపెల్లి గ్రామంలో మందమర్రి మండల అధ్యక్షుడు బానోత్ నీలయ్య ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ పథకాలు చేర్చే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ నియోజకవర్గ అభ్యర్థి పీసీసీ సభ్యులు నూకల రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 6 గ్యారెంటీ కార్డులు వల్ల ప్రజలకు ముఖ్యంగా మహిళలకు ఉపయోగపడే పథకాలు ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాంధే రాంచెందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మరాఠీ శంకర్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుల అంజి,సిద్ధం జనార్ధన్, సుగునకర్ రావు, దుర్గం శంకర్, కెమెరా బాలయ్య, జమ్మిడి రాజయ్య, సోషల్ మీడియాకో ఆర్డినేటర్ రెవెళ్లి శ్రీకాంత్ నవీన్ తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 24, (మనం న్యూస్)స్వచ్చతా హి సేవ కార్యక్రమంలో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ అధ్వర్యంలో ఆదివారం రోజు రాజీవ్ చౌక్ నుండి బిజోన్ సెంటర్ వరకు మ్యాసివ్ క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించి ప్రజలకు చెత్తను బహిరంగ ప్రదేశాలలో వేయవద్దని,సింగల్ యూస్ ప్లాస్టిక్ నిర్మూలన,బహిరంగ మల, మూత్ర విసర్జన చేయరాదని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కమీషనర్ వెంకటనారాయణ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం తక్కువ ఉంటుందని, చెత్తను బహిరంగ ప్రదేశంలో వేసిన సింగిల్ యూస్ ప్లాస్టిక్ అమ్మిన వాడిన, బహిరంగ ప్రదేశాలలో మల మూత్ర విసర్జన చేసినా జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ జంగం కళ,కమీషనర్ వెంకట నారాయణ,వైస్ చైర్ పర్సన్ ఎర్రం విద్యా సాగర్ రెడ్డి,కౌన్సిలర్లు రెవెల్లి ఓదెలు,జీలకర మహేశ్, పార్వతి విజయ, కార్యాలయ సిబ్బంది,మెప్మా రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

# పూర్వ వైభవం కోసం కాంగ్రెస్ పార్టీ పాట్లు -'హస్త' గతం కోసం ఫీట్లు

- అన్ని నియోజకవర్గాల్లో గెలుపుపై కాంగ్రెస్ అధిష్టానం ఫోకస్



మంచిర్యాల, సెప్టెంబర్ 24, (మనం న్యూస్): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పూర్వ వైభవం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ పాట్లు పడుతోంది. రాబోయే ఎన్నికల్లో విజయం సాధించేందుకు పథకాలు రచిస్తోంది. ఒకప్పుడు కంచుకోటగా ఉన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఈ సారి అన్ని స్థానాల్లో విజయం సాధించాలన్న ఆలోచనతో పార్టీ అధిష్టానంతో పాటు జిల్లా ముఖ్య నాయకులు పావులు కదుపుతున్నారు. చాలా కాలం పాటు జిల్లాలో కాంగ్రెస్‌తో పాటు కమ్యూనిస్టుల ప్రభావమున్నప్పటికీ అధికారం హస్తం చేతిలోనే ఉండేది. బళ్ళు ఓడలు అవుతాయి ఓడలు బళ్ళు అవుతాయన్నది అక్షరాల కాంగ్రెస్ పార్టీ విషయంలో రుజువు అయింది. 1983లో అప్పటి చరిష్మా ఉన గొప్ప నటుడు నందమూరి తారక రామారావు నేతృత్వంలో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీతో కాంగ్రెస్‌కు తొలిదెబ్బ పడగా, ఆ తర్వాత మెల్లమెల్లగా కోలుకుంది. వైఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో తిరిగి పూర్వ వైభవాన్ని తెచ్చుకుంది. ఆ తర్వాత కాలలో తెలంగాణా ఉద్యమంతో నాటి తెలంగాణా రాష్ట్ర సమితి, నేటి భారత రాష్ట్ర సమితి పార్టీ కారణంగా మలి దెబ్బ పడి కోలుకోలేని పరిస్థితికి ఆ పార్టీ చేరుకుంది. పార్టీలో నాయకుల కుమ్ములాటలతో రాష్ట్ర వ్యాప్తంగా చతికిలపదింది. ఆ ప్రభావం ఆదిలాబాద్ జిల్లా పార్టీ మీద కూడా పడింది. ఇప్పటికే బిఆర్ఎస్ అభ్యర్థుల జాబితా వెలువడగా, త్వరలో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ముందుకు రానుంది. గతరెండు సార్లు జరిగిన ఎన్నికల్లో ఫలితాలు తమకు అనుకూలంగా రాకపోయినప్పటికీ, ఈ ఎన్నికల్లో బరిలో నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ నుంచి అత్యధిక సంఖ్యలో ఆశావహులు దరఖాస్తులు చేసుకున్నారు. పార్టీ అధిష్టానం అవకాశమిస్తే అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. దరఖాస్తు చేసిన వారిలో ఎవరికీ టికెట్ వచ్చిన కినుక వహించకుండా ఐక్యంగా నిలబడి పార్టీ టికెట్ ఇచ్చిన అభ్యర్థి కోసం కష్టపడితే కొంత లేదా పూర్తిగా కోల్పోయిన పూర్వ వైభవాన్ని కాంగ్రెస్ పార్టీ తెచ్చుకునే అవకాశాలు ఉన్నాయని పరిశీలకుల అంచనా. ప్రస్తుత తెలంగాణా ప్రభుత్వం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను నాలుగు జిల్లాలుగా ఏర్పాటు చేసింది. ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్ ,నిర్మల్, మంచిర్యాల జిల్లాలుగా ఏర్పడ్డాయి. ఆదిలాబాద్ జిల్లాలో 2018 ఎన్నికల్లో ఆదిలాబాద్‌లో జోగురామన్న బోథ్(ఎస్.టి)లో, రాథోడ్ బాబురావులు ఇద్దరు బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎం.ఎల్.ఏలుగా గెలిచారు. ఇక నిర్మల్ జిల్లా ఖానాపూర్ (ఎస్.టి) నుంచి రేఖా నాయక్ గెలిచారు. ఇపుడు బిఆర్ఎస్ రేఖా నాయక్ కు టికెట్ ఇవ్వలేదు. దాంతో కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. నిర్మల్ నుంచి అల్లోల ఇంద్ర కరణ్ రెడ్డి, ముథోల్ నుంచి జి.విట్టల్ రెడ్డిలు బిఆర్ఎస్ అభ్యర్థులుగా గెలిచారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్ నగర్ నుంచి కోనేరు కోనప్ప బిఆర్ఎస్ నుంచి గెలుపొందగా, ఆసిఫాబాద్(ఎస్.టి) నుంచి ఆత్రం సక్కు కాంగ్రెస్ నుంచి గెలిచి ఆ తర్వాత బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక మంచిర్యాల జిల్లా విషయానికి వస్తే చెన్నూర్ నియోజవర్గంలో బాల్క సుమన్, మంచిర్యాల నుంచి నడిపెల్లి దివాకర్ రావు, బెల్లంపల్లి నుంచి దుర్గం చిన్నయ్యలు బిఆర్ఎస్ నుంచే గెలిచారు.

### మంచిర్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ

ఈ జిల్లాలో ఉన్న మంచిర్యాల , చెన్నూర్(ఎస్.సి), బెల్లంపల్లి (ఎస్.సి) నియోజకవర్గాలను గెలిచి జండా పాతాలని కాంగ్రెస్ పార్టీ పడరాని పాట్లు పడుతున్నది. నాడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోట నియోజక వర్గాలే అయినా కూడా, నేడు అవి బిఆర్ఎస్ ఉడుంపట్టులో ఉన్నాయన్నాయని చెప్పక తప్పదు. అయితే కాంగ్రెస్ పార్టీ తన పూర్వ వైభవం కోసం ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతికి పట్టుకోవాలి అనే సామెతను అనుసరిస్తూ చాప కింద నీరు లాగా పాగా వెయ్యాలని చూస్తున్నది. ఈ జిల్లాలో వ్యసాయంతో పాటు బొగ్గు గనులు ఉన్న ప్రాంతం. సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఓట్లు ఈ మూడు నియజవర్గాల్లో కీలకమనే చెప్పాలి. బెల్లంపల్లి నియోజవర్గంలో బెల్లంపల్లితో పాటు బెల్లంపల్లిలో నివాసం ఉంటూ గోలేటి, మాదారం ప్రాంతాల్లో పనిచేసే కార్మికులున్నారు. అదేవిధంగా మంచిర్యాల నియోజవర్గం లో నస్పూర్,శ్రీరాంపూర్ లలో కార్మికులున్నారు. ఇక చెన్నూర్ నియోజవర్గం లో ఇందారం గని, ఇందారం ఓపెన్ కాస్ట్, జైపూర్ సింగరేణి పవర్ ప్లాట్ లలో పనిచేసే కార్మికులున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్, ఎల్లంపల్లి బ్యారజీలు ఈ జిల్లాలోనివే. ఇక నియోజక వర్గాల గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, రైతాంగానికి రైతు బంధు, ఆసరా బంధు, వ్యవసాయ రుణాల మాఫీ, బి.సి.లకు బిసి.బంధు, యువతకు ఉద్యోగాలు, ఇతర పథకాల అమలు పై ఎన్నికల అస్త్రాలను రెడీ చేసి పదును పెడుతోంది కాంగ్రెస్ పార్టీ అధిష్టానం. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రటించిన ఆరు గ్యారంటీ పథకాలను, తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే అని నమ్మకం కలిగించడానికి అన్ని జిల్లాలతో పాటు ఈ జిల్లాలో కూడా బస్సు యాత్రలు, పాదయాత్రల ద్వారా ఓటర్లను ఆకట్టుకుని గెలవాలని శత విధాల ప్రయత్నాలను ముమ్మరం చేసారు కాంగ్రెస్ పార్టీ లోకల్, సీనియర్ నాయకులు. ఇక ఓటర్ల జనాభాను పరిశీలిస్తే, ఎల్లక్షన్ కమిషన్ జనవరి 2023 లెక్కల ప్రకారం మంచిర్యాల నియోజకవర్గంలో పురుష ఓటర్లు 1,24,769, మహిళా ఓటర్లు 1,24,193 కలిపి మొత్తం 2,48,982 ఓటర్లున్నారు. ఇక బెల్లంపల్లి (ఎస్.సి) నియోజక వర్గంలో పురుష ఓటర్లు 80,894, మహిళా ఓటర్లు 80,341, మొత్తం కలిపి 1,61,249, చెన్నూరు నియోజక వర్గంలో పురుష ఓటర్లు 88,497, మహిళా ఓటర్లు 87,947 మొతం కలిపి 1,76,455 ఓటర్లున్నారు. ఇదిలా ఉండగా మంచిర్యాల నియోజక వర్గంలో కొక్కిరాల ప్రేమసాగర్ రావుకు కాంగ్రెస్ టికెట్ ఎలాగు వస్తుంది, మరి మిగిలిన బెల్లంపల్లి, చెన్నూర్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఎవరన్నది ప్రశ్నగా మారింది. ఆర్థిక, అంగబలం, ప్రజలతో సన్నిత, సంబంధాలున్న వారైతెనే బిఆర్ఎస్‌తో ఢీ కొట్టి గెలవగలరు. తెలంగాణా ఉద్యమ సమయంలో 2009 లో జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గడ్డం అరవిందరెడ్డి 58,340 ఓట్లతో గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నడిపల్లి దివాకర్ రావు కు 44,513, ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థి కర్రే లచ్చన్నకు 13,997 ఓట్లు వచ్చాయి. ఇక 2014 ఎన్నికల్లో వారు వీరు వారయ్యారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన నడిపల్లి దివాకర్ రావు బిఆర్ఎస్ బొమ్మపై పోటీ చేసి విజయం సాధించారు. ఈయనకు 95,171 ఓట్లు రాగా, కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన గడ్డం అరవిందరెడ్డికి 35,321 ఓట్లు, బిజెపి అభ్యర్థి ముల్కల మల్లారెడ్డి కి 11,584 ఓట్లు వచ్చాయి. ఇక 2018 ఎన్నికల్లో తిరిగి నడిపల్లి దివాకర్ రావు బిఆర్ఎస్ నుంచి పోటీలో ఉండి 75,360 సాధించి గెలువగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొక్కిరాల ప్రేమ సాగర్ రావుకు 70,512 తెచ్చుకుని స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. ఇక బిజెపి అభ్యర్థి రఘునాథ్ వెరవెల్లికి 5018 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఇక రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నడిపల్లి దివాకర్ రావును ప్రకటించారు. ఇక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొక్కిరాల ప్రేమ సాగర్ రావుకు టికెట్ రావడం లాంచన ప్రాయమే అని చెప్పాలి, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటన అధికారికంగా రావలసి ఉన్నది. గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిపోవడంతో తన పర్సనల్ గా ప్రేమ సాగర్ రావుతో పాటు కాంగ్రెస్ పార్టీ కూడా చాలెంజి గా తీసుకుని విజయానికి బాట్లు వేస్తున్నారు. బిజెపి నుంచి రఘునాథ్ వెర వెల్లికే టికెట్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇక్కడ గమ్మత్తు ఏమిటంటే ఈ సారి ఎప్పుడు లేని విధంగా ఇక్కడ బిసిలు పోరాటాలు, నిరసనలు, ధర్నాలు, చేస్తున్నారు. సమావేశాలు నిర్వహిస్తూ అన్ని రాజకీయ పార్టీలు ఈసారి బి.సి.లకే టికెట్ ఇవ్వాలని తీర్మానాలు చేస్తున్నారు. మాజీ ఎం.ఎల్.ఏ. గొనె ప్రకాశరావు ఒక అడుగు ముందుకు వేసి బిఆర్ఎస్ బిసి. అభ్యర్థికి టికెట్ ఇస్తే తానూ ఎన్నికల ఖర్చును కొంత స్వంతంగా భరిస్తానని బి.సి.ల సభలో బహిరంగా ప్రటించారు. మాజీ ఎం.ఎల్.ఏ .గడ్డం అరవిందరెడ్డి కూడా బిసిలకే జై కొడుతున్నారు. ఇక్కడ బిసిలు ఏకదాటి పైకి వచ్చి ఒక్కటవుతున్నారు. దాంతో ఏమి జరుగుతుందోనని టికెట్లు ఇస్తున్న రాజకీయ పార్టీలు భయపడుతున్నాయి. అభ్యర్థుల గుండెల్లో బిసి.ల గుబులు మొదలు అయింది.

### బెల్లంపల్లి (ఎస్సి) నియోజకవర్గంలో

2009లో జరిగిన ఎన్నికల్లో కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థి గుండా మల్లేష్ ఎం.ఎల్.ఏ.గా 41957 ఓట్లతో గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ చిలుముల శంకర్‌కు 33,065, ప్రజా రాజ్యం పార్టీ అభ్యర్థి అమురాజుల శ్రీదేవికి 19,040 ఓట్లు వచ్చాయి. ఇక 2014 ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి పోటీ చేసిన దుర్గం చిన్నయ్య పోటీ చేసి విజయం సాదించారు ఈయనకు 73779 ఓట్లు రాగా ,కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థి గుండా మల్లేష్ కి 2151 ఓట్లు, టిడిపి అభ్యర్థి పాటి సుభద్రకు 9167 ఓట్లు వచ్చాయి .ఇక 2018 ఎన్నికల్లో తిరిగి దుర్గం చిన్నయ్య బిఆర్ఎస్ నుంచి పోటీలో ఉండి 55,026 ఓట్లు సాధించి గెలువగా కాంగ్రెస్ టికెట్ ఆశించిన మాజీ మంత్రి గడ్డం వినోద్ కు టికెట్ ఇయ్యకపోవడంతో బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసారు. ఆయనకు 43,750 ఓట్లు వచ్చాయి. కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థి గుండా మల్లేష్‌కు కేవలం 3,905 ఓట్లు మాత్రమే రావడం గమనార్హం. ఎందుకంటే బొగ్గుగనుల ప్రాంతం కావడం వల్ల ఇది ఒకప్పుడు కమ్యూనిస్ట్ల అడ్డగా ఉండేది. పార్టీ ఉన్నా, పార్టీ అనుబంధ యూనియన్ ఏ. ఐ.టి.యు.సి ఇప్పటికీ ఉన్న కానీ వారి జోరు క్రమేపి ఎందుకనో తగ్గిపోయింది. అయినా ఈసారి రాబోయే ఎన్నికల్లో ఒకవేళ కాంగ్రెస్ తో పొత్తు పొడిచినా, పొత్తు కుదరక పోయినా పోటీ చేసి పాత వైభవాన్ని తెచ్చుకోవాలని ఆరాట పడుతున్నది కమ్యూనిస్ట్ పార్టీ అధినాయకత్వం. కాగా మాజీ చెన్నూర్ ఎం.ఎల్.ఏ ,మాజీ మంత్రి గడ్డం వినోద్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీకిసై అంటున్నారు. ఇంకా కొంత మంది పార్టీ టికెట్ ఆశావహులు ఉన్నా గడ్డం వినోద్ కే కాంగ్రెస్ టికెట్ ఇచ్చే అవకాశాలున్నాయి.

### చెన్నూర్ (ఎస్సి) నియోజకవర్గం

ఇక చెన్నూర్ (ఎస్.సి) నియోజకవర్గం ప్రత్యేక మైన నియోజకవర్గం అని చెప్పాలి. ఎందుకంటే ఇక్కడ బిఆర్ఎస్ అభ్యర్థి. బాల్క సుమన్ కావడమే కారణం. తీవ్ర తెలంగాణా ఉద్యమ సమయం. 2009 లో జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి నల్లాల ఓదెలు 45,012 ఓట్లతో గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వినోద్ కు 33,463, ప్రజా రాజ్యం పార్టీ అభ్యర్థి అందుగుల శ్రీనివాస్ కు 20,902 ఓట్లు వచ్చాయి. ఇక 2014 ఎన్నికల్లో తిరిగి బిఆర్ఎస్ అభ్యర్థి నల్లాల ఓదెలు 64,867 ఓట్లతో ఎం.ఎల్.ఏ అయ్యారు . కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వినోద్ కు 38,703 ఓట్లు తెచ్చుకుని ఓటమి పాలయ్యారు. ఇక 2018 ఎన్నికల్లో బిఆర్ఎస్ ఇక్కడ ఎవరు ఊహించని నిర్ణయం తీసుకుని పెద్దపల్లి పార్లమెంట్ సభులుగా ఉన్న బాల్క సుమన్ ను అభ్యర్థి గా నిలబెట్టి గెలిపించుకుంది. ఆ సమయంలో నల్లాల ఓదెలు వర్గం ఎంత మొత్తుకున్నా, నిరసనలు తెలిపినా అస్సలు పట్టించుకోలేదు. బాల్క సుమన్ నే అభ్యర్థిగా ప్రకటించి టికెట్ ఇచ్చింది. సుమన్ కు 71,980 ఓట్లు లభించి, గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెంకటేష్ నేత బోర్లకుంటకు 43,848 తెచ్చుకుని ఓటమి పాలయ్యారు. ఇక బిజెపి అభ్యర్థి అందుగుల శ్రీనివాస్ కు 2,026 ఓట్లు మాత్రమే వచ్చాయి.ఈ నియోజకవర్గం మొదటి నుంచి కాంగ్రెస్ కు కంచుకోట. బిఆర్ఎస్ పార్టీ రావడంతో సీన్ మారిపోయింది. బిఆర్ఎస్‌కు పట్టడం కట్టడం మొదలు పెట్టారు ఎక్కడి ఓటర్లు. ఈ నియోజకవర్గంలో రైతుల ఓట్లే ఎక్కువ. పక్కా పల్లె ప్రాంతాలు. కే.సి.ఆర్ కల కాళేశ్వరం ప్రాజెక్ట్ కూడా ఈ నియోజకవర్గం లోనే ఉన్నది. మరోసారి బాల్క సుమన్నే అభ్యర్థిగా టికెట్ ను కే.సి.ఆర్ ఇప్పటికే ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ఇక్కడ ఖచ్చితంగా గెలవాలని పావులు కదుపుతున్నది. కాంగ్రెస్ అధిష్టానం గెలిచే గెలుపు గుర్రం ను ప్రకటించాల్సి ఉన్నది. మాజీ ఎం.ఎల్.ఏ. నల్లాల ఓదెలు ఇటీవలే బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానికుడినైన తనకు టికెట్ ఈసారి ఇస్తారని ఆశిస్తే తిరిగి బాల్క సుమన్ నే అభ్యర్థిగా ప్రకటించడంతో కినుక వహించి కాంగ్రెస్ గూటికి చేరారు. తానూ కాంగ్రెస్ పార్టీలో చేరినా టికెట్ అడుగలేదని, దరఖాస్తు కూడా చేసుకోలేదని, ఒకవేళ అవకాశం ఇచ్చి టికెట్ ఇస్తే గెలిచి తీరుతానని చెప్పారు. ఇక ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ సేవలు అందిస్తున్నామని మాకు అవకాశం ఇచ్చి పార్టీ తరపున టికెట్ ఇవ్వాలని ఆశావహులైన దరఖాస్తు చేసుకున్న సీనియర్ నాయకులు సోతుకు సుదర్శన్, నూకల రమేష్,దుర్గం భాస్కర్ తదితరుల జాబితా అధిష్టానం పరిశీలనలో ఉన్నాయి. మరి అవకాశం ఎవరికి ఇస్తుందో చూడాలి మరి. అదేవిధంగా బిజెపిలో కూడా చాలా మంది ఆశావాహులు ఉన్నారు. ఏది ఏమైనా ఈ మంచిర్యాల జిల్లాలోని మూడు నియోజక వర్గాల్లో రాబోయే ఎన్నికలు రసవత్తరంగా సాగనున్నాయి. బిఆర్ఎస్ కాకుండా మిగిలిన పార్టీల అభ్యర్థుల టికెట్ ముఖ చిత్రం రావలసి ఉన్నది. మరి కాంగ్రెస్ ఈ మూడు నియోజక వర్గాల్లో హస్త గతం చేసుకుంటుందా..? వారు పడుతున్న పాట్లు, ఫీట్లు ఎలాంటి ఫలితాలనివ్వనున్నాయి..? తిరిగి పూర్వ వైభవం సంతరించుకుంటుందా..?అనేది వేచి చూడాల్సిందే.

## హై స్కిల్ ఉద్యోగుల ఔట్ సోర్సింగ్ నియామకాల సర్క్యులర్ రద్దుకు

- సింగరేణి యాజమాన్యం అంగీకారం

మంచిర్యాల, సెప్టెంబర్ 24, (మనం న్యూస్): హైదరాబాద్ లోని సింగరేణి హెడ్ ఆఫీస్‌లో స్కిల్ లేబర్ కింద ఫైనాన్స్, మార్కెటింగ్, పర్చేస్ విభాగాల్లో రెండు సంవత్సరాలు పనిచే సేందుకు నలుగురు ఔట్ సోర్సింగ్ కార్మికులను నిట్ ద్వారా తీసుకోవడానికి సర్క్యులర్ జారీ చేసిన సింగరేణి యాజమాన్యం దాన్ని రద్దు చేసినట్లు సమాచారం. సర్కులర్ రద్దుకు సింగరేణి యాజమాన్యం ఒప్పుకున్నట్లు వివిధ కార్మిక సంఘాలు ప్రకటించాయి. సింగరేణిలో అవుట్ సోర్సింగ్ పేరుతో మినిస్ట్రీయల్ స్టాఫ్ ను నియమించడాన్ని నిరసిస్తూ సింగరేణి మినిస్ట్రీయల్ స్టాప్ ఉద్యోగులు సింగరేణి కోల్ బెల్టులో నల్లబ్యాడ్జీలతో అన్ని గనులు,డిపార్టుమెంటులలో నిరసనలు తెలిపి అధికారులకు వినతిపత్రాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై యూనియన్ నాయకుల స్పందన ఈ విధంగా ఉంది.

### జెట్టి శంకర్ రావు, శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్, సింగరేణి కోల్ మైన్స్ యూనియన్.

ఐఎన్‌టియుసి పోరాటం వల్ల యాజమాన్యం దిగివచ్చి హై స్కిల్ ఉద్యోగులను ఔట్ సోర్సింగ్ ద్వారా నియామకాలను రద్దు చేసినట్లు జెట్టి శంకర్‌రావు తెలిపారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో పనచేయడానికి హై స్కిల్ ఉద్యోగు లు ఔట్ సోర్సింగ్ ద్వారా నియమించే యాజమాన్యం సర్క్యులర్‌పై యూనియన్ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. దీని వల్ల సింగరేణిలో ఉన్న ఉద్యోగులు నష్టపోతారని, అలాగే సింగరేణిలో ఔట్సోర్సింగ్ విధానం పెరిగిపోతుందని ఈ సర్కులర్‌ని వెంటనే రద్దు చేయాలని, ఖాళీలను సింగరేణి ఉద్యోగుల చేత భర్తీ చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. దీని పై సింగరేణి సిఎండి శ్రీధర్ తో కూడా పలుసార్లు చర్చించారని, జనక్ ప్రసాద్ కృషి ఫలితంగా యాజమాన్యం ఆ సర్క్యులర్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, ఈ విషయంపై సింగరేణిలో ఉన్న క్లారికల్ స్టాప్ జన ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

### ముస్కే సమ్మయ్య, సింగరేణి కాలరీస్ వర్కర్స్




### యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ

తమ పోరాటం వల్లనే దిగి వచ్చిన యాజమాన్యం, మినిస్ట్రీయల్ స్టాప్ అవుట్ సోర్సింగ్ విధానం రద్దు చేసిందని ముస్కె సమ్మయ్య పేర్కొన్నారు సింగరేణిలో మినిస్ట్రీయల్ స్టాప్( క్లరికల్) ను హైస్కిల్ వేతనంతో హైదరాబాదులోని సింగరేణి భవన్‌లో అవుట్సోర్సింగ్ పద్ధతిన నియమించడాన్ని వ్యతిరేకిస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకత్వాన ఈ నెల20న అన్ని గనులు, డిపార్మెంట్ల కార్యాలయ సిబ్బందితో నల్ల బ్యాడ్జీలు ధరించి, ఆందోళనలు జరిపి, యాజమాన్య చర్యలను నిరసిస్తూ సంబంధిత అధికారులకు మెమోరాండాలు ఇచ్చినట్లు తెలిపారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కు తెలిసిన వెంటనే యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఈ అవుట్ సోర్సింగ్ విధానాన్ని ఎట్టి పరిస్థితుల్లో జరగనీయబోమని సమయస్ఫూర్తిగా వ్యవహరించి వెంటనే పోరాటానికి పిలుపునిచ్చారన్నారు. 11 ఏరియాలలోని నాయకత్వాన్ని అలర్ట్ చేయడం ద్వారా వెంటనే సింగరేణిలోని అన్ని గనులు డిపార్మెంట్ల దగ్గర కార్యాలయ సిబ్బందితో ఈ కార్యక్రమం జరిపించడం మూలంగా సింగరేణి అంతటా దీనిపై చర్చ జరగడం, సంబంధిత యాజమాన్యానికి ఈ విషయం వెళ్లడం, మినిస్టీరియల్ స్టాఫ్‌లో, కార్మికులందరిలో ఈ విషయమై పెద్ద ఎత్తున చర్చ జరగడం మూలంగా యాజమాన్యం దిగివచ్చిందన్నారు. ఈ అనిశ్చితిని తొలగిస్తూ అవుట్సోర్సింగ్ విధానాన్ని ఆపు చేయడం జరిగిందన్నారు. కార్మిక వర్గ హక్కులు, సౌకర్యాలు ధ్యేయంగా, దశాబ్దాల ఉద్యమ చరిత్ర కలిగిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకత్వాన మి నిస్ట్రీయల్ స్టాఫ్, కార్మికులందరు విశ్వాసముంచి ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా అందరూ సమిష్టిగా నిలబడి పోరాడుతూ హక్కులు, సౌకర్యాలు దక్కించుకోవాలని పిలుపునిచ్చారు.

## రూ.50 కోట్లు మాంజూరు చేయాలి

- కేటీఆర్‌ను కోరిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని,సెప్టెంబర్ 24, (మనం న్యూస్): రామగుండం కార్పొరషన్‌కు మరో 50 కోట్ల రూపాయలను కేటాయించాలని ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ను ఆదివారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. అక్టోబర్ 1న రామగుండం నియోజకవర్గానికి కేటీఆర్ వస్తున్న సందర్భంగా ఐటీ, ఇండస్ట్రియల్ పార్క్,కుర్మి కుమ్మి భూముల పట్టాలు పంపిణి మంజూరు, కార్పొరేషన్‌కు 100 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయాలని కోరడం జరిగిందని. దానికి కేటీఆర్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే చందర్ తెలిపారు.



## దేశ కోసం ప్రాణాలర్పించిన అమవీరులను స్మరించుకోవాలి

- జిల్లా బిజెపి అధ్యక్షులు రఘునాథ్



మంచిర్యాల, సెప్టెంబర్ 24, (మనం న్యూస్): ప్రతి భారతీయుడు దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకోవాలని మంచిర్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రఘునాథ్ వెరవెల్లి పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఆదివారం మంచిర్యాల మున్సిపాలిటీ దొరగారిపల్లెలో నిర్వహించిన మేరా మిట్టి – మేరా దేశ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అమరులైన వీర జవాన్లు, పోలీసుల కోసం ఢిల్లీలో నూతనంగా నిర్మిస్తున్న స్మృతి వనం కోసం దేశ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి మట్టిని సేకరించాలని మోదీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మోదీ తలపెట్టిన ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా ప్రతి మండలం, అన్ని గ్రామాల నుంచి మట్టిని సేకరించి ఢిల్లీకి కి పంపించనున్నట్లు పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటంతో పాటు ఇతర ఎన్నో పోరాటాలో పాల్గొని వారి జీవితాలను దేశం కోసం త్యాగం చేసిన అమరులను, వారి కుటుంబాలను ప్రతి భారతీయుడు గుర్తు పెట్టుకోవాలన్నారు. మంచిర్యాల పట్టణం లోని 2వ వార్డు దొరగారి పల్లెలో ముందుగా నాయకులూ కార్యకర్తలు అక్కడి వేణుగోపాల స్వామి గుడిలో ప్రత్యేక పూజలు జరిపి అనంతరం మట్టి తవ్వి తీసి కలశంలో పెట్టారు. ఆ కలశాన్ని ఢిల్లీలో స్మృతి వనం కోసం పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర రావు, బోయిని హరికృష్ణ, పాలవెని మహేష్, బల్ల రవి, బండి మల్లికార్జున్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 29న విజయవాడలో జరిగే మహాధర్నాకు దళితులంతా పెద్ద సంఖ్యలో తరలి రావాలి



గోనెగండ్ల, సెప్టెంబర్ 24. (మనం న్యూస్) : కల్లబొల్లి మాటలు మాని నిరుపేదలైన దళితులకు రెండు ఎకరాల భూమి పంపిణీ చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన గోనెగండ్లలో ఆదివారం కెవిపిఎస్, వ్య.కా.సం ఆధ్వర్యంలో దేశంలో , రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా, దళితుల ఆత్మగౌరవం, ఉపాధి, సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పన, కాటికాపరులు, డప్పు, చర్మకారులు బతుకు భద్రతకై రాష్ట్రవ్యాప్తంగా దళిత రక్షణ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దళితులు ప్రజాస్వామిక వాదులు పాల్గొని జయప్రదం చేయాలని యాత్రలో పాల్గొన్న వక్తలు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రమైన గోనెగండ్లలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్ అధ్యక్షతన జరిగిన సభలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ బాబు, జిల్లా అధ్యక్షులు దేవ సహాయం, వ్య.కా.సం జిల్లా నాయకులు తిమ్మన్నలు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి పార్టీలు అనుసరిస్తున్న దళిత వ్యతిరేక విధానాల కు నిరసనగా ఈనెల 29వ తేదీన విజయవాడలో జరిగే మహాధర్నా కార్యక్రమానికి మండలంలోని దళితులంతా పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. అలాగే అంటరానితనాన్ని నిర్మూలించాలని, 41 సి ఆర్ పి సి బెయిల్ రద్దు చేయాలని, జస్టిస్ పున్నయ్య సిఫార్సులు అమలు చేయాలని, డప్పు కళా కారులకు, చర్మకారులకు 5000 పెన్షన్ మంజూరు చేయాలని, కాటి కాప రులను గుర్తించి, వారిని నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్‌కు, ఎస్సీ ఎస్టీ కా ర్పొరేషన్‌లకు నిధులు జనాభా ప్రాతిపదికన కేటాయించి వారి ప్రయోజనాల కోసం ఖర్చు పెట్టాలన్నారు. భూమిలేని నిరుపేద కుటుంబాలకు రెండు ఎకరాల భూమిని పంచి, దళితులను ఆర్థికంగా అభివద్ధి చేసే దిశ గా ప్రభుత్వాలు కషి చేయకుండా కల్లబొల్లి మాటలు చెప్పడం ఆపాలని, సంక్షేమ పథకాల అమలు చేయాలని డిమాండ్ చేశారు. భూమికోసం, భుక్తి కోసం, హక్కుల అమలు కోసం ఈ నెల 29న విజయవాడలో జరిగే మహా ధర్నాకు వ్యవసాయ కార్మికులు, డప్పు కళాకారులు, కాటికాపరులు, చర్మకారులతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు విజయమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి మామిడికాయల రాజు, డప్పు కళాకారుల సంఘం మండల అధ్యక్షులు మారేష్, మాజీ మండల కార్యదర్శి దేవదాస్, డప్పు కళాకారులు చిన్న దస్తగిరి, రంగన్న, చిన్న దేవన్న, నాగేష్, సంటేన్న, అధాము. కాటికాపర్ల సంఘం నాయకులు మల్లికార్జున, కన్నయ్య, చిన్నస్వామి, అరుణ్ రాజు ఏపీపీఎస్ మండల అధ్యక్షులు మాదన్న, మాల మహానాడు మండల అధ్యక్షులు సల్వాది మాదన్న తదితరులు పాల్గొన్నారు.

## కురువల ఐక్యత చాటుదాం

- శశికళ కృష్ణమోహన్



ఆస్పరి, సెప్టెంబర్ 24. మనం న్యూస్: రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలలో కురువల సత్తా చాటాలని బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్ శశికళ కృష్ణ మోహన్ అన్నారు. శనివారం ఆస్పరి సమీపంలోనే రామ తీర్థంలో ఏర్పాటుచేసిన కురువల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో దాదాపుగా 60 వేల ఓటరు జనాభా ఉన్న అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నమన్నారు. కురవలకు ప్రాధాన్యత ఇవ్వడంలో ప్రభుత్వం మరియు పార్టీలు నిర్లక్ష్యం వహించడం చాలా బాధాకరమని సమస్యలను అన్ని పార్టీల నాయకుల దష్టికి తీసుకెళ్లిన పెడచెవునా పడుతున్నారని అన్నారు. మదాసిమదారి కురువ ఎస్సి సర్టిఫికెట్లు జారీ చేయాలని బీరప్ప స్వామి పూజారులకు గౌరవ వేతనం ఇవ్వాలని, గొరవయ్యలకు కళాకారుల పింఛన్ వర్తింపజేయాలని, కులవత్తి గొర్రెల కాపరులకు ప్రమాద బీమా చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు ప్రాధాన్యత కలిపించి చట్టసభలోకి అవకాశం కల్పించాలని కోరారు. త్వరలో జరగబోయే ఆలూరు నియోజకవర్గంలో మదాసి మదారి కురువ మహా గర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలోనాయకులు పాల్గొన్నారు.

## గుంతలు తీశారు వదిలేశారు

- ప్రమాదాలకు నిలయంగా మారిన కే జి రోడ్డు
- ఆదివారం ప్రాణాపాయం నుండి బయటపడ్డ ఇద్దరు పిల్లలు



నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్ 24, (మనం న్యూస్) : కేజీ రోడ్డు విస్తరణ పనులు వేగంగా పూర్తి చేస్తామని అప్పుడు కాదు ఇప్పుడంటూ కాంట్రాక్టర్ అత్యుచ్ఛాహంతో రోడ్డు వెడల్పు కొరకు గుంతలు తవ్వారు. తవ్వి నెలరోజులు అవుతున్నప్పటికి ఇప్పటి వరకు పనులు పూర్తి చేయలేదు. కాంట్రాక్టర్ నీర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలు పోయే ప్రమాదం పొంచివుంది. ఆదివారం ఇద్దరు చిన్నారులు ఆ గుంతలో పడి ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. పట్టణంలోని కేజీ రహదారిలో రోడ్డు వెడల్పు కొరకు గుంతలు తవ్వారు. మున్నాళ్లకు వదిలేశారు. దీని వల్ల ప్రజలు, వాహన చోదకులు ఆ గుంతలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఆదివారం ఉదయం ఇద్దరు చిన్నారులు కేజి రహదారిలో రబ్బానీ కాంప్లెక్స్ సమీపంలో బైక్ పై వెళ్తుండగా ఎదురుగా అతివేగంగా వస్తున్న కారును తప్పించబోయి రోడ్డు వెడల్పు కొరకు తీసిన గుంతలో పడ్డారు. ఈ ప్రమాదంలో చిన్నారులకు ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు.

## శ్రీ మఠంలో కన్నడ సినీనటి హరి ప్రియ



మంత్రాలయం, సెప్టెంబర్ 24, (మనం న్యూస్ : మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం ఆదివారం కన్నడ ప్రముఖ సినీ నటి హరి ప్రియ దంపతులు మంత్రాలయం వచ్చారు. వారికి మఠం అధికారులు సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. ముందుగా వారు గ్రామ దేవత శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు శేష వస్త్రము, ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ధార్మిక సిబ్బంది వ్యాసరాజాచార్, బిందుమాధవాచార్, కుర్డి జయ తీర్థాచార్ పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలు పెట్టేలా ప్రోత్సహిస్తున్నాం : టిజి భరత్

కర్నూలు, సెప్టెంబర్ 24, (మనం న్యూస్) : కర్నూలులో మట్టి వినాయక విగ్రహాలు మాత్రమే పెట్టేలా ప్రజలను ప్రోత్సహిస్తున్నామని కర్నూలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ టిజి భరత్ అన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను ఆయన దర్శించుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా టిజి భరత్ మాట్లాడుతూ మట్టి వినాయకుడి విగ్రహాలు అంటే దేశ వ్యాప్తంగా మన కర్నూలు నగరమే గుర్తొచ్చేలా చేయాలన్నది తనకల అన్నారు. అందుకే తమ టీజీవీ సంస్థల తరుపున కర్నూలు నగరంలో 7200 మట్టి విగ్రహాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. దీంతో పాటు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 205 కి పైగా వినాయక విగ్రహాలకు రూ. 7500 చొప్పున ఒక్కో విగ్రహానికి విరాళం ఇచ్చానన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నగరంలోని పెద్ద మార్కెట్లో ఏర్పాటు చేసిన 56 అడుగుల మట్టి వినాయకుడి విగ్రహం నగరానికి ఎంతో ప్రత్యేకమన్నారు. అందుకే ఈ విగ్రహం ఏర్పాటు చేసిన లక్ష్మీ నరసింహ స్వామి వినాయక భక్త కమిటీకి తమ టీజీవి సంస్థల తరుపున రూ. 1 లక్ష విరాళం అందిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు కూడా మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని కోరారు. మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసే వారికి భవిష్యత్తులో తమ సంస్థల తరుపున విరాళం కూడా ఎక్కువగా అందజేసి ప్రోత్సహిస్తామని భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో వినాయక విగ్రహ కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## దామాషా పద్ధతిలో పార్టీలో టికెట్లు కేటాయించాలి

- ఎన్. వెంకట రామరాజు, రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య



మంత్రాలయం, సెప్టెంబర్ 24. మనం న్యూస్ : బ్రాహ్మణులు రాజకీయ రంగంలో ప్రాధాన్యత వహించాలని,వివిధ పార్టీలు దామాషా పద్ధతిలో రానున్న ఎన్నికల్లో ప్రాధాన్యతతో టికెట్లు కేటాయించాలని రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు ఎన్. వెంకట రామరాజు కోరారు. ఆదివారం స్థానిక చంద్రిక భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థుల ఆశిస్సులతో ఈ సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో అన్ని పార్టీల వారు దామాషా పద్ధతిలో బ్రాహ్మణ సామాజిక వర్గానికి టికెట్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని సంక్షేమ పథకాలతో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, రాష్ట్ర రాజధానిలో జిల్లా కేంద్రంలో బ్రాహ్మణ భవనం కోసం స్థలాలు కేటాయించి భవనాలు నిర్మించాలని. అన్ని జిల్లాల్లో ఉన్న బ్రాహ్మణులను సమస్యలు గుర్తించి కార్యవర్గంతో కలసి సహకారాలు అందించాలని, త్వరలో మహిళా విభాగం కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఆ సంఘం కార్య నిర్వాహక అధ్యక్షులు ప్రధాన ఇసుక పల్లి కామేశ్వర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గుడ్రదోన వాసుదేవరావు ,క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ కొత్తపల్లి అజయ్ కుమార్, న్యాయ విభాగ కన్వీనర్ నారాయణరావు, రాజకీయ వ్యవహారాల కన్వీనర్ పసుపుల మురళి కష్ణ, యువజన విభాగ అధ్యక్షులు వేదం హరిప్రసాద్, యువజన విభాగ ప్రధాన కార్యదర్శి మంకాల కష్ణ కాంత్ శర్మ, కర్నూలు జిల్లా అధ్యక్షులు కరణం వసంత్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి కష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి ఎంకె నాగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహిళా విభాగ కార్యవర్గ సభ్యులు, యువజన విభాగ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్షతోనే.. చంద్రబాబు అరెస్టు

- జైలులోచంద్రబాబుకు ప్రాణహాని ఉంది
- భవిష్యత్తును దష్టిలో ఉంచుకొని ఓటు వేయండి
- మాజీ కేంద్రమంత్రి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి





మంత్రాలయం, సెప్టెంబర్ 24. మనం న్యూస్ : రాజకీయ కక్షతోనే తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు జగన్ ప్రభుత్వం అరెస్టు చేయించిందని తెదేపా జాతీయ ఉపాధ్యక్షుడు మాజీ కేంద్రమంత్రి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పాలకుర్తి తిక్కా రెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన రిలే నిరాహార దీక్షకు కోట్ల పాల్గొని సంఘీభావం తెలిపారు. ముందుగా కురుబల ఆరాధ్య దైవమైన కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి,అక్కడ నుండి ర్యాలీతో దీక్ష శిబిరానికి చేరుకొని. దీక్షలో కూర్చున్న బాబుతో మేము అంటూ ఎత్తున తరలివచ్చిన కురుబ,కురుమలు నేతలకు మాజీ కేంద్రమంత్రి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి కతజ్ఞతలుతెలిపారు. అనంతరం మాట్లాడుతూ జగన్ పాలన వల్ల రాష్ట్రం సర్వనాశనం అయిందని, జగన్ జైలు జీవితం గడిపినందుకు ఆ మరకను చంద్రబాబుకు అంటించడానికే కుట్రపూరితంగా తప్పుడు కేసులు బనాయించి అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపారని మండిపడ్డారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నీచుడని అధికారం కోసం అయినవాళ్లను అంత మొందించడానికి కూడా వెనుకాడడని, జైలులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రాణహాని ఉందని వెంటనే విడుదల చేయాలన్నారు. చంద్రబాబు పరిశ్రమలు తీసుకువచ్చి రాష్ట్రాన్ని ఐటిగా మారిస్తే..! జగన్ మాత్రం సహజ వనరులను దోపిడి చేసి రాష్ట్రాన్ని లూటీ చేశారని ఎద్దేవా చేశారు. జగన్ చిన్నాన్న మాజీ మంత్రి, వై.యస్. వివేకానంద రెడ్డి హత్య కేసులో.. ఏ 8 గా ముద్దాయిగా ఉన్న కడప ఎంపీ వై.ఎస్. అవినాష్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేయడానికి వస్తే కర్నూలులో పోలీసు బలగాలు అడ్డుకున్నారని, జగన్ చట్టాన్ని తన చుట్టంగా మార్చుకున్నారని పోలీసు వ్యవస్థ జగన్ సర్కార్‌కు దాసోహంగా మారిందని ఆవేదన చెందారు. చంద్రబాబుకు హాని జరిగితే జగన్ బాధ్యత వహించక తప్పదని హెచ్చరించారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా మూడు ముక్కలుగా విభజించి పిచ్చి తుగ్లక్ పాలన కొనసాగిస్తున్నాడని మండిపడ్డారు.కర్నూలు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్ట్ లైన వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ కుడి కాలువ, ఎల్.ఎల్.సి అండర్ గ్రౌండ్ పైప్ లైన్ పనులను వెంటనే ప్రారంభించి రైతులను ఆదుకోవాలని కోరారు.2024 ఎన్నికల్లో పసుపు జెండా ఎగురవేయడం ఖాయమని, టిడిపి కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని భరోసానిచ్చారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీల కురాలు శివ బాల, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస రెడ్డి, రైతు సంఘ ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, మండల అధ్యక్షులు పన్నాగ వెంకటేష్, స్వామి ఎమ్మిగనూరు నియోజకవర్గం టిడిపి నేతలు ఆరవీటి సుధాకర్ శెట్టి, కదిరి కోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.అల్తాఫ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, మంత్రాలయం టిడిపి నాయకులు అశోక్ రెడ్డి మాలపల్లి చావిడి వెంకటేష్ , అమర్నాథ్ రెడ్డి కష్ణ మోహన్ రెడ్డి, విజయరామరెడ్డి వట్టప్ప నరసింహ, కౌతాళం మండల నాయకులు, నందవరం మండలం టిడిపి నాయకులు ముగతి వీరారెడ్డి, ఎ టమ్మిగనూరు మండలం టిడిపి నాయకులు కె. తిమ్మాపురం కుర్మన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో నిమజ్జనోత్సవాన్ని జరుపుకోవాలి

- ప్రజలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సజన విజ్ఞప్తి



కర్నూలు, సెప్టెంబర్ 24, (మనం న్యూస్ ) : ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనోత్సవాన్ని జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 26 వ తేదిన జరిగే వినాయక నిమజ్జనం సందర్భంగా జిల్లా ఎస్పీ కష్ణ కాంత్‌తో కలిసి రాంభొట్ల దేవాలయము, వినాయక ఘాట్, జొహరాపురం సమీపంలో కేసీ కెనాల్ గేట్‌లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిమజ్జనోత్సవం సజావుగా జరిగేలా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనోత్సవాన్ని జరుపుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం నీటి ఎద్దడి ఉండడం వల్ల కేసి కెనాల్‌లో దాదాపు 8 అడుగుల నీరు ఉండేలా నీటిని వదులుతున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. మొదటగా రామ్ బొట్ల దేవాలయంలో ప్రతిష్టించిన విగ్రహాన్ని, ఓల్డ్ టౌన్ నుండి వినాయక. విగ్రహాలు వచ్చే రహదారిని పరిశీలించారు. రహదారి పొడవున ఉన్న అడ్డంకులన్నీ తొలగిస్తూ కావలసిన విధంగా లైట్లు, త్రాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసుకుంటూ క్రేన్ల సహాయంతో నిమజ్జన కార్యక్రమము వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. మత్స్య శాఖకు సంబంధించి 120 మంది గజ ఈతగాళ్ళను, లైఫ్ జాకెట్ లను ఘాట్ వద్ద ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా మత్స్య శాఖ అధికారిని ఆదేశించారు. కేసి కెనాల్ లో నీటిని 8 అడుగులు ఉండేలా, జొహరాపురం దగ్గర ఉన్న కేసి కెనాల్ గేట్లను మూసి వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ ఎస్ ఈ నిఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, నగర మేయర్ బి వై రామయ్య, కర్నూలు ఆర్డీవో హరి ప్రసాద్, ఇరిగేషన్ ఎస్ ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, ఆర్ అండ్ బి, ఫిషరీస్ , తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

- వాల్మీకి యువసేన వ్యవస్థాపకులు వినోద్ కుమార్



క్రిష్ణగిరి, సెప్టెంబర్ 24, మనం న్యూస్: వాల్మీకులను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించా ల్సిందే అని వాల్మీకి యువ సేన వ్యవస్థాపకులు వినోద్ కుమార్అన్నారు. మండల కేంద్రమైన క్రిష్ణగిరి పట్టణంలోఆదివారంగ్రామాల వారీగా వాల్మీకి యువ సేన వ్యవస్థాపకుడు వినోద్ కుమార్ఆధ్వర్యంలో నూతన కమిటీలు ఏర్పాటు చేశారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలోఅయన మాట్లాడుతూ ఎటువంటి కులవత్తి లేని వాల్మీకులకు ఎస్టి దా ఇవ్వాలని అన్నారు. వాల్మీకుల ఉద్యమాన్ని గ్రామస్థాయి నుంచి ఉధతం చేయుట కు గ్రామాల వారిగా గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే కర్నూలు జిల్లా, క్రిష్ణగిరి మండలం, కోయిలకొండ చిట్యాల గ్రామాలలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేసమని తెలిపారు.ఏపీలో ఏక సభ్య కమిషన్ ఆధారంగా వాల్మీకుల విధివిధానాలు తెలుసుకొని ఏపీ ప్రభు త్వం అసెంబ్లీలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చే రుస్తూ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన జగన్ సర్కార్ పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న నేటికీ జగన్ సర్కార్ కేంద్ర ప్రభుత్వంపై ఎటువంటి ఒత్తిడి తీసుకురావడం లేదుఅని మం డిపడ్డారు. నిమ్మకు నీరెక్కినట్లుగా వైసీపీ ప్ర భుత్వంవ్య వహరిస్తుంది అన్నారు.ఇలానే కొనసాగితే గతంలో టిడిపి ప్రభుత్వం కు పట్టిన గతే వైసీపీ ప్రభుత్వానికి పడు తుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వంపై వైసీపీ ప్రభు త్వం ఒత్తిడి తెచ్చి పార్లమెంటులో వాల్మీకుల ఎస్టీ బిల్లు ఆ మోదం పొందే విధంగా కషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో వాల్మీకి యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు శేష శ్రీ నివాసులు, రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు, కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు రంగనాయకులు, కష్ణగిరి మండల నాయకులు, కోయిలకొండ, చిట్యాల వాల్మీకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేషనల్ హైవే రోడ్డు కాంట్రాక్టర్లపైన కలెక్టర్ చర్యలు తీసుకోవాలి



జూపాడుబంగ్లా, సెప్టెంబర్ 24, (మనం న్యూస్) : నందికొట్కూరు నియోజకవర్గంలోని జూపాడుబంగ్లా మండలం నందలి తర్తూరు గ్రామ పొలిమేరలో మొక్కజొన్న పంటను నేషనల్ హైవే అధికారులు పంట చేతికి వచ్చే సమయంలో ఉదయం 5 గంటల సమయంలో కే జెసిబి లతో పంటను చెడగొట్టడం జరిగింది విషయం తెలుసుకున్న రైతులు ఆందోళనకు దిగడంతో వామపక్ష రైతు సంఘాల నాయకులు రైతులతో కలిసి జెసిబిలను అడ్డుకోవడం జరిగింది ఈ సందర్భంగా అఖిల భారత కిసాన్ మహాసభ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు పిక్కిలి వెంకటేశ్వర్లు ఫకీర్ సాహెబ్ బి రాజు మాట్లాడుతూ ఇప్పటికే రైతులు అరకొర వర్షాలతో పంటటలను సాగు చేశారని పంటలు చేతికొచ్చే సమయంలో రైతులకు కౌలు రైతులకు ఎలాంటి సమాచారం లేకుండా నోటీసులు ఇవ్వకుండా పంటలు చెడగొట్టడం బాధాకరమన్నారు తక్షణమే నేషనల్ హైవే అధికారులు కాంట్రాక్టర్ పై న జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ మధ్యకాలంలోనే నందికొట్కూరు మండలంలోని రైతులు నేషనల్ హైవే కాంట్రాక్టర్లు అడ్డుకున్నారని ఆర్డీవో నష్టపరిహారం ఇప్పిస్తానని హామీ ఇచ్చి పంట కోత కోసే వరకు నిలుపుదల చేస్తామని చెప్పారన్నారు కానీ కాంట్రాక్టర్లు దుర్మార్గంగా రైతుల పంటలను నాశనం చేయడంతో ఒక ఎకరాకు పెట్టుబడి 20 వేల రూపాయలు ఖర్చు వస్తుందని గుత్తా 15వేల రూపాయలు తీసుకొని మొత్తంగా 50 వేల రూపాయలు ప్రైవేట్ అప్పులు తెచ్చి ఖర్చు చేయడం జరిగిందన్నారు వారి పరిస్థితి భార్యల తాళిబొట్టు తాకట్టుపెట్టి అప్పులు తెచ్చి పెట్టారన్నారు ఇలాంటి పరిస్థితుల్లో రైతులు కౌలు రైతుల ను ప్రభుత్వము ఆదుకోకపోతే వారికి ఆత్మహత్యలు తప్పు అన్నారు జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే స్పందించి పంట కోసే వరకు హైవే రోడ్డును నిలుపుదల చేయాలని కోరారు లేకపోతే రైతులకు కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గోపాలకష్ణ నందికొట్కూరు రైతు సంఘం ఉపాధ్యక్షులు మాసూంబాబు రైతులు మధు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు ప్రజల సుఖశాంతులే పొంగులేటి లక్ష్యం

- పొంగులేటి ప్రసాద్ రెడ్డి, చావా శివరామకృష్ణ

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 24, (మనం న్యూస్): పాలేరు ప్రజల సుఖశాంతులే పొంగులేటి లక్ష్యమని పొంగులేటి ప్రసాద్ రెడ్డి, చావా శివరామకృష్ణ పేర్కొన్నారు. పాలేరు ప్రజలు సుఖశాంతులు ఆయు రారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని మండల పరిధిలోని కొక్కిరేణి ఎర్రగడ్డ గోపాలపురం తిమ్మక్కపేట తెట్టెలపాడు పిండిప్రోలు తిరుమలాయ పాలెం గ్రామాల్లో గణేష్ విగ్రహ ఉత్స కమిటీలకు పూజా సామాగ్రి కోసం 5000 రూపాయలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సాయం అందించారు. మొదట కొక్కిరేణి స్టేజి వద్ద శీనన్న అభిమానులు పెద్ద ఎత్తున వారికి ఘన స్వాగతం పలికారు. సుమారు 200 బైకులతో ర్యాలీ నిర్వ హించారు. మొదట గ్రామంలో గణేశుడికి పొంగులేటి ప్రసాద్ రెడ్డి, చావా శివరామకృష్ణ. రామ సహాయం నరేష్ రెడ్డి. బెల్లం శ్రీనివాస్ పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాలేరు ప్రజల కష్టాలు తొలగిపోవాలని, ప్రజలంతా సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణేష్‌ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయబోతున్నారన్న సమాచారంతో శీనన్న అభిమానులు పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంకో రెండు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నందున పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నుండి పోటీ చేస్తారని అభిమానులు ఎంతో ఉత్సాహంతో భారీ ఎత్తున ప్రజలు పార్టీలకు అతీతంగా గణేష్ పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రామ సహాయం మహేష్ రెడ్డి జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ మాజీ వైస్ ఎంపీపీ చామకూరి సురేందర్ ఎర్రగడ్డ సర్పంచ్ గడ్డి కొప్పుల రాజు తిమ్మక్కపేట సర్పంచ్ చుంచు రాములు తిమ్మకపేట మాజీ సర్పంచ్ సంద్ర వెంకటేశ్వర్లు పిండిప్రోలు మాజీ సర్పంచ్ తాతా బిక్షమయ్య కర్నాటి శ్రీనివాసరావు బత్తుల రవికుమార్ మట్టపల్లి చంద్రారెడ్డి యన్నం సుధాకర్ రెడ్డి జాల కిరణ్ పోట్ల వరప్రసాద్ వా లూరు సత్యనారాయణ పత్తి నాగేశ్వరరావు గడ్డి కొప్పుల వినోద్ ఆలస్యం నరేందర్ యరగాని లాలయ్య వడ్డే హరీష్ దొడ్డ గురవయ్య చామకూరి శ్రీనివాస్ రావూరి యాకూబ్ రావు కొలిచలం వెంకటేశ్వర్లు గుగులోత్ వీరన్న పుసులూరి సురేష్ టెంకటి నాగేశ్వరరావు చామకూరి నరసయ్య చల్లా వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.





## ఆదర్శనగర్ గణపతి నవరాత్రి ఉత్సవాలలో మహా అన్నదానం



మణుగూరు, సెప్టెంబర్ 24, (మనం న్యూస్) : మణుగూరు మండలం ఆదర్శనగర్ నందు నవరాత్రి ఉత్సవాలను భాగంగా శ్రీ విజయ విఘ్నేశ్వర ఆదివారం నాడు కళ్యాణం జరిపించి అనంతరం మహా అన్నదానం కార్యక్రమం దిగ్విజయంగా జరిపారు. మణుగూరు నందు వందల కొద్ది విగ్రహాలు నెలకొన్నా మణుగూరు ఆదర్శనగర్ నందు నిర్వహించే విజయ విఘ్నేశ్వర స్వామి వారి నవరాత్రి ఉత్సవాలకు మంచి పేరుగాంచింది. 24 సంవత్సరాలుగా జరుపుతున్న ఈ గణపతి ఉత్సవాలను ఆదర్శనగర్ కమిటీ సభ్యులు ఇంకా కాలనీవాసులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ ఆదర్శనగర్ నందు నిర్వహిస్తున్న గణపతి ఉత్సవాలు మణుగూరు మొత్తం ఎన్ని భారీ సెట్టింగ్తో అబ్బురపరిచే విధంగా వివిధ రకాల సెట్టింగ్స్ తో భక్తులను మహిళలను అబ్బురపరిచే విధంగా ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా జరిగే ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆదర్శనగర్ ఉత్సవ కమిటీ సభ్యులు ఎంతో ఉత్సాహంగా జరుపుతారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ నగర్ కమిటీ సభ్యులు కరియావుల శ్రవణ్ కుమార్, జాగిరపు కిషోర్ కుమార్, సాధం రమణ, యస్ సాయి చరణ్, జాగిరపు చంద్రశేఖర్, బుర్ర దుర్గా ప్రసాద్, పాల శ్రీధర్,ఎస్కె స్టాలిన్, డి రాధాకృష్ణ, బి నరేష్ ఇంకా కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## చరణ్‌పై అక్రమ కేసు అరెస్ట్‌ను నిరసిస్తున్నాం

- సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు

ఖమ్మం, సెప్టెంబర్ 24, (మనం న్యూస్): గొత్తికోయల సమస్యలపై సోమవారం భద్రాచలంలో నిర్వహించనున్న సిపిఐ ఎంఎల్ ప్రజాపందా ప్రదర్శన కార్యక్రమ ప్రచారాన్ని చేస్తూ కరపత్రాలు పంచుతున్న తమ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్‌ను చర్ల పోలీసులు అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నట్లు సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పేర్కొన్నారు. గొత్తికోయలను పౌరులుగా గుర్తించాలని, వారికి పోడు హక్కులతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శన చేయనున్న నేపథ్యంలో అక్ర మంగా కేసు బనాయించి అరెస్ట్ చేయడాన్ని ఖండించారు. కావాలనే బాంబులు, ఏదో వస్తువులు పోలీస్ లే తెచ్చిపెట్టి మావోయిస్ట్ అని అబద్ధపు కేసు నమోదు చేసి జైల్‌కు పంపించడం సరైంది కాదని పే ర్కొన్నారు. డివిజన్ కార్యదర్శినే ఇలా చేస్తే ఇక సామాన్యులపై మో పే కేసులు ఎంత బోగస్ వో అర్థమవుతుందని తెలిపారు. ఇటీవల వరద బాధితుల, చర్ల మండలం సమస్యలపై, ఇసుక మాఫియాపై చరణ్ పోరాటాలు జరిపారని, పోలీసులు ఆ కక్ష్య తోనే ఈ అక్రమ కేసు నమోదు చేశారని, వెంటనే దీనిని ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు.

## నేటి నుండి నవభారత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో 108 కలశ అభిషేకం



పాల్వంచ, సెప్టెంబర్ 24, (మనం న్యూస్): శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం నుండి ఈ నెల 26 మంగళవారం వరకు 108 కలశ అభిషేకం నిర్వహించనున్నారు. ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. 25న 8:30 నుంచి 108 కలశ అభిషేకం విశేష తీర్థప్రసాద నివేదన తీర్థ గోష్టి, సాయంత్రం 6:00 నుండి స్వామివారి ఊంజల్ సేవ ఉంటుంది. 26న ఉదయం 9 గంటల నుండి వెంకటేశ్వర తిరునక్షత్ర లక్ష్య తులసి పుష్పార్చన విశేష ప్రసాద నివేదన పండితులకు సన్మానం ఉంటుంది. అదే రోజు సాయంత్రం 5:30 గంటలకు శ్రీ శ్రీ దేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారికి కల్యాణ మహోత్సవము ఉత్సవం సమాప్తమవుతుందని ఆలయ ప్రధాన అర్చకులు ఎన్ శేషాచార్యలు తెలిపారు.

## ఉన్నం వెంకమ్మకి కాంగ్రెస్ నాయకుల నివాళి



తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 24, (మనం న్యూస్) : పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం గోపాలపురం గ్రామంలో మరణించిన ఉన్నం వెంకమ్మ పార్థివ దేహానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, టీపీసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# గుణాధీశాయ నమోస్తుతే

- కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- కూసుమంచి మండలంలో పర్యటన
- వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు

కూసుమంచి, సెప్టెంబర్ 24, (మనం న్యూస్): ఏకదంతాయ. వక్రతుండాయ. గౌరీతనయాయ వినాయకుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలందరినీ సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో సస్యశ్యామలం కావాలని కోరుకుంటూ గణనాథునికి తెలంగాణ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నాయకన్ గూడెం, కూసుమంచి, పాలేరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను సందర్శించారు. ప్రత్యేక పూజలు చేశారు. విరాళాలను కానుకగా సమర్పించారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు పొంగులేటిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మట్టె గురవయ్య, సర్పంచ్‌లు చందా మోహన్, సూర్యనారాయణ రెడ్డి, భూపాల్ రెడ్డి, కిరణ్, భద్రం, మైపాల్, భద్రం, మదాసు ఉపేందర్, వెంకట్ రెడ్డి, లింగారెడ్డి, సుధాకర్ రెడ్డి, బజ్జూరి వెంకట్ రెడ్డి, జీవన్ రెడ్డి, బీష్మాచారి, సత్యనారాయణ, కేశవరెడ్డి, పందిరి సత్యనారాయణ రెడ్డి, ఎందుర్తి వెంకట్ రెడ్డి, సైదానాయక్, వీర్యా నాయక్, మల్సూర్, చందర్, పుల్లారెడ్డి, సుధీర్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, వీరన్న, గంగయ్య తదితరులు ఉన్నారు.





## అత్యంత భక్తి శ్రద్ధలతో గణపతి కుంకుమ పూజ

- ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ నాయకులు బట్ట విజయగాంధీ

మణుగూరు, సెప్టెంబర్ 24, (మనం న్యూస్): మణుగూరు సుందరయ్య నగర్ నందు గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కుంకుమ పూజా కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో కుంకుమపువ్వు కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ పాల్గొన్న భక్తులందరూ వరసిద్ధి వినాయకుడి అనుగ్రహం కృపా కటాక్షాలు కలగాలని కోరుకున్నారు. విగ్రహ దాత శ్రీకాంత్ వారు దంపతులు పూజా కార్యక్రమం పాల్గొని అత్యంత వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నాయకులు బట్ట విజయ గాంధీ హాజరై పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చెన్నుపాటి హరిబాబు ఎడారి శ్రీను అక్కినపల్లి సత్యనారాయణ చక్రధర్ బంటి రాజు శివ నాగరాజు భాస్కర్ అశోక్ మాధవి రమ సాయి కృష్ణ నగేష్ వెంకటేశ్వర్లు గిరి సంతు చక్రధర్ ప్రసాదు రాజేష్ మున్నా బబ్బు రవి రంజిత్ ఎడారి ఉదయ్ కిరణ్ ధర్మతేజ మహేష్ మాధవి రమప్రసాద్ మాధవి రమ భాగ్యశ్రీ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



## వర్షిత జ్యువెలరీ మార్ట్ ఆధ్వర్యంలో వరసిద్ధివినాయక ఉత్సవాలు



కల్లూరు, సెప్టెంబర్ 24, (మనం న్యూస్): పట్టణంలో వర్షిత జ్యువెలరీ మార్ట్ యజమాని లంక అప్పలనాయుడు స్వగృహం నందు గణనాదుని నవరాత్రుల ఉత్సవ సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలకు భక్తులను ఆకట్టుకుంటూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సిద్ధి, బుద్ధి, సమేత వరసిద్ధి వినాయక స్వామివారికి కళ్యాణ మహోత్సవ వేడుకలు, హరిహర సుత అయ్యప్ప భజన పూజ కార్యక్రమాలు ప్రత్యేకంగా చేయించిన నైవేద్యాలు భక్తిశ్రద్ధలతో కుటుంబ సమేతంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. మహాగణపతి అనుగ్రహానికి ప్రతిరోజు లక్ష్మీ గణపతి హోమం కార్యక్రమాలు, హనుమాన్ చాలీసా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సమస్త భక్తకోటి జనాలు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని లోక కళ్యాణార్థం పూజ కార్యక్రమలు నిర్వహిస్తున్నానని వర్షిత జువెలరీ మార్ట్ యజమాని లంక అప్పలనాయుడు, సత్యవతి దంపతులు, వారి కుమారులు హేమ వర్షిణి, అన్వేష్ తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో మహాగణపతి భక్తులు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

## చెవిలో పువ్వులతోటి అంగన్‌వాడీల వినూత్న నిరసన

చర్ల, సెప్టెంబర్ 24, (మనం న్యూస్): అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు చేస్తున్న నిరవధిక సమ్మెపై మంత్రి సత్యవతి రాథోడ్ అబద్ధాలతోటి గారడి చేస్తున్నారంటూ చెవుల్లో పువ్వులు పెట్టుకుని ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎం. విజయశీల, సిఐటియు మండల కన్వీనర్ పాయం రాధాకుమారి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా జీతాలు పెంచామని మంత్రి సత్యవతి రాథోడ్ అబద్ధాలు చెబుతున్నారని, దేశంలో అనేక రాష్ట్రాల్లో తెలంగాణలో ఇచ్చే జీతం కంటే ఎక్కువ జీతం, సౌకర్యాలు హక్కులు అంగన్వాడీ సిబ్బందికి ఉన్నాయని వారన్నారు. ఈ విషయంలో బహిరంగ చర్చకు ఐసిడిఎస్ మంత్రి సిద్ధమేనా అని సవాల్ విసిరారు. సుప్రీంకోర్టు తీర్పుని అమలు చేయమని పోరాడుతుంటే దాని గురించి ప్రస్తావించకుండా ప్రభుత్వం సమస్యలను పక్కదారి పట్టిస్తుందని విమర్శించారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకూ పోరాటం ఆగదని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకులు, కృష్ణవేణి స్వరూప, విజయలక్ష్మి, త్రివేణి, భారతి, అనురాధ, సత్యవతి శోభారాణి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.




## నామ వెంకట్రావమ్మకు టిడిపి నాయకుల నివాళి



తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 24, (మనం న్యూస్): తిరుమలాయపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నామ ప్రసాద్ మాతృమూర్తి వెంకట్రావమ్మకు టిడిపి నాయకులు నివాళులర్పించారు. ఆమె దశ దిన కర్మకు హాజరైన ఖమ్మం పార్లమెంటు అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం వెంకట్రావమ్మ చిత్రపటానికి పూలమల వేసి ఘనంగా నివాళులర్పించారు. వీరి వెంట పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ కొండబాల కరుణాకర్, నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు అరెకట్ల కొండలరావు, చేతుల నాగేశ్వరరావు, మల్లెంపాటి అప్పారావు, నల్లమాస మల్లయ్య, ఇస్లావత్ ప్రసాద్, కొప్పుల వెంకట్రావు, మల్లీడి రమేష్ కొలిశెట్టి భిక్షం కన్నేటి పృధ్వీ, ఉయ్యాల ఉపేందర్, జక్కంపూడి రామానుజం మండల నాయకులు ఉన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీ వద్ద అన్నదానం



ఖమ్మం, సెప్టెంబర్ 24, (మనం న్యూస్): గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సైదులు కరాటే స్కూల్ వారి ఆధ్వర్యంలో స్థానిక గాంధీనగర్ గణేష్ ఉత్సవ కమిటీ వద్ద ఏర్పాటు చేసిన గణేషుని మండపం వద్ద భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ కంటెస్ట్ అభ్యర్థి దేవకి వాసుదేవరావు పాల్గొన్నారు. మండపంలో ఉన్న గణేష్‌ని దర్శించుకుని సిరి సంపదలతో, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజలందరూ బాగుండాలని వేడుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రముఖ వైద్యులు శీలం పాపారావు, ఈదుల వీరభద్రం - జ్యోతి, గడ్డం పుల్లారావు, భవాని, తూముల రవి - పద్మావతి, దేవకి వాసుదేవరావులకు నిర్వాహకులు గోపతి సైదులు కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సఫియా, ఆర్.ఎం.పి డాక్టర్ చిన్ని, అజయ్ భావనాసి, శశి పవన్, కమిటీ సభ్యులు అన్వర్, మున్నా, సమీర్, లాలు, గౌస్య, సఫియా, రజియా, సమీనా, విగ్నేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రీడల ముగింపు వేడుకలు



ఖమ్మం, సెప్టెంబర్ 24, (మనం న్యూస్): ఖమ్మంలోని బ్లూమింగ్ మైండ్స్ పాఠశాల ఆవరణలో మూడు రోజులుగా జరుగుతున్న ఖమ్మం నగర నార్త్‌జోన్ క్రీడలు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిఇబి సెక్రటరీ నారాయణ హాజరై మాట్లాడుతూ క్రీడలతో మనిషి మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. క్రీడలతో సమైఖ్య భావన పెంపొందుతుందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందచేశారు. అండర్-14 విభాగంలో కబడ్డీ బాలురు జిహెచ్ఎస్ ఎన్ఎస్‌సి కాలనీ ప్రథమ బహుమతిని గెలుచుకుంది. అండర్-17 విభాగంలో నిర్మల్ హృదయ్, బాలికలు అండర్-14 కబడ్డీలో జిహెచ్ఎస్ ఎన్ఎస్‌సి కాలనీ ప్రథమంగా నిలిచారు. ఖోఖో జూనియర్, బ్లూమింగ్ మైండ్స్, వాలీబాల్ జూనియర్‌లో గోర్కి పబ్లిక్ స్కూల్, త్రోబాల్ జూనియర్‌లో గోర్కి పబ్లిక్ స్కూల్ మొత్తంగా ఓవరాల్ చాంపియన్‌గా గోర్కి పబ్లిక్ స్కూల్ నిలిచింది. ఈ క్రీడలకు కన్వీనర్‌గా ఎం.శంకర్‌రావు, కార్యదర్శి కె.కృష్ణమూర్తి వ్యవహరించారు. వేదిక అవకాశం కల్పించిన బ్లూమింగ్ మైండ్ అధినేత పైడిమర్రి అశోకరెడ్డి, ప్రిన్సిపాల్ వి.కిరణ్‌కుమార్, పిఇటిలు కృష్ణయ్య, సంపత్‌కుమార్, బాబూరావు, మహేష్‌కు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఆయా పాఠశాల బాలబాలికలు, ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా ఇందులో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి వేముల

బాల్కొండ, సెప్టెంబర్ 24. (మనం న్యూస్): బాల్కొండ మండల కేంద్రంలో 1.90 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రెసిడెన్షియల్, ఆఫీస్‌లను ప్రారంభించి మంత్రి దంపతులు సతీసమేతంగా శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం క్యాంపు కార్యాలయం బయట చేపట్టవలసిన పనులపై ఆర్ అండ్ బి అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ సీఎం కేసిఆర్ మదిలోంచి పుట్టిన వినూత్న ఆలోచన అన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా ఎమ్మెల్యేలకు ఇలాంటి క్యాంపు కార్యాలయాలు లేవని ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే అన్ని నియోజకవర్గాల్లో సీఎం కేసిఆర్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లు ఏర్పాటు చేశారన్నారు. కార్యాలయం అనేది లేక ప్రజల సమస్యలపై గెస్ట్ హౌస్ లల్లో మీటింగ్ పెట్టుకునే దుస్థితి ఉండేదని, అట్లాంటి సమస్యలు అన్ని దృష్టిలో పెట్టు



కొని అన్ని సౌకర్యాలతో కింద గ్రౌండ్ ఫ్లోర్ ఆఫీస్,మీద ఫస్ట్ ఫ్లోర్ రెసిడెన్స్, సెక్యూరిటీ స్టాఫ్ రూమ్స్ కూడిన అధునాతన భవనాన్ని నిర్మించామన్నారు. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ స్థల ఫైనలైజ్ విషయంలో కాస్త ఆలస్యమైందని కానీ చక్కని వాస్తుతో,తూర్పు ముఖంగా బిల్డింగ్ నిర్మించామని వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలకు ఈ క్యాంపు కార్యాలయం నుండి



పరిపాలన మరింత చేరువై, మంచి సేవలు అందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, కోటపాటి నర్సింహ నాయుడు, ఆర్డీవో వినోద్, నిజామాబాద్ ఆర్ అండ్ బిఎస్ఇ రాజేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ ఆర్డీవో వినోద్, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మెకు వినయ్‌రెడ్డి సంఘీభావం



ఆర్మూర్, సెప్టెంబర్ 24. (మనం న్యూస్): గత 14 రోజులుగా నిర్వహిస్తోన్న అంగన్వాడీ టీచర్ల సమ్మెకు కాంగ్రెస్ నాయకులు ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఆదివారం సమ్మె శిబిరాన్ని సందర్శించిన ఆయన అంగన్‌వాడీల సమ్మెకు మద్ధతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఏ ఉద్యోగి కూడా సంతోషంగా లేరన్నారు. గత ప్రభుత్వాలు ఉన్నప్పుడు నెలసరి జీతాలు మొదటి తేదీనే వచ్చేవని ఇప్పుడున్న ప్రభుత్వంలో 15వ తారీకు వచ్చిన నెలసరి జీతాలు ప్రభుత్వ ఉద్యోగులకు రావడంలేదన్నారు. 14 రోజులుగా అంగన్వాడీ టీచర్లు సమ్మె చేపడుతున్న ప్రభుత్వం, మంత్రి సత్యవతి రాథోడ్ పట్టించుకోవడంలేదన్నారు. అంగన్వాడీ టీచర్ల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, వెంటనే అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వం చర్చలకు పిలిచి వారి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రచార కమిటీ మెంబర్ కోల వెంకటేష్, పట్టణ అధ్యక్షులు సాయిబాబాగౌడ్, బాల్ కిషన్, రవి కాంత్ రెడ్డి, బట్టు శంకర్, పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో శ్రీ లక్ష్మి గణపతి హోమం



ఎల్బీనగర్, సెప్టెంబర్ 24. (మనం న్యూస్): వనస్థలిపురం ప్రశాంత్ నగర్ శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో శ్రీ మహా గణపతి నవరాత్రోత్సవములలో భాగంగా ఆదివారము రోజున శ్రీ లక్ష్మి గణపతి హోమం నిర్వహించి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, వనస్థలిపురం, హస్తినాపురం కార్పొరేటర్లు రాగుల వెంకటేశ్వర రెడ్డి, సుజాత నాయక్ వినాయక లక్ష్మి హోమం పూజలో పాల్గొని, అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ కనక దుర్గ దేవాలయం చైర్మన్ సంరెడ్డి భుజంగా రెడ్డి, గోపిరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, పద్మ రెడ్డి, చిలక మధు, లాస్య, పద్మజ, మానస, జీవిత జానకిరామ్, కృష్ణా రెడ్డి, సతీష్, వీరేశం, విమల, అరుణ, సుగుణ పాల్గొన్నారు.

# విద్యారంగానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

- సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఘనమైనది
- తాండూరులో రూ.25 కోట్లతో నర్సింగ్ కాలేజీ
- పీఆర్టీయూటీఎస్ భవనం ఏర్పాటుకు కృషి
- సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

తాండూర్, సెప్టెంబర్ 24. మనం న్యూస్ : తాండూరు నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశానని స్థానిక ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు హైదరాబాద్ రోడ్డు మార్గంలోని జీపీఆర్ గార్డెన్లో పీఆర్టీయూటీఎస్ వికారాబాద్ జిల్లా యూనియన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యారంగానికి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తాండూరు ప్రాంతంలో ఉన్నత విద్యకోసం వికారాబాద్ వెళ్లాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం తెలంగాణలో గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూలు, కాలేజీలు మంజూరు అయ్యాయని గుర్తుచేశారు. అదేవిధంగా తాండూరులో రూ.25 కోట్లతో నర్సింగ్ కాలేజీ మంజూరుకు కృషి చేయడం జరిగిందన్నారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలక




మన్నారు. తన తల్లి కూడా టీచర్ కావడంతో ఉపాధ్యాయుల కష్టాలు తనకు తెలుసన్నారు. అమ్మ చేతుల మీదుగా ఎదిగినందుకు తనలో ఎథిక్స్, మోరల్స్ అలాగే ఉన్నాయన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. త్వరలోనే తాండూరులో పీఆర్టీయూటీఎస్ భవన నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా తాండూరు నియోజకవర్గంలో 25 ఏండ్ల సర్వీసు పూర్తి చేసుకున్న దాదాపు 129 మంది ఉపాధ్యాయులను ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు కడియాల చంద్రశేఖర్, కార్యదర్శి అమర్‌నాథ్, గౌరవాధ్యక్షులు వెంకట్ రామిరెడ్డి, మాజీ అధ్యక్షులు చెన్నకేశవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, మాజీ రాష్ట్ర కార్యదర్శి పూల రవీందర్, పట్టణం, మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ ప్రాంతాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అరవింద్ శర్మ



ఎల్బీనగర్, సెప్టెంబర్ 24. (మనం న్యూస్): మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్లోని సిరి నగర్ కాలనీలో అజాద్ యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాన్ని సందర్శించి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మహేశ్వరం నియోజకవర్గం బిఆర్‌ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మురుకుంట్ల అరవింద్ శర్మ, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీనరసింహారెడ్డి. ఈ బిఆర్‌ఎస్ పార్టీ ఉద్యమకారుల కన్వీనర్ న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచర్ల శేఖర్, జగన్మోహన్ రెడ్డి, వెంకటేష్, అజాద్ యూత్ సభ్యులు ప్రశాంత్, మల్లికార్జున్,రఘు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం



కోటపల్లి, సెప్టెంబర్ 24. (మనం న్యూస్): నూతన మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం రేపు ఉదయం 11 గంటలకు మార్కెట్ యార్డులో జరుగుతుందని చైర్ పర్సన్ కొమ్ము మానెమ్మ గోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నూతన కమిటీ ప్రమాణ స్వీకారం అనంతరం నిర్వహించే ఈ సమావేశానికి సంబంధించిన డైరెక్టర్లు, అధికారులు, రైతులు తప్పకుండా హాజరుకావాలని కోరారు. సమావేశంలో మార్కెట్ కమిటీ అభివృద్ధితో పాటు రైతులను ఉద్దేశించి చర్చించనున్నట్లు తెలిపారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గణేష్ గుప్తా



నిజామాబాద్ అర్బన్, సెప్టెంబర్ 24. (మనం న్యూస్): నిజామాబాద్ నగరంలో నిర్వహించనున్న పలు అభివృద్ధి పనులను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆదివారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 47వ డివిజన్ గోల్ హనుమాన్ వద్ద కోటి రూపాయల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం 48వ డివిజన్ పాటి గల్లీ హనుమాన్ ఆలయం వద్ద కోటి రూపాయలతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. 46వ డివిజన్ పులాంగ్ వద్ద కోటి రూపాయలతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గణేష్ బిగాల మాట్లాడుతూ అభివృద్ధిలో నిజామాబాద్ నగరం ముందంజలో ఉందన్నారు. సమైక్య పాలనలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న నగరాన్ని తొమ్మిదేళ్లలో అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దామని తెలిపారు. హైదరాబాద్ తరహాలో ఎక్కడ చూసినా నిజామాబాద్ నలు దిక్కుల పచ్చదనంతో విరాజిల్లుతుందని, యువత ఆట విడుపు కోసం క్రీడా ప్రాంగణాలు కూడా ఏర్పాటు చేసామన్నారు. ఖాళీ స్థలాలను పార్కులుగా మార్చి ప్రజారోగ్యం కోసం ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ఐటి హాబ్‌ను ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించామని, యువతి యువకులకు వృత్తి నైపుణ్యంలో శిక్షణ ఇవ్వడానికి న్యాక్ భవనం నిర్మిస్తున్నామని వివరించారు. నగరంలో మౌళిక సదుపాయాలు మరింత మెరుగుపరచడానికి ప్రతి డివిజన్‌కు కోటి రూపాయలు మంజూరు చేసామన్నారు. నిజామాబాద్ అభివృద్ధి చూసి మంత్రి కెటిఆర్ అబ్బుర పడి ప్రతి డివిజన్‌కి అదనంగా మరొక కోటి రూపాయలు మంజూరు చేసి అభివృద్ధికి తోడ్పాటునందించారని తెలిపారు. ప్రజలందరి సహకారంతో నిజామాబాద్ నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్ ,47వ డివిజన్ కార్పొరేటర్ బద్దురి మృదుల అరుణ్, భూపతి, 48వ డివిజన్ కార్పొరేటర్ వనిత శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు ఎస్ఆర్ సత్య పాల్, రేసు హనుమాండ్లు, పుంద్ర నరేష్ రెడ్డి,46వ డివిజన్ కార్పొరేటర్ అక్బర్ హుస్సేన్, మైనారిటీ నాయకులు నవీద్ ఇక్బల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ నేర్చుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి

- ఆర్టీసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్దన్



నిజామాబాద్, సెప్టెంబర్ 24. (మనం న్యూస్): ఇంగ్లీష్ నేర్చుకోవడం ద్వారా విద్య, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. నిజామాబాద్‌లో లిబర్టీ స్టడీ సర్కిల్ పేరుతో ఇంగ్లీష్ ఇన్‌స్టిట్యూట్, నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల నిమిత్తం కోచింగ్ సెంటర్ ప్రారభించడం అభినందనీయమన్నారు. ఆదివారం ఖలీల్‌వాడిలో డైరెక్టర్ జి. సృజన, మేనేజర్ జి. వెంకన్న అధ్వర్యంలో ఏర్పాటు చేసిన లిబర్టీ స్టడీ సర్కిల్ ను ఆదివారం ఆయన ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతకు మార్గం చూపే వేదిక లిబర్టీ స్టడీ సర్కిల్ కావాలన్నారు. ఎంతో అనుభవజ్ఞులైన లెక్చరర్లు, ఉపాధ్యాయులు ఈ సంస్థను ప్రారంభించడం జిల్లాకు గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ నీతూ కిరణ్, ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, దర్పల్లి జడ్పీటిసి సభ్యులు బాజిరెడ్డి జగన్మోహన్, నుడ చైర్మన్ సంజీవ్ రెడ్డి, రిటైర్డ్ తహసీల్దార్ లక్ష్మయ్య, ఎం.బాజన్న, టీచర్‌లు అర్చన, రచన, జూనియర్ లెక్చరర్, రిటైర్డ్ ఎంప్లాయిస్ ప్రెసిడెంట్ రవీందర్, రిటైర్డ్ తహసీల్దార్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి వేముల

బాల్కొండ, సెప్టెంబర్ 24. (మనం న్యూస్): మండలంలో 6.4 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులను రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో 1.90 కోట్లతో నూతనంగా నిర్మించిన నియోజకవర్గ అధికారిక ఎమ్మెల్యే క్యాంప్ కా ర్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మండల ప్రాథమిక పాఠ శాల ఉర్దూ మీడియం అదనపు గది నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. తర్వాత మండలంలోని వన్నెల్ బి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వన్నెల్ బి నుండి ధర్మోరా బిటి రోడ్ రిన్వల్ శంకుస్థాపన 1.50 కోట్ల వ్యయం, బాల్కొండ ఎన్ హెచ్ 16 నుండి పడగల్ వన్నెల్ బి బిటి రోడ్ రిన్వల్ పనుల శంకుస్థాపన, వన్నెల్ బి పడగల్ గ్రామాల మధ్య స్లాబ్ కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేసిఆర్ సహకారంతో బాల్కొండ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలిపారు. 60 ఏళ్లలో జరగని అభివృద్ధి 9 ఏళ్లలో చేసి చూపించామన్నారు. ప్రతి గ్రామంలో కోట్ల రూపాయల ని.



ధులతో అభివృద్ధి చేశామన్నారు. కోటి రూపాయలకు తగ్గకుండా ప్రతి గ్రామంలో సి.సి రోడ్లు వేశామని చెప్పారు. వేల కోట్ల నిధులతో బాల్కొండ నియోజకవర్గ అభివృద్ధి పనుల పరంపర కొనసాగుతున్నదని, కేసిఆర్ వల్లే ఈ అభివృద్ధి సాధ్యమైందని మంత్రి వేముల పునరుద్ఘాటించా రు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్కే పురం డివిజన్ ఈస్ట్ యాదవ్ నగర్ కాలనీలో గణేష్ మండపం వద్ద గణేష్ హోమంను కాలనీ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బాపు, ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రఘు వర్ధన్, యుగెందర్ రెడ్డి, రాంరెడ్డి ,ప్రవీణ్,సత్యానారయణ తదితరులు పాల్గొన్నారు.
- ఎల్బీనగర్ సెప్టెంబర్ 24(మనం న్యూస్)

# వినూత్న రీతిలో ఓటరు నమోదుపై యువకుల ప్రచారం

- యువ కిరణం స్పోర్ట్స్ గణనాథుని వద్ద ప్రచారం




దుబ్బాక, సెప్టెంబర్ 24, మనం న్యూస్: 18 ఏండ్లు నిండిన వారందరు తప్పనిసరిగా భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని యువ కిరణం స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలోయువ కిరణం స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద యూత్ సభ్యులు వినూత్న రీతిలో ఓటరు నమోదు ప్రక్రియపై తమవంతు ప్రచారం నిర్వహిస్తున్నారు. దుబ్బాకలోనిపోలీస్ స్టేషన్ ముందు గల్లీలో 1999 నుండి ప్రతి ఏటా వినాయకుడిని నలెకొల్పుతూ యువకిరణం స్పోర్ట్స్ అసోసియేషన్ ఉత్సవాలను నిర్వహిస్తుంది. అందులో భాగంగా ఈ యేట వినూత్నంగా ఓటు నమోదు చేసుకోవాల ంటూ ప్రచారం నిర్వహించింది. ఇందులో భాగంగా మండపానికి వినాయకుడి దర్శనార్థం వచ్చే భక్తులంకదరికి ఇరు వైపులా ఓటరు ఐడెంటిటీ కార్డు మాదిరిగా రెండువైపులా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఓటరు నమోదు, ఓటు విలువను గురించి తెలియజేసే ప్రయత్నం చేస్తున్నారు. దీని పట్ల ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన లభించడంతోపాటు పెద్ద ఎత్తున యువత తమ ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవడం కనిపించింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మచ్చ శివకుమార్, ఉపాధ్య క్షులు తుమ్మ రాజు, క్యాషియర్ జిందం సత్యనారాయణ, గుడ్ల రవి, జిందం భాస్కర్, సోమ విఠలేశ్వర్, జిందం అరుణ్‌కుమార్, అంబటి నాగరాజు గౌడ్, వేముల లక్ష్మీనారాయణ, గుండ్ల సుమన్, పడమటింటి ప్రేమ్, పెంటి దుబ్బరాజ్, జిందం కిరణ్‌కుమార్, కాల్వ శివకుమార్, బింగి సురేష్, బిల్ల నాగేందర్, మచ్చ రాజచైతన్య, జిందం మణి తదితరులు పాల్గొన్నారు.



గణేష్ నవరాత్రులలో భాగంగా అన్నపూర్ణ దేవి కి దీపాలంకరణ ఘనంగా నిర్వర్తించి అన్నదాన కార్యక్రమం మోహన్ నగర్ లోని ఆర్బిఐ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నిర్వహించారు.
- ఎల్బీనగర్ (మనం న్యూస్)



మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ డివిజన్ పరిధిలోని డాక్టర్స్ కాలనీ లోశ్రీ శక్తి యూత్ అసోషియేషన్ వారి ఆధ్వర్యంలో నెలకొల్పిన మహా విఘ్నేశ్వరుని మండపం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు భవానీ ప్రసాద్, రాజు, సౌరవ్, సుధీర్, రాహుల్, బంటి, చోటు, శైల్, హేమంత్, రీషి, జెమినీ, ఇషాక్, చింటూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగాల శ్రీకాంత్ రెడ్డి, విప్లవ్, విజయ్, నగేష్, అనిల్, రాజు, శివరామ్ తదితరులు పాల్గొన్నారు.
- ఎల్బీనగర్ సెప్టెంబర్ 24(మనం న్యూస్)



# దేశవ్యాప్తంగా 9 వందే భారత్ రైళ్లు పట్టాలెక్కాయి

(మొదటిపేజీ తరువాయి)

నేస్తం భారతీయ రైల్వే. మన రైళ్లలో ఒకరోజులో ప్రయాణించేవారి సంఖ్య ఎన్నో దేశాల జనాభాకంటే ఎక్కువ. రైల్వేలో మేం తీసుకువస్తున్న మార్పులు అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను మారుస్తాయి. రైల్వే మంత్రుల సొంత రాష్ట్రంలోనే రైల్వేను అభివృద్ధి చేయాలనే స్వార్థపర ఆలోచన దేశాన్ని ఎంతో నష్టపరిచింది. ఏ రాష్ట్రాన్నీ విస్మరించకుండా అందరితో కలిసి అందరి అభివృద్ధికి పాటుపడాలనేదే మా విధానం' అని వివరించారు.

### ప్రయాణికుల సూచనలతో మార్పులు

వందేభారత్ కొత్తరైళ్లలో సదుపాయాలను గతంలో కంటే మరింత మెరుగుపరిచినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణికుల సలహాలు, సూచనల మేరకు ఈ మార్పులు చేసినట్లు వెల్లడించారు. సీట్లు మరింత వెనక్కి వాలేలా సౌకర్యవంతంగా మార్చారు. మెత్తటి కుషన్ ఏర్పాటు చేశారు. ఎగ్జిక్యూటివ్ ఛైర్కార్ సీట్ల రంగును ఎరుపు నుంచి నీలానికి మార్చడంతోపాటు, సీట్ల వెనుక మ్యాగజైన్లు ఉంచుకొనే ఏర్పాటు చేశారు. సీట్ల కింద ఉండే ఛార్జింగ్ పాయింట్లను సులువుగా వాడుకునేలా మార్చారు. మరుగుదొడ్లలో దీపాల కాంతి పెంచారు. వాష్బేసిన్ నుంచి నీళ్లు బయటికి చిమ్మకుండా వాటి లోతు పెంచారు. దివ్యాంగుల చక్రాల కుర్చీలు భద్రపరిచేందుకు ప్రత్యేక పాయింట్లు కేటాయించారు. మెరుగైన ఎయిర్ కండిషనింగ్ కోసం ప్యానెల్స్‌లో మార్పులు చేశారు. రైలుపెట్టెల్లో అగ్ని ప్రమాదాలను గుర్తించే వ్యవస్థను మరింత మెరుగుపరిచారు.

తెలుగు రాష్ట్రాల్లో మరో రెండు వందే భారత్ రైళ్లు అందుబాటులోకి వచ్చాయి. ఇక, వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల ప్రారంభోత్సవంలో తెలంగాణ బీజేపీ చీఫ్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. కాచిగూడ రైల్వే స్టేషన్‌లో వందే భారత్ రైలును ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. మోదీ ప్రధాని అయ్యాకే రైల్వేశాఖ నూతన శకం ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా అన్ని రైల్వే స్టేషన్లలో అభివృద్ధి చేపడుతున్నారు. ఒకేసారి 9 వందే భారత్ రైళ్లను ఆదివారం ప్రారంభించారు. ఇప్పటికే తెలంగాణ, ఏపీ మీదుగా రెండు రైళ్లు నడుస్తున్నాయి. తాజాగా మరో వందే భారత్ రైలు కాచిగూడ, బెంగళూరు ప్రారంభమైంది. మూడు రాష్ట్రాలు, 12జిల్లాలకు ఈ రైలు అందు బాటులో ఉంటుంది. ఐటీ ఉద్యోగులకు చాలా సౌకర్యవంతంగా ఈ రైలు ఉంటుంది. వచ్చే నెల 1న మహబూబ్ నగర్, వచ్చే నెల 3న నిజామాబాద్ జిల్లాల్లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. తెలంగాణలో కొత్త రైల్వే ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు చేస్తారు. తెలంగాణకు రూ.4418 కోట్ల బడ్జెట్ రైల్వే అభివృద్ధి కోసం కేంద్రం కేటాయిం చింది. రూ.31,200 కోట్ల రైల్వే ప్రాజెక్టులు పనులు సాగుతున్నాయి. కాచిగూడ రైల్వే స్టేషన్ అభివృద్ధి కూడా చేపట్టబోతున్నాం అని కామెంట్స్ చేశారు.

## కొత్త వందేభారత్ రైళ్ల రూట్లు ఇవే:

### ఉదయ్‌పూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్

ఈ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఉదయ్‌పూర్-జైపూర్ మధ్య నడుస్తుంది. ప్రస్తుతం ఈ మార్గంలో ప్రయాణిస్తున్న అత్యంత వేగవంతమైన రైలు కంటే ఇది దాదాపు 30 నిమిషాల సమయాన్ని ఆదా చేస్తుంది. రాజస్థాన్లో ఇది మూడో వందే భారత్ రైలు. మిగిలిన రెండు జోధ్పూర్-సబర్మతి, అజ్మీర్-ఢిల్లీ వందే భారత్ ఎక్స్‌ప్రెస్.

### తిరునెల్వేలి-మధురై-చెన్నై వందే భారత్

తిరునెల్వేలి-మధురై-చెన్నై వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు తిరునెల్వేలి, మధురైలను చెన్నైతో కలుపుతుంది. దీంతో ప్రయాణ సమయం రెండు గంటలకు పైగా తగ్గే అవకాశం ఉంది. ఈ రైలు తిరునెల్వేలి జంక్షన్ నుంచి బయలుదేరి విరుదునగర్, మధురై, దిండిగల్, తిరుచిరాపల్లిలో అనేక స్టాప్లతో చెన్నై చేరుకుంటుంది.

### కాచిగూడ-బెంగళూరు

ఈ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్లోని కాచిగూడ-బెంగళూరులోని యశ్వంత్‌పూర్ మధ్య నడుస్తుంది. మహబూబ్నగర్, కర్నూలు,




అనంతపురం, ధరంవరం స్టేషన్లలో స్థానికంగా ఆగుతుంది. ఈ రైలులో 530 మంది ప్రయాణికులు కూర్చునే సామర్థ్యంతో ఒక ఎగ్జిక్యూటివ్ క్లాస్, ఏడు ఛైర్ కార్ కోచ్లు ఉంటాయి.

### విజయవాడ-చెన్నై వందే భారత్

చెన్నైలో ప్రధాని మోదీ ప్రారంభించనున్న రెండో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఇది. ఈ రైలు తిరుపతి పుణ్యక్షేత్రానికి రేణిగుంట మార్గంలో వెళ్తుంది. ఇది ఆంధ్రప్రదేశ్లోని తెనాలి, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట మీదుగా విజయవాడ, చెన్నై మధ్య నడుస్తుంది.

### పాట్నా-హౌరా వందే భారత్

ఈ రైలు మార్గం బీహార్లోని పాట్నా జంక్షన్ను పశ్చిమ బెంగాల్లోని హౌరాతో కలుపుతుంది. ఇది 6 గంటల 35 నిమిషాల్లో 532 కి.మీ. దూరం ప్రయాణిస్తుంది. ఈ రైలు పాట్నా సాహెబ్, మొకామా, లక్కీసరాయ్ జంక్షన్, జసిదిహ్, జమ్తారా, అసన్సోల్, దుర్గాపూర్లలో రెండు నిమిషాల చొప్పున ఆగుతుంది.

### కాసరగోడ్ - తిరువనంతపురం

కాసరగోడ్ - తిరువనంతపురం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ కేరళకు చెందింది. ఇది సుమారు మూడు గంటల ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుంది. ఏడు గంటల 55 నిమిషాల్లో 573 కి.మీ. ప్రయాణిస్తుంది.

### పూరీ-భువనేశ్వర్- రూర్కెలా

ఈ రైలు ఒడిశాలోని పూరిలో ఉదయం 5 గంటలకు బయలుదేరి అదే రోజు మధ్యాహ్నం 12:45 గంటలకు రూర్కెలా చేరుకుంటుంది. తిరిగి వచ్చే సమయంలో, రైలు రూర్కెలా నుండి మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి రాత్రి 9 గంటలకు పూరీకి చేరుకుంటుంది. ఇది ఖుర్దా రోడ్, భువనేశ్వర్, కటక్, దెంకనల్, అంగుల్, సంబల్పూర్ సిటీ, ఝర్సుగూడలో స్టాప్లను కలిగి ఉంటుంది.

### రాంచీ-హౌరా వందే భారత్

రాంచీ-హౌరా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు మంగళవారం మినహా వారానికి ఆరు రోజులు నడుస్తుంది. జార్ఖండ్, పశ్చిమ బెంగాల్లోని నగరాలను కలిపే అత్యంత వేగవంతమైన రైలు ఇది. ఇది రాంచీలో ఉదయం 5:15 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 12:20 గంటలకు హౌరా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో, రైలు హౌరా నుంచి మధ్యాహ్నం 3:45 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి 10:50 గంటలకు రాంచీబాట్ చేరుకుంటుంది.

### జామ్‌నగర్-అహ్మదాబాద్ వందే భారత్

జామ్‌నగర్-అహ్మదాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఐదు స్టాప్‌లతో 4 గంటల 40 నిమిషాల్లో 331 కి.మీ ప్రయాణిస్తుంది. ఇది జామ్నగర్లో 5:30 గంటలకు బయలుదేరి రాజ్‌కోట్, వాంకనేర్, సురేంద్రనగర్, విరామ్‌గామ్, సబర్మతి మీదుగా ఉదయం 10:10 గంటలకు అహ్మదాబాద్ చేరుకుంటుంది.

**టిక్కెట్ ధర ఛైర్ కార్ : రూ.1,420,**
**ఎగ్జిక్యూటివ్ క్లాస్ ధర : రూ.2,630.**



# ప్రతి అవకాశంలో మహిళా రెజ్లర్లను వేధించాడు

- ఢిల్లీ పోలీసులు వెల్లడి
- ఈ కేసును ఢిల్లీ కోర్టు విచారణ చేపడుతోంది
- తదుపరి విచారణను అక్టోబర్ 7కు వాయిదా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 : రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) మాజీ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ అవకాశం దొరికినప్పుడల్లా మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించేందుకు ప్రయత్నించారని కోర్టుకు తెలిపారు ఢిల్లీ పోలీసులు. ఆయనపై అభియోగాలు మోపడానికి తగిన ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. తజకిస్థాన్లో ఈవెంట్ సందర్భంగా ఓ రెజ్లర్ను గదిలోకి పిలిచి హగ్ చేసుకునేందుకు ప్రయత్నించారని కోరుకు పోలీసులు తెలిపారు. బాధితురాలు నిరసన తెలిపితే.. తాను తండ్రిలాగే దగ్గరికి తీసుకున్నట్లు బ్రిజ్ భూషణ్ చెప్పారని న్యాయమూర్తికి పోలీసులు చెప్పారు. అనుమతి లేకుండా తన శరీర భాగాలను దురుద్దేశంతో తాకాడని మరో మహిళా రెజ్లర్ పేర్కొన్న విషయాన్ని కూడా ధర్మాసనానికి వెల్లడించారు. ఇవన్నీ బ్రిజ్ భూషణ్ దురుద్దేశంతోనే చేశాడని పోలీసులు తెలిపారు. మహిళా రెజ్లర్ల ఆరోపణలను పరిశీలించడానికి బాక్సింగ్ లెజెండ్ మేరీ కోమ్ నేతృత్వంలో కమిటీ కూడా బ్రిజ్ భూషణ్‌ను నిర్దోషిగా పేర్కొనలేదని ఢిల్లీ పోలీసులు తెలిపారు. బ్రిజ్ భూషణ్‌పై ఆరోపణల దర్యాప్తుకు కేంద్రం ఓ కమిటీని నియమించింది. అందుకు సంబంధించిన రిపోర్టును బయటకు వెల్లడించలేదు. కానీ ఓ కాపీని ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ఢిల్లీ పోలీసులకు అందించారు. మహిళ రెజ్లర్లపై లైంగిక వేధింపుల కేసులో గరిష్ఠంగా మూడేళ్లు ఉంటుంది. బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆరుగురు మహిళా రెజ్లర్లు జూన్ 15న కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఈ కేసును ఢిల్లీ కోర్టు విచారణ చేపడుతోంది. తదుపరి విచారణను అక్టోబర్ 7కు వాయిదా వేసింది.

# ప్రపంచ వాణిజ్యానికి అది ఆధారంగా నిలుస్తుంది

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఒకరోజు పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. స్వచ్ఛత కోసం ఒక గంట శ్రమదాన్ కార్యక్రమాన్ని అక్టోబర్ 1న నిర్వహించనున్నట్లు కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ వెల్లడించింది. గాంధీ జయంతిని (అక్టోబర్ 2) పురస్కరించుకొని ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపు మేరకు దీన్ని చేపట్టనున్నట్లు తెలిపింది. 'మన్ కీ బాత్' 105వ ఎపిసోడ్‌లో భాగంగా ప్రధాని మోదీ చేసిన రేడియో ప్రసంగంలో 'స్వచ్ఛత కోసం ఓ గంట శ్రమదానం చేయండి' అని పిలుపునిచ్చారు. అక్టోబర్ 1న ఉదయం 10గంటలకు సమష్టిగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆయనకు ఇది 'స్వచ్ఛాంజలి' అవుతుందన్నారు. అక్టోబర్ 1న మార్కెట్లు, రైల్వే ట్రాకులు, పర్యాటక కేంద్రాలు, నీటి వనరులు, ప్రార్థనా మందిరాలతోపాటు జనసముదాయ ప్రాంతాల్లో చేపట్టే ఈ భారీ శుభ్రతా కార్యక్రమంలో పాల్గొనాలని పౌరులకు కేంద్ర ప్రభుత్వం సూచించింది. ప్రతి పట్టణం, ప్రతి గ్రామ పంచాయతీతోపాటు పౌర విమానయానం, రైల్వేలు, ఐటీ వంటి ప్రభుత్వ సంస్థల్లోనూ స్థానిక పౌరుల భాగస్వామ్యం ఉంటుందని తెలిపింది. ఇందులో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న ఎన్జీవోలు, సంక్షేమ సంఘాలు, ప్రైవేటు సంస్థలు.. ఆన్‌లైన్ పోర్టల్లో అప్లై చేసుకోవడం లేదా జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలని కేంద్ర ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలియజేసింది.

ప్రపంచ వాణిజ్యానికి ఇండియా మిడిల్ ఈస్ట్ యూరప్ కారిడార్ దశాబ్దాల పాటు ఆధారంగా నిలుస్తుందని, చరిత్రలోదీన్ని గుర్తు చేసుకుంటారని ప్రధాని మోడీ అన్నారు. దేశం గొప్ప వాణిజ్యశక్తిగా ఉన్నప్పుడు సిల్క్ రూట్‌ను ఉపయోగించదనే విషయాన్ని గుర్తు చేసుకున్నారు. జీ 20 సదస్సు సందర్భంగా 'ఇండియా మిడిల్ ఈస్ట్‌యూరప్ ఎకనామిక్ కారిడార్'ను భారత్ సూచించిందని చెప్పారు. చంద్రయాన్ 3 విజయం, జీ20 సదస్సు నిర్వహణ దేశంలో ప్రతి పౌరుడి ఆనందాన్ని రెట్టింపు చేశాయని మోడీ అభిప్రాయపడ్డారు. ప్రజల నుంచి తనకు వచ్చిన సందేశాల్లో ఎక్కువగా ఈ రెండింటి గురించే ప్రస్తావించినట్టు తెలిపారు. జీ20 అధ్యక్ష హోదాలో ఆఫ్రికన్ యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం ఇవ్వడం ద్వారా భారత దేశ నాయకత్వాన్ని ప్రపంచం గుర్తించిందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. సదస్సుకు ఆతిథ్యం ఇచ్చిన 'భారత్ మండపం' ప్రస్తుతం సెలబ్రిటీగా మారిందని, ప్రజలు దాని ముందు నిలబడి సెల్ఫీలు తీసుకుంటున్నారని అన్నారు. సెప్టెంబరు 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ రంగం తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఉపాధి కల్పిస్తుందని, పర్యాటకులను



ఆకట్టుకునేందుకు చిత్తశుద్ధి అవసరమని ప్రధాని అభిప్రాయపడ్డారు. జి 20 సదస్సు నిర్వహణ తర్వాత భారత దేశ చిత్తశుద్ధి మరింత పెరిగింది. ఈ సమావేశాల సందర్భంగా భారత్కు వచ్చిన వివిధ దేశాల ప్రతినిధులు దేశంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి, మనసంస్కృతి, వారసత్వ సంపదలు, వైవిధ్యం గురించి తెలుసుకున్నారు. పశ్చిమబెంగాల్‌లోని శాంతినికేతన్‌కు, కర్ణాటకలోని హోయసల ఆలయానికి ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితాలో చోటు దక్కడం ఎంతో గర్వించదగిన విషయం. ఈ రెండింటి గుర్తింపుతో భారత్‌లో ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితా 42కు చేరింది అని ప్రధాని మోడీ అన్నారు.

### హైదరాబాద్ బాలికను ప్రశంసించిన ప్రధాని

ప్రతి నెల మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా కీలక అంశాలపై ప్రధాని మోదీ ప్రసంగిస్తుంటారు. దీనిలో భాగంగా ఆయన హైదరాబాద్‌కు చెందిన ఆకర్షణ సతీశ్‌పై ప్రశంసలు కురిపించారు. ఆకర్షణ సతీశ్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ఏడో తరగతి చదువుతోంది. పుస్తక పఠనంపై ఉన్న ఆసక్తితో ఇతరులను కూడా చదివించాలని ప్రయత్నిస్తోంది. తండ్రి డా.సతీశ్ కుమార్ ప్రోత్సాహంతో పుస్తకాలను సేకరించడం అలవాటు చేసుకుంది. అంతేకాకుండా ఆసుపత్రి అధికారుల అనుమతితో ఎంఎన్జే క్యాన్సర్ ఆసుపత్రిలో, పలు ప్రాంతాల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేసింది. చిన్న వయసులోనే సమాజానికి తన వంతు కృషి చేస్తున్నందుకు ఈ కార్యక్రమం ద్వారా ఆకర్షణని ప్రధాని మోదీ అభినందించారు. ఆకర్షణ సతీశ్ చదవడం, కొత్త విషయాలను నేర్చుకోవడంలో ఉన్న ఆనందాన్ని హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు విస్తరిస్తోంది. ఈ బాలిక కృషికి నా అభినందనలు. ఆకర్షణను చూసి గర్విస్తున్నాను అని అన్నారు. చిన్నారి ప్రయత్నానికి మెచ్చిన రాష్ట్రపతి నుంచి కూడా గతంలో ప్రశంసలు లభించాయి.



# నితీష్ ప్రధాని అవుతారు

## ఆయనకు మించిన సమర్థుడు లేడు: జేడీయూ నేత

పాట్నా, సెప్టెంబర్ 24 : బిహార్ సీఎం నితీష్ కుమార్ ప్రధానమంత్రి అవుతారని జేడీయూ నేత కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష ఇండియా కూటమిలో నితీష్ కుమార్ ప్రధాని అభ్యర్థిగా ఉంటారని బిహార్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ మహేశ్వర్ హజారీ పేర్కొన్నారు. నితీష్‌కు మించిన సమర్థుడైన నాయకుడు మరొకరు లేరని అన్నారు. నితీషే ప్రధానమంత్రి అభ్యర్థనే విషయాన్ని ఇండియా కూటమి తర్వలోనే ప్రకటిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 2024 లోకసభ ఎన్నికలకుముందు పార్టీ సన్నద్ధత గురించి ఆయన మాట్లాడుతూ.. సీఎం నితీష్ కుమార్లో ప్రధానికి కావాల్సిన అన్ని అర్హతలు, లక్షణాలు ఉన్నాయని అన్నారు. ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థి పేరును ఎప్పుడు ప్రకటించినా.. అది నితీష్ కుమార్ పేరే అయి ఉంటుందని తెలిపారు. దేశంలో రామ్మనోహర్ లోహియా తర్వాత మహోన్నతమైన సోషలిస్టు నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది నితీష్ కుమార్ జీ అని ప్రధాని నరేంద్ర మోదీ గతంలో వ్యాఖ్యానించారని, నితీష్ కుమార్ 5 సార్లు కేంద్రంలో మంత్రిగా 18 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు.కాగా 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా.. 26 ప్రతిపక్ష పార్టీలు కలిసి 'ఇండియా' కూటమిగా ఏర్పడిన విషయం అందరికీ తెలిసిందే. అయితే.. ఇందులో ప్రధాని అభ్యర్థి ఎవరు? అనే విషయంపై మాత్రం సస్పెన్స్ కొనసాగుతోంది. దీనిపై తామింకా నిర్ణయం తీసుకోలేదని కూటమి నేతలు చెప్తున్నప్పటికీ.. మమతాబెనర్జీ, నితీష్ కుమార్, రాహుల్ గాంధీ ఇలా పలువురు నాయకులు ప్రధాని అభ్యర్థి బరిలో ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మహేశ్వర్ హజారీ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇదిలా ఉండగా.. నితీష్ కుమార్ మాత్రం తనకు ప్రధాని పదవిపై ఎలాంటి ఆశలు లేవని ఇదివరకే అన్నారు. ప్రతిపక్ష నాయకులు ఏకమై ముందుకు సాగాలన్నదే తన కోరిక అని తెలిపారు. అయితే 2024 లోక్సభ ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రతిపక్షాల ప్రయత్నాలకు నాయకత్వం వహిస్తానని చాలాసార్లు చెప్పారు.



# సరిహద్దులో కంచె..

ఇంఫాల్/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 : మణిపూర్- మయన్మార్ సరిహద్దు వెంబడి 70 కి.మీ. మేర కంచె నిర్మించేందుకు రాష్ట్ర బీజేపీ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎన్.బైరెన్ సింగ్ సరిహద్దు రోడ్డు సంస్థ అధికారులతోనూ, రాష్ట్ర పోలీసులు, హోంశాఖతో సమావేశమై చర్చలు జరిపారు. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రి తన ఎక్స్(ట్విట్టర్) ద్వారా తెలియజేశారు.

అత్యంత అవసరం.. మణిపూర్ అల్లర్ల నేపథ్యంలో అక్కడి ప్రభుత్వానికి మయన్మార్ అక్రమ వలసదారుల చొరబాటు పెద్ద తలనొప్పిగా మారింది. దీంతో అక్కడ అమలులో ఉన్న స్వేచ్ఛాయుత రాకపోలను వెంటనే నిలిపివేసి సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం గురించి కేంద్రాన్ని కోరగా 60 కి.మీ. వరకు కంచెను వేయడానికి కేంద్రం సుముఖంగా ఉన్నట్లు తెలిపారు సీఎం బైరెన్ సింగ్. ఆదివారం సరిహద్దు రోడ్డు సంస్థ అధికారులతోనూ, రాష్ట్ర హోంశాఖతోనూ జరిగిన చర్చల్లో ఈ కంచెను నిర్మించే విషయమై ఒక నిర్ణయానికి వచ్చామని అక్రమ చొరబాట్ల తోపాటు మాదకద్రవ్యాల రవాణా కూడా జోరుగా జరుగుతున్న నేపథ్యంలో 70 కి.మీ. మేర కంచె నిర్మాణం ఇప్పుడు అత్యంత ఆవసరమని తెలిపారు.

స్వేచ్ఛాయుత రాకపోకలు.. మణిపూర్ మయన్మార్ సరిహద్దులో అమలులో ఉన్న స్వేచ్ఛాయుత రాకపోకల కారణంగానే రాష్ట్రంలో అల్లర్లు చెలరేగాయని అత్యధికులు అభిప్రాయపడుతున్న కారణంగా ఈ రాకపోకలను తక్షణమే నిలిపివేయాలని కేంద్రాన్ని కోరారు సీఎం. స్వేచ్ఛాయుత రాకపోకల నిబంధన ప్రకారం ఇటు వారు అటువైపు గానీ అటు వారు ఇటువైపు గానీ 16 కిలోమీటర్లు వరకు ఎటువంటి ఆధారాలు లేకుండా స్వేచ్ఛగా తిరగవచ్చు.

తప్పనిసరి.. మయన్మార్ దేశం భారతదేశం సరిహద్దులో 1600 కి.మీ. సరిహద్దును పంచుకుంటుండగా అందులో మణిపూర్లోని ఐదు జిల్లాలు మయన్మార్‌తో మొత్తంగా 390 కిలోమీటర్ల సరిహద్దును పంచుకుంటున్నాయి. ఖర్చు తోపాటు అక్కడి స్థితిగతులు అనుకూలంగా లేనికారణంగా మొత్తం సరిహద్దు అంతటా కంచె వేయడం కష్టమైతే ఎక్కడైతే అక్రమ వలసలు ఎక్కువగా జరుగుతున్నాయో అక్కడ మాత్రమే కంచె వేస్తే సమస్యకు కాస్తైనా పరిష్కారం దక్కుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ కారణంగానే మొదటి 70 కిలోమీటర్ల మేర కంచె నిర్మాణం ఆవసరమని నిర్ణయించారు.

మణిపుర్లో మే 3 జాతుల మధ్య ఘర్షణలు మొదలయ్యాయి. ఆ అల్లర్లలో సుమారు 175 మందికి పైగా చనిపోయారు. వందల మంది గాయపడ్డారు.

# గుజరాత్‌లో కూలిన వంతెన..

గాంధీనగర్, సెప్టెంబర్ 24 : గుజరాత్ రాష్ట్రంలో సురేంద్రనగర్ జిల్లాలో ఘోరం జరిగింది. వస్తాడి ప్రాంతంలో ఆదివారం పాత వంతెన కూలిపోయింది. దీంతో డంపర్, మోటార్ సైకిళ్లతో సహా పలు వాహనాలు వంతెన కింద ప్రవహిస్తున్న నదిలో పడిపోయాయి. వాహనాలతో పాటు ప్రయాణికులు నదిలో పడిపోయారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఈ ఘటనలో 10మంది గల్లంతయ్యారు. ఇందులో నలుగురిని సురక్షితంగా రక్షించగా.. మిగిలిన ఆరుగురి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు, ప్రభుత్వ అధికారులు ఘటనాస్థలికి చేరుకుని క్షతగ్రాత్రులను ఆస్పత్రికి తరలించారు. జిల్లా కలెక్టర్ సంపత్ తెలిపిన వివరాల ప్రకారం జాతీయ రహదారి, చురు ప్రాంతాన్ని ఈ వంతెన కలుపుతుంది. వంతెన నిర్మాణం జరిగి 40 ఏళ్లైందని తెలిపారు. వంతెనపై భారీ వాహనాల రాకపోకలను నిషేధించినప్పటికీ, డంపర్ వెళ్లేందుకు ప్రయత్నించడంతో వంతెన కూలిపోయినట్లు తెలుస్తోందని తెలిపారు. ఈ వంతెనను ఇప్పటికే రోడ్డుభవనాల శాఖకు అప్పగించామని కొత్త నిర్మాణానికి అనుమతి కూడా ఇచ్చామని కలెక్టర్ తెలిపారు.

# కెనడాలోనే ఖలిస్తాన్ ఏర్పాటు చేయండి

- ట్రూడోకు వ్యతిరేకంగా ఆందోళన



ఒట్టావా, సెప్టెంబర్ 24 : ఖలిస్తాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కెనడా, ఇండియాల మధ్య తీవ్ర దౌత్య ఉద్రిక్తతలకు దారి తీసింది. దీనిపై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఇండియా ఏజెంట్ల ప్రమేయం ఉందని ఆరోపించాడు. ఇదే కాకుండా కెనడాలోని భారత సీనియర్ దౌత్యవేత్తను బహిష్కరించారు. దీనికి ప్రతిగా భారత్ కూడా కెనడియన్ దౌత్యవేత్తను 5 రోజుల్లో దేశం వదిలి వెళ్లాలని ఆదేశించింది. కెనడా ఆరోపణలు అసంబద్ధమైన, రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యలుగా, కెనడా ఉగ్రవాదులకు స్వర్గధామంగా మారిందని ఇండియా ధ్వజమెత్తింది. ఇదిలా ఉంటే జస్టిన్ ట్రూడోకు వ్యతిరేకంగా యునైటెడ్ హిందూ ఫ్రంట్ ఆదివారం ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపింది. ఖలిస్తాన్ వేర్పాటువాదులకు మద్దతుగా ట్రూడో వ్యాఖ్యలు చేయడాన్ని తప్పుపట్టారు. ''కెనడాలోనే ఖలిస్తాన్ ఏర్పాటు చేయాలి అని ట్రూడోకు సూచించారు. కెనడా ప్రధాని నిజంగా ఖలిస్తానీలను ప్రేమిస్తే, కెనడాను విభజించి ఖలిస్తాన్ దేశాన్ని ఎందుకు ఏర్పాటు చేయడం లేదు..? అని ప్రశ్నించారు. దాన్ని మొదటగా మేమే గుర్తిస్తామని యునైటెడ్ హిందూ ఫ్రంట్ ప్రెసిడెంట్ భగవాన్ గోయల్ అన్నారు. ఉగ్రవాది గురుపత్వంత్‌సింగ్ పన్నూను ఇండియాకు అప్పగించాలని డిమాండ్ చేశారు. గురుపత్వంత్ సింగ్ పన్నూ నిషేధిత సిక్ ఫర్ జస్టిస్( ఎస్ఎఫ్‌జే) సంస్థకు చీఫ్‌గా ఉన్నాడు. ఇదే కాకుండా ఇటీవల ప్రధాని నరేంద్రమోడీ, అమిత్‌షా, జైశంకర్, అజిత్ దోవల్లపై బెదిరింపుకలు పాల్పడ్డారు. ఇటీవల కెనడియన్ హిందూలు కెనడాను విడిచిపెట్టి భారత్‌కి వెళ్లాలని వార్నింగ్ ఇవ్వడం కూడా చర్చనీయాంశం అయింది.



PLAYER OF THE MATCH

SHREYAS IYER

# ఆసీస్ ఘోర పరాజయం.. సిరీస్ భారత్ కైవసం!

రెండో వన్డేలో భారత జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండ్ షోతో ఆస్ట్రేలియాను 99 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించింది. అశ్విన్, జడేజా మూడేసి వికెట్లతో చెలరేగడంతో 400 పరుగుల భారీ ఛేదనలో ఆసీస్ 217 రన్స్‌కే పరిమితమైంది. ఈ విజయంతో, మరో మ్యాచ్ ఉండగానే టీమిండియా సిరీస్ కైవసం చేసుకుంది. ఆసీస్ బ్యాటర్లో డేవిడ్ వార్నర్(53), సియాన్ అబాట్(54) మాత్రమే రాణించారు. మొదట ఆడిన టీమిండియా 5 వికెట్ల నష్టానికి 399 పరుగులు చేసింది. ఆసీస్ పేసర్లను ఉతికారసిన ఓపెనర్ శుభ్మన్ గిల్(104), శ్రేయస్ అయ్యర్(105) సెంచరీలతో చెలరేగారు. వీళ్లిద్దరూ రెండో వికెట్కు రికార్డు స్థాయిలో 200 పరుగులు జోడించారు. ఆ తర్వాత వచ్చిన సూర్యకుమార్ యాదవ్(72 నాటౌట్) కెప్టెన్ కేఎల్ రాహుల్(52) దంచి కొట్టారు. దాంతో, 399 రన్స్ చేసింది. వన్డే ఫార్మాట్లో ఆస్ట్రేలియాపై టీమిండియాకు ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం. భారీ ఛేదనలో ఆసీస్ 9 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. ప్రసిద్ కృష్ణ తన తొలి ఓవర్లోనే వరుస బంతుల్లో ఓపెనర్ మాథ్యూ షార్ట్(9), స్టీవ్ స్మిత్(0)లను ఔట్ చేశాడు. అయితే.. హ్యాట్రిక్ బంతికి లబూషేన్ ఒక పరుగు తీశాడు. 9వ ఓవర్ తర్వాత వాన పడింది. దాంతో, అంపైర్లు డక్వర్త్ లూయిస్ ప్రకారం ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌ను 33 ఓవర్లకు కుదించారు. ఆసీస్ లక్ష్యాన్ని 317 పరుగులుగా నిర్దేశించారు.

### అశ్విన్ జాదూ..

వాన తగ్గాక మళ్లీ ఇన్నింగ్స్ ఆరంభించిన ఆస్ట్రేలియా టకటకా మూడు వికెట్లు కోల్పోయింది. అశ్విన్ మొదట మార్నస్ లబూషేన్(27)ను బౌల్ చేశాడు. ఆ తర్వాతి ఓవర్లో డేంజరస్ డేవిడ్ వార్నర్(53), జోష్ ఇంగ్లిస్(6)ను ఎల్బీగా వెనక్కి పంపాడు. దాంతో, ఆసీస్ 101 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత కామెరూన్ గ్రీన్(19), అలెక్స్ క్యారీ(14) ఔటయ్యాక సియాన్ అబాట్(54), హేజిల్వుడ్ అసమాన పోరాటంతో స్కోర్ 200 దాటించారు.

INDIA WON BY 99 RUNS (DLS METHOD)

#INDvAUS

# 3 వేల సిక్సర్లు.. టీమిండియా వరల్డ్ రికార్డ్!

న్యూఢిల్లీ: వన్డే క్రికెట్లో టీమిండియా చరిత్ర సృష్టించింది. 50 ఓవర్ల ఫార్మాట్లో అత్యధిక సిక్సు బాదిన జట్టుగా భారత్ రికార్డు కెక్కింది. ఆస్ట్రేలియా రెండో వన్డే సందర్భంగా టీమిండియా ఈ ఫీట్ సాధించింది. ఈ మ్యాచ్లో భారత బ్యాటర్లు మొత్తం 18 సిక్సు బాదడంతో 3000 సిక్సర్ల మైలురాయిని అందుకుంది. ఓవరాల్గా 3007 సిక్సతో అగ్రస్థానంలో నిలిచింది. అంతర్జాతీయ వన్డేల్లో మరే జట్టు కూడా 3000 సిక్సర్ల మార్క్ అందుకోలేదు. భారత్ తర్వాత వెస్టిండీస్ 2953 సిక్సతో రెండో స్థానంలో ఉండగా.. పాకిస్తాన్(2566), ఆస్ట్రేలియా (2476), న్యూజిలాండ్(2387), ఇంగ్లండ్(2032), సౌతాఫ్రికా (1947), శ్రీలంక(1779), జింబాబ్వే(1303), బంగ్లాదేశ్(959) జట్లు తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. వన్డే ఫార్మాట్లో ఆస్ట్రేలియాపై భారత్కు ఇదే అత్యధిక స్కోర్ కాగా.. 18 సిక్సు రెండో అత్యధిక సిక్సర్ల రికార్డుగా నిలిచింది. 2013లో బెంగళూరు వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్లోనే భారత బ్యాటర్లు 19 సిక్సర్లు బాదారు. ఇదే ఇప్పటి వరకు రికార్డుగా కొనసాగుతోంది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లకు 399 పరుగుల భారీ స్కోర్ చేసింది. శుభ్మన్ గిల్(97 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సతో 104), శ్రేయస్ అయ్యర్(90 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సతో 105) సెంచరీలతో చెలరేగారు. సూర్యకుమార్ యాదవ్ (37 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సతో 72 నాటౌట్) సునామీ ఇన్నింగ్స్ ఆడగా.. కెప్టెన్ రాహుల్(38 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సతో 52) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఆసీస్ బౌలర్లలో కామెరూన్ గ్రీన్ 2 వికెట్లు



తీయగా.. ఆడమ్ జంపా, జోష్ హజెల్ వుడ్, సీన్ అబాట్ తలో వికెట్ తీసారు. భారత బ్యాటర్ల ధాటికి ఆసీస్ బౌలర్లు పోటాపడి పరుగులు సమర్పించుకున్నారు. గ్రీన్ అయితే 103 పరుగులు ఇచ్చుకున్నాడు. అనంతరం భారీ లక్ష్యఛేదనకు దిగిన ఆసీస్కు వర్షం అంతరాయం కలిగించడంతో అంపైర్లు ఓవర్లను కుదించారు. డక్వర్త్ లూయిస్ ప్రకారం 33 ఓవర్లలో 317 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. ఇక ఆసీస్ 140 పరుగులకే 8 వికెట్లు కోల్పోయి ఓటమి దిశగా కొనసాగుతోంది. భారత బౌలర్లలో రవిచంద్రన్ అశ్విన్ 3 వికెట్లు తీయగా.. ప్రసిద్ కృష్ణ, రవీంద్ర జడేజా రెండేసి వికెట్లు తీసారు.

# వార్నర్ బ్యాటింగ్‌పై పేలుతున్న సెటైర్లు!

ఇండోర్: ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్ డేవిడ్ వార్నర్ మరోసారి వార్తల్లో నిలిచాడు. భారత్తో రెండో వన్డేలో హాఫ్ సెంచరీ చేసిన వార్నర్.. సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఎదుర్కొనేందుకు తన బ్యాటింగ్ శైలినే మార్చుకున్నాడు. లెఫ్టాండర్ అయిన వార్నర్.. అశ్విన్ బౌలింగ్ను ధీటుగా ఎదుర్కొనేందుకు రైట్ హ్యాండ్ బ్యాటింగ్ చేశాడు. ఆసీస్ ఇన్నింగ్స్ 13వ ఓవర్ సందర్భంగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ ప్రారంభానికి ముందే రైట్ హ్యాండర్గా గాడ్ తీసుకున్న వార్నర్.. మూడో బంతిని బౌండరీకి కూడా తరలించాడు. అయితే ఇదే ఓవర్ ఐదో బంతికి లబుషేన్ (27)ను ఔట్ చేసిన అశ్విన్.. మరుసటి ఓవర్ తొలి బంతికే వార్నర్ను వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. ఔటయ్యే బంతిని కూడా వార్నర్ రైట్ హ్యాండర్‌గా ఎదుర్కోవడం విశేషం. ఈ మ్యాచ్లో అశ్విన్‌ను ధీటుగా ఎదుర్కొనేందుకు వార్నర్ చేసిన ప్రయత్నం విఫలమైంది. వార్నర్ రైట్ హ్యాండ్ బ్యాటింగ్ చేయడంపై సోషల్ మీడియా వేదికగా సెటైర్లు పేలుతున్నాయి. 'ఇదేందయ్యా ఇది.. నేను ఏడ చూడలే' అంటూ ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లకు 399 పరుగుల భారీ స్కోర్ చేసింది. శుభ్మన్ గిల్(97 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సతో 104), శ్రేయస్ అయ్యర్(90 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సతో 105) సెంచరీలతో చెలరేగారు. సూర్యకుమార్ యాదవ్ (37 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సతో 72 నాటౌట్) సునామీ ఇన్నింగ్స్ ఆడగా.. కెప్టెన్ రాహుల్(38 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సతో 52) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఆసీస్ బౌలర్లలో కామెరూన్ గ్రీన్ 2 వికెట్లు తీయగా.. ఆడమ్ జంపా, జోష్ హజెల్ వుడ్, సీన్ అబాట్ తలో వికెట్ తీసారు. భారత బ్యాటర్ల ధాటికి ఆసీస్ బౌలర్లు పోటాపడి పరుగులు సమ ర్పించుకున్నారు. గ్రీన్ అయితే 103 పరుగులు ఇచ్చుకున్నాడు.



మొన్నటి వరకు టాలీవుడ్‌లో బిజీయెస్ట్ హీరోయిన్ అంటే పూజానో, రష్మికనో అని అని చెప్పేవారు. కానీ ప్రస్తుతం శ్రీలీల పేరే వినబడుతుంది. నటనతో పాటు డ్యాన్స్‌లు కూడా అదరగొట్టడంతో యూత్‌లో తిరుగులేని క్రేజ్ తెచ్చుకుంది. తెలుగువారు సైతం శ్రీలీల జపమే చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీలీల చేతిలో దాదాపు అరడజనుకు పైగానే సినిమాలున్నాయి. అవి కూడా అశా మాశీ ప్రాజెక్ట్‌లు కావు. పవన్ కళ్యాణ్, మహేష్ బాబు వంటి స్టార్లకు జోడీగా నటిస్తుంది. అంతేకాకుండా శ్రీలీల బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో యమ బిజీగా గడుపుతుంది. ఏ రోజు ఏ సినిమా సెట్‌లో సందడి చేస్తుందో ఎవరు ఊహించలేకపోతున్నారు. పెళ్లి సందడి సినిమా అంతో ఇంతో హిట్ అవ్వడానికి ముఖ్య కారణం శ్రీలీలే అనడంలో సందేహమే లేదు. ఇక గతేడాది చివర్లో వచ్చిన ధమాకా బ్లాక్ బస్టర్ అవడంలో ముఖ్య పాత్ర పోషించింది కూడా శ్రీలీలనే. ఇది సినీ విశ్లేషకులు సైతం అన్న మాటలే. నిజానికి రవితేజ ఎనర్జీని మ్యాచ్ చేయడం ఎవరితరం కాదని చాలా మంది ఇండస్ట్రీలో అంటుంటారు. అలాంటింది కొన్ని సీన్లలో రవితేజనే డామినేట్ చేసింది అంటే మాములు విషయం కాదు. కాగా ఈ సినిమా తర్వాత శ్రీలీలకు తిరుగులేని క్రేజ్ ఏర్పడింది. కాగా ఈ సినిమా తెచ్చిపెట్టిన సక్సెస్‌తో శ్రీలీల గుమ్మ వద్దకే బోలెడు ఆఫర్స్ వచ్చి పడ్డాయి. శ్రీలీల సైతం దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలనే సూత్రాన్ని ఫాలో అవుతూ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను ఓకే చేసింది. అయితే ఒకేసారి అన్ని సినిమాలు సెట్స్‌పైకి తీసుకెళ్లడంతో డేట్స్ అడ్జెస్ట్ చేయడం చాలా కష్టమైపోతుందట. ఈ క్రమంలో విజయ్ దేవరకొండ-గౌతమ్ తిన్ననూరి కాంబోలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా సినిమా నుంచి ఈ బ్యూటీ తప్పుకున్నట్లు ఇన్‌సైడ్ టాక్. దీనిపై క్లారిటీ రావలంటే మరికొన్ని రోజులు వేచి చూడాలి. ఇక ప్రస్తుతం ఈ బ్యూటీ గుంటూరు కారంతో పాటు ఉస్తాద్ భగత్‌సింగ్, స్కంద, భగవంత్ కేసరి, ఎక్స్ట్రార్డినరీ మ్యాన్, ఆది కేశవ వంటి సినిమాలను లైన్‌లో పెట్టింది. వీటితో పాటుగా కన్నడలోనూ రెండు సినిమాలు చేస్తుంది.

# విజయ్ దేవరకొండ సినిమా నుంచి తప్పుకున్న శ్రీలీల..!




మనం సినిమా

manamcinema

# విజయ్ ఐస్ బాత్



టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. పెళ్లి చూపులు సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి అర్జున్ రెడ్డి సినిమాతో స్టార్ హోదా సంపాదించుకున్నాడు. ఇక రీసెంట్‌గా విజయ్ నటించిన ఖుషీ సినిమా సెప్టెంబర్ 01న విడుదలై మంచి విజయం సాధించింది. లైగర్ వంటి అల్ట్రా డిజాస్టర్ తర్వాత ఈ సినిమా రావడంతో ఖుషీకి భారీ ఓపెనింగ్స్ వచ్చాయి. తొలిరోజు రూ.30 కోట్ల రేంజ్లో కలెక్షన్లు కొల్లగొట్టి విజయ్ బాక్సాఫీస్ స్టామినా ఏంటో మరోసారి నిరూపించాడు. ఈ సినిమా తాజాగా ఓటీటీ కూడా లాక్ చేసుకుంది. ఇక షూటింగ్ బ్రేక్ ఇచ్చి.. వెకేషన్ ఏంజాయ్ చేస్తున్న విజయ్ తాజాగా సోషల్ మీడియాలో ఒక ఫొటో పోస్ట్ చేశాడు. తాజాగా విజయ్ దేవరకొండ తన ట్విట్టర్లో ఐస్ బాత్ టబ్ ఫొటోను పంచుకున్నాడు. సండే మార్నింగ్స్ అంటూ ఐస్ బాత్ టబ్ ఉన్న ఫొటోను ట్విట్టర్లో షేర్ చేశాడు. ప్రస్తుతం ఈ ఫొటో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఇక విజయ్ జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరితో సినిమా చేస్తున్నాడు. ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనుల్లో బిజీగా ఉంది.

# రాజమౌళి - చరణ్‌లతో కలిసి పని చేస్తా

నాలుగు సార్లు నేషనల్ అవార్డు గెలుచుకున్న నటి కంగనా రనౌత్ ప్రస్తుతం తన కొత్త చిత్రం చంద్రముఖి 2 ప్రమోషన్స్ లో ఫుల్ బిజీగా ఉంది. ఈ క్రమంలో చంద్రముఖి 2 చిత్రాన్ని హైదరాబాద్‌లో ప్రమోట్ చేస్తోంది. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో, మీరు ఏ దర్శకుడితో కలిసి పని చేయాలనుకుంటున్నారు ? అని అడిగితే.. కంగనా, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా, భారతీయ చలనచిత్రాన్ని ఉన్నత స్థాయిలో ఉంచిన మాస్టర్ స్టోరీ టెల్లర్ రాజమౌళితో కలిసి పని చేయాలని ఉందని కంగనా రనౌత్ చెప్పుకొచ్చింది. అలాగే, ఏ హీరోతో కలిసి నటించాలనుకుంటున్నారు అని అడగగా.. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌తో తాను జోడీ కట్టాలనుకుంటున్నట్లు కంగనా తెలిపింది. ఇటీవల, చరణ్ ఆర్ఆర్ఆర్‌లో తన అద్భుతమైన నటనతో ఉత్తరాది ప్రేక్షకులలో కూడా మంచి ఇమేజ్ సంపాదించాడు. మరి కంగనా - చరణ్ కలిసి ఓ సినిమా చేస్తారేమో చూడాలి. ఈ చిత్రంలో రాఘవ లారెన్స్ ప్రధాన పాత్రలో నటించారు. చంద్రముఖి చిత్రానికి దర్శకత్వం వహించిన పి.వాసునే ఈ హారర్ కామెడీ చిత్రానికి కూడా దర్శకత్వం వహించారు.



# భారీ నిర్మాణ సంస్థతో అల్లు అర్జున్, అట్లీ ప్రాజెక్ట్?

ఇప్పుడు ఇండియన్ సినిమా దగ్గర మోస్ట్ క్రేజీ లైనప్‌ని సెటప్ చేస్తున్న స్టార్ హీరోస్‌లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా ఒకడు. ఇప్పుడు పుష్పతో ఎనలేని క్రేజ్‌ని సొంతం చేసుకున్న బన్నీ ఇప్పుడు కెరీర్‌లో ఒకో అరుదైన మెట్టు ఎక్కుతూ నెక్స్ట్ లెవెల్ హై ని అందుకుంటున్నాడు. మరి ఇదిలా ఉండగా అల్లు అర్జున్ అయితే రీసెంట్‌గా తమిళ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో ఓ సినిమా చేస్తున్నట్టుగా స్ట్రాంగ్ బజ్ వైరల్ అయ్యింది. పైగా సంగీత దర్శకుడు అనిరుద్‌తో కన్వర్జేషన్‌లో కూడా ఇది ఆల్ మోస్ట్ కన్ఫర్మ్ అనేలా కూడా అనిపించింది. అయితే లేటెస్ట్‌గా మరో సాలిడ్ బజ్ అయితే ఈ సెన్సేషనల్ కాంబినేషన్‌పై తమిళ సినీ వర్గాలు నుంచి వినిపిస్తుంది. ఈ చిత్రాన్ని అయితే ప్రముఖ భారీ సంస్థ సన్ పిక్చర్స్ వారు టేకప్ చేయనున్నట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. రీసెంట్‌గానే సన్ పిక్చర్స్ నుంచి సెన్సేషనల్ హిట్ జైలర్ పడింది. అలాగే దళపతి విజయ్‌తో కూడా భారీ హిట్స్ ఉన్నాయి. మరి బన్నీ అట్లీ సినిమా విషయంలో మాత్రం మరింత క్లారిటీ రావాల్సి ఉంది.




Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.